ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 15-03-2024 | సంపుటి: 17 | సంచిక: 05 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా

## మరో ఇద్దరు

**ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీలో ఆమోదం**

**జ్ఞానేష్ కుమార్, బల్వీందర్ సంధుల నియామకం**



న్యూఢిల్లీ,మార్చి14: భారత ఎన్నికల సంఘం కొత్త ఎన్నికల కమిషనర్లుగా జ్ఞానేష్ కుమార్, బల్వీందర్ సంధులను ఎన్నికల సంఘం నియమించింది. ప్రధాని మిగతా 2లో..

సిఎఎను వెనక్కి తీసుకునే

## ప్రసక్తి లేదు

**ఇది ఎవరికీ వ్యతిరేకం కాదన్న హోంమంత్రి**

**విపక్షాల వాదనల్లో అర్థం లేదన్న అమిత్ షా**

**370 ఆర్టికల్ రద్దుపై ఇలాగే చేశారని విమర్శలు**



న్యూఢిల్లీ,మార్చి14: సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని మిగతా 2లో..




ఎలక్టోరల్ బాండ్ల వివరాలు వెల్లడించిన ఈసీ

న్యూఢిల్లీ,మార్చి14: సుప్రీంకోర్టు తీర్పుతో ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఎన్నికల సంఘం బట్టబయలు చేసింది. 763 పేజీలతో ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించింది. ఎస్‌బీఐ నుంచి వచ్చిన ఎన్నికల బాండ్ల సమాచారాన్ని మార్చి 15లోగా వెబ్‌సైట్‌లో పెట్టాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో రెండు పార్ట్‌లుగా వెబ్‌సైట్ లో వివరాలను ఉంచింది. మిగతా 2లో..

## జమిలి ఎన్నికలపై అధ్యయనం..

**రాష్ట్రపతి ముర్ముకు చేరిన జమిలి వివరాలు**

**18,629 పేజీల నివేదిక అందచేసిన కోవింద్**

**190 రోజులపాటు వివిధ వర్గాల నుంచి అభిప్రాయ సేకరణ**

**రాష్ట్రపతిని కలిసి నేవదిక అందించిన రామ్‌నాథ్ కోవింద్**

న్యూఢిల్లీ,మార్చి14: జమిలి ఎన్నికలపై అధ్యయనం జరిపిన కోవింద్ కమిటీ తన నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందచేసింది. ఒకే దేశం.. ఒకే ఎన్నికలు పేరిట దేశంలో అన్నిరకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే ప్రతిపాదనపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ అధ్యయనం జరిపింది. ఈ నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించింది. గురువారం ఉదయం కోవింద్ మిగతా 2లో..





## బెంగాల్ సీఎం మమత తలకు తీవ్ర గాయం

ఎస్ఎస్ కేఎం హాస్పటల్‌కి తరలింపు

కోల్‌కతా,మార్చి14: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రమాదానికి గురయ్యారు.



టెట్ నిర్వహణకు ప్రభుత్వం

## గ్రీన్‌సిగ్నల్

మే 20 నుండి టెట్ పరీక్షలు

టెట్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్,మార్చి14: తెలంగాణలో 3 లక్షల మంది అభ్యర్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డీఎస్సీ కంటే ముందే టెట్ నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ మేరకు విద్యాశాఖ కమిషనర్ కు ఉత్తర్వులు జారీ చేసింది. మిగతా 2లో..

# దంచికొడుతున్న ఎండలు

## మార్చిలోనే భానుడు ప్రతాపం..!!!

-ఎల్ నినో ప్రభావంతో పెరగనున్న ఎండతీవ్రత

-ఉదయం 9గంటలకే ఎండవేడిమి

-మధ్యాహ్నం ఖాళీగా దర్శనమిస్తున్న రహదారులు

-మూడు నెలలు వడగాల్పులు వీచే అవకాశం

**మార్చిలోనే భానుడు తన ప్రతాపాన్ని చూయిస్తున్నాడు.. ఏప్రిల్, మే నెలలో పెరగాల్సిన ఎండ తీవత్ర ఈసారి మార్చి ఆరంభం నుంచే మొదలైంది. ఎల్ నినో ప్రభావంతో ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణశాఖ వెల్లడించింది. ఎండలు దంచికొడుతుండడంతో జనాలు బయటకు రావడానికి జంకుతున్నారు. మార్చి, ఏప్రిల్, మే మూడు నెలలపాటు వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ సూచించింది. ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలుపడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఉదయం 11 గంటలు దాటిందంటే ఎండ వేడిమికి రోడ్లన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి. మధ్యాహ్నం వేళలో బయటకు వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు.**

నిడమనూరు,మార్చి14(ప్రజాజ్యోతి): ఎండల తీవ్రత ఎక్కువైంది. ఈ ఏడాది ఉష్ణోగ్రత మార్చిలోనే గరిష్ఠానికి చేరుకుంటున్నది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి సగటున 3నుంచి4 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది కూడా ఎండతీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నది. వడగాల్పులు వీచే అవకాశం ఉందని ప్రజలు అవరమైతేనే బయటకు రావా లని సూచిస్తున్నారు. వడదెబ్బ తగిలే అవకాశంఎక్కువగా ఉందని ఇండ్లలోనే ఉండాలని హెచ్చరిస్తున్నది. గత ఏడాది జూలై నుంచి ఎల్ నినో ప్రభావం కొనసాగుతున్నది. వర్షాలు తక్కువగా కురి యడం, సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కావడం ఎండ తీవ్రత పెరిగేందుకు కారణాలుగా చెప్ప వచ్చు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటికే ఎల్లో జోన్ లో ఉండగా ఆరంజ్ జోన్ కు చేరువలో ఉన్నాయి. అయితేరానున్న రెండుమూడు రోజుల్లో మరో 2 నుంచి 3డిగ్రీల ఉష్ణోగ్ర తలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతున్నది. చిన్న పిల్లలు, వృద్ధులను అవసరమైతే తప్పా అనవసరంగా ఊర్లకు ,బయటకు పంపొద్దని అధికారులు, వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఒక వేళ బయటకు వెళ్లిన నీళ్లబాటిల్ వెంట తీసుకెళ్లాలని, తరుచూ నీళ్లు తాగాలని చెబుతున్నారు. ఇంట్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోవడం మంచిదని, మిగతా 12లో..




ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లపై భారీ సబ్సిడీ!

కొత్త స్కీమ్ ప్రకటించిన కేంద్రప్రభుత్వం

న్యూఢిల్లీ,మార్చి14: ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా పెరగడంతో ఇప్పుడు ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ విపరీతంగా పెరిగిపోయింది. సామన్యుల నుంచి బడా బాబుల వరకు అందరూ తమ మిగతా 12లో..

## టెన్త్‌లో నిముషం నిబంధన ఎత్తివేత

5నిముషాల ఆలస్యం అయినా అనుమతి

హైదరాబాద్,మార్చి14: 10వ తరగతి విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొంత కాలం నుంచి అమలులో ఉన్న నిమిషం నిబంధనను ఎత్తివేసింది. పరీక్షా కేంద్రానికి హాజరయ్యేందుకు 5 నిమిషాల గ్రేస్ టైం ఇచ్చింది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు కాస్త టెన్షన్ లేకుండా మిగతా 12లో..

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు మృతి

హైదరాబాద్,మార్చి14: ఉమ్మడి వరంగల్ జిల్లా చెన్నూరు మాజీ శాసనసభ్యులు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ మాజీ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి సిద్దిపేట మిగతా 12లో..

## రాష్ట్ర బిజెపికి మరో షాక్

సిఎం రేవంత్‌తో జితేందర్ రెడ్డి భేటీ

కాంగ్రెస్‌లోచేరేందుకు మాజీ ఎంపి ఆసక్తి

బిజెపి టిక్కెట్ నిరాకరణతో పార్టీ మారేందుకు నిర్ణయం

హైదరాబాద్,మార్చి14: రాష్ట్ర బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. ఎంపీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో జితేందర్ గురువారం సీఎం రేవంత్ రెడ్డిని ఆయన మిగతా 12లో..

## డికె శివకుమార్‌తో మల్లారెడ్డి భేటీ

**కొడుకుతో కలసి ప్రత్యేకంగా చర్చలు**

**కాంగ్రెస్‌లో చేరుతారన్న ప్రచారం జోరు**

**నేడు ప్రియాంకతో భేటీ అయ్యేచాన్స్**

**వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను..**

**మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి కీలక ప్రకటన**

బెంగళూరు,మార్చి14: లోక్ సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఒక్కొరి వెంట ఒకరు కారు దిగుతూ అధికార పార్టీ హస్తంతో దోస్తీ కడుతున్నారు. మిగతా 12లో..

# సంపాదకీయం

## రైతులను ఆదుకోలేని బీమా పథకాలు

ఎన్నికల్లో హామీలు ఇవ్వడం..గెలిచిన తరవాత నాలుక మడతేయడం నాయకులకు అలవాటుగా మారింది. రైతుల ఆదాయం రెండింతలు చేస్తామన్న మోడీ హామీ పదేళ్లయినా నెరవేరలేదు. నిజానికి దేశంలో పుష్కలంగా నీటివనరులు, సారవంతమైన భూములు ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకునే ఇంజనీరింగ్ నైణ్యాలను పాలకులు ప్రదర్శించడం లేదు. నదీజలాలు సముద్రం పాలుకాకుండా...ఏటా వరదలతో అతలాకుతలం కాకుండా...ఆనకట్టలు కట్టాలన్న స్పృహలేకుండా పోతోంది. డబ్బుల కక్కుర్తితో కట్టిన కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు పనికారాకుండా పోతున్నాయి. నదుల అనుసంధానం అన్న మాటే మోడీ ఎత్తడం లేదు. దేశంలో అన్నిరకాల పంటలకు అనువైన నేలలు ఉన్నా, సమగ్ర పంటల విధానం రావడం లేదు. దీంతో రైతులకు పంటలను పండించడం ఎంత కష్టంగా మారిందో..అమ్ముకోవడం అంతకుమించిన భారంగా మారుతోంది. పంటల కొనుగోళ్లు,బీమాల విషయంలో ప్రభుత్వాలు స్పష్టమైన జాతీయ విధానాల ను అవలంబించడం లేదు. దీంతో పంటలు చేతికి వచ్చినప్పుడు ధరలు లేక పోవడం..పంటలు నష్టపోయి నప్పుడు బీమా సొమ్ము అందక పోవడం షరామామూలుగా మారింది. ప్రధానంగా వాణిజ్యపంటల విషయంలో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. దీనిని సవాల్‌గా తీసుకుని రైతులకు అండగా నిలవాల్సిన పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా సరైన బీమా విధానం లేదు. ఉన్నా రైతులకు అవగాహన లేదు. దీనిని జాతీయ విధానంగా తీసుకుని రవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా పంటలు నష్టపోతున్నరైతులకు సరైన బీమా సౌకర్యం అందడం లేదు. గ్రామాల వారీగా కాకుండా పంట వారీగా బీమా సౌకర్యం రావాల్సి ఉంది. వ్యవసాయం చుక్కాని లేని నావలా తయారవగా వాణిజ్య పంటల సాగు జూదాన్ని తలదన్నింది. మునుపటి ఏడాది మిర్చికి కాస్త రేటు పడటంతో ఖరీఫ్‌లో రైతులు అటు మళ్లారు. రికార్డు స్థాయిలో ఎపిలో లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఎకరానికి రూ.లక్ష పెట్టుబడి అయింది. కౌలు రైతులకైతే లక్షన్నర. పెట్టుబడులు పూర్తిగా నష్టపోయిన రైతులు న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో మిర్చికి తామర తెగులు పలు రాష్ట్రాల్లో వ్యాపించినందున జాతీయ విపత్తుగా ప్రకటించి సాయం చేయాల్సిన కేంద్రం చేతు లెత్తేసింది. రాష్ట్రం కేంద్రాన్ని నిలదీయకుండా లేఖలతో సరిపెట్టింది. వీరిద్దరి మధ్య రైతులు సమిధలవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వమైనా మిర్చి రైతులను ఆదుకుందా అంటే అదీ లేదు. అధ్యయన కమిటీల పేరుతో కాలక్షేపం చేసింది. అలాగే గతంలో వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు స్వల్ప విస్తీర్ణానికి పదో పరకో ఇచ్చి చేతులు దులిపేసుకుంది. ఎంత మందికి ఎంత మొత్తంలో ఎప్పటికి ఇన్సూరెన్స్ వస్తుందో పెద్ద పజిల్‌గామారింది. ఒక వైపు అంతుబట్టని తెగుళ్లు, వైరస్‌లు ఇంకో వైపు నకిలీ, కల్తీ విత్తనాల కారణంగా విపరీతంగా నష్ట పోతున్నారు. వీటిని తట్టుకోలేని రైతులు ఉసురు తీసుకుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో ఆదుకోవడానికి సమగ్ర పంటల బీమా ఉండాల్సిందే. రైతులు ఏ రకంగా పంటలు నష్టపోయినా అండగా ఉండేలా బీమా సౌకర్యం రావాల్సి ఉంది.పట్టెడన్నం పెట్టే రైతులు తమకు చిన్నబాధ వచ్చినా తట్టుకోలేని దైన్య స్థితిలో ఉన్నారు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో పత్తి,మిర్చి పంటలతో పాటు,పసుసు రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రధానంగా మిర్చి రైతులు తెగుళ్ల కారణంగా లక్షలాది రూపాయాల నష్టాన్ని మూటగట్టుకున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో సాగయ్యే రెండు ప్రధాన వాణిజ్య పంటలు మిరప, పత్తి రైతాంగం ఆసాంతం పెట్టిన పెట్టుబడులు కోల్పోయి ప్రభుత్వ పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. మిర్చికి ఇటీవల రికార్డు ధరలు పెరిగాయి. కానీ ధరలు పలికిన సమయానికి మిర్చి బాగా దెబ్బతింటోంది. ఎపిలో ఎప్పటి నష్టాలకు అప్పుడే పరిహారం అంటున్న సర్కారు మిర్చి, పత్తి విషయంలో నాన్చుడు దారి పట్టి రైతులను క్షోభకు గురి చేస్తోంది. తామర తెగులు సోకి మిర్చి, నకిలీ విత్తనాల వలన పత్తికి నష్టం వాటిల్లగా, ఈ నష్టాలకు ప్రభుత్వ పూచీ ఏమిటో ఇప్పటికైతే స్పష్టత లేదు. వివిధ కారణాలతో పంట నష్ట పోయిన రైతులకు తక్షణం పరిహారం అందించి ఆసరా కల్పించాల్సిన సర్కారే సాకులు చెప్పి పరిహాసం ఆడటం అమానవీయం. పరిహారంపై రైతులకు కనీసం భరోసా సైతం కల్పించకపోవడం అన్యాయం. ప్రభుత్వ తీరుపై ఆగ్రహించిన మిర్చి, పత్తి రైతులు రోడ్డెక్కుతున్నారు. పత్తి రైతుల గోడు చెప్పనలవి కాదు. నకిలీ, కల్తీ, నాసిరకం విత్తనాల వలన పంట నష్టపో యిన రైతులకు కంపెనీల నుండి పరిహారం ఇప్పించేందుకు 2011లో ప్రభుత్వం ఇచ్చిన జీవో పైనా ఇలాగే కంపెనీలు కోర్టుకెళ్లాయి. ఇక్కడా ప్రభుత్వ స్పందన లేదు. దాంతో ప్రభుత్వం కంపెనీలకు అనుకూలంగా ఉందనే భావన కలుగుతోంది. గతంలోనూ నకిలీ మిర్చి నారు, మిర్చి విత్తనాలతో రైతులు నష్టపోయారు. ఇంతా జరుగుతున్నా ఆర్‌బికెలు, గ్రామ సచివాలయాలు, ఇంటెలిజెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖలు ఏం చేస్తున్నాయో తెలీదు. నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఆ దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి. నష్టపోయిన మిర్చి, పత్తి రైతులను సత్వరం ఆదుకోవాలి. వారికి జాతీయస్థాయిలో పంటల బీమాను తీసుకుని రావాలి. అప్పుడే వారికి న్యాయం జరుగుతుంది. ఈ వైపుగా ఆలోచనలు చేసి సమగ్ర పంటల బీమా అమల్లోకి తీసుకుని రావాల్సి ఉంది. అలాగే నకిలీ విత్తనాలు అంటగట్టే వ్యాపారులపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి.

## టెట్ నిర్వహణకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం ఉద్యోగాల్లో 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా.. 727 భాషా పండితులు, 182 పీఈటీలు, 6,508 ఎస్జీటీలుబీ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 220 స్కూల్ అసిస్టెంట్, 796 ఎస్జీటీ పోస్టులు ఉన్నాయి. కాగా.. తెలంణలో హైదరాబాద్‌లో 878 అత్యధిక ఖాళీలు ఉండగా.. నల్గొండ జిల్లాలో 605, నిజామాబాద్‌లో 601, ఖమ్మం 757, సంగారెడ్డి 551, కామారెడ్డి 506 చొప్పున ఖాళీలు ఉన్నాయి. అయితే వాటిని భర్తీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ డీఎస్సీ కంటే ముందే టెట్ నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది.ఇదిలా ఉంటే.. తెలంగాణలో మెగా డీఎస్సీ (%ూ ణూజ% 2024) దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా.. మార్చి 4 నుంచి ఏప్రిల్ 2 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. మరోవైపు.. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం ఉద్యోగాల్లో 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా.. 727 భాషా పండితులు, 182 పీఈటీలు, 6,508 ఎస్జీటీలుబీ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు



మాట్లాడుతూ.. టెట్ నిర్వహణకు తెలంగాణ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు. డీఎస్సీ కంటే ముందే నిర్వహించుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో ఇచ్చిందని పేర్కొన్నారు. దీంతో 3 లక్షల మంది నిరుద్యోగులకు మేలు జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులపక్షాన ఉంటుంది అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. ప్రజల, నిరుద్యోగుల ఆలోచనలను కాంగ్రెస్ ప్రభుత్వం వింటుంది అని మరోసారి రుజువైంది.. నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వానికి తన కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ నెల 27 నుండి వచ్చే నెల 10 వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరించనున్నారు. మే 20 నుండి జూన్ 3 వరకు టెట్ పరీక్షలు జరుగనున్నాయి. కొద్దిసేపటి క్రితమే.. టెట్ నిర్వహణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. తాజాగా నోటిఫికేషన్ రిలీజైంది. సంబంధించి 220 స్కూల్ అసిస్టెంట్, 796 ఎస్జీటీ పోస్టులు ఉన్నాయి. కాగా.. తెలంణలో హైదరాబాద్‌లో 878 అత్యధిక ఖాళీలు ఉండగా.. నల్గొండ జిల్లాలో 605, నిజామాబాద్‌లో 601, ఖమ్మం 757, సంగారెడ్డి 551, కామారెడ్డి 506 చొప్పున ఖాళీలు ఉన్నాయి. అయితే వాటిని భర్తీ చేయనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ.. టెట్ నిర్వహణకు తెలంగాణ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు. డీఎస్సీ కంటే ముందే నిర్వహించుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో ఇచ్చిందని పేర్కొన్నారు. దీంతో 3 లక్షల మంది నిరుద్యోగులకు మేలు జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులపక్షాన ఉంటుంది అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. ప్రజల, నిరుద్యోగుల ఆలోచనలను కాంగ్రెస్ ప్రభుత్వం వింటుంది అని మరోసారి రుజువైంది.. నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వానికి తన కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఎలక్టోరల్ బాండ్ల వివరాలు వెల్లడించిన ఈసీ

మొదటిపేజీ తరువాయి..

వెల్లడిలో పారదర్శకంగా ఉన్నట్లు ఈసీ తెలిపింది. పార్ట్-1లో ఎన్నికల బాండ్లు ఎవరైతే కొనుగోలు చేశారోవారి వివరాలు పొందుపరిచారు. పార్ట్-2లో ఎన్‌క్యాష్ చేసుకున్న పార్టీల వివరాలతో పాటు తేదీ, మొత్తాలకు సంబంధించిన డేటాను పొందుపరిచారు. ఎలక్టోరల్ బాండ్ల వివరాలు ఎన్నికల సంఘానికి అందజేయాలని ఇటీవల భారతీయ స్టేట్ బ్యాంకుకు సుప్రీంకోర్టు ఆదేశించింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు ఆ డేటా వివరాలను ఎస్‌బీఐ ఈసీకి అందజేసింది. డేటా అందుకున్న ఎన్నికల సంఘం.. గురువారం ఆ వివరాలు ఎన్నికల సంఘం బహిర్గతం చేసింది. రెండు పార్టులుగా వివరాలు తెలియజేసింది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) పంచుకున్న ఎలక్టోరల్ బాండ్ల డేటాను ఎన్నికల సంఘం గురువారం తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది . ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలకు దాతలు గ్రాసిమ్ ఇండస్ట్రీస్, మేఘా ఇంజనీరింగ్, పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ ఉన్నాయి. ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసేవారిలో అపోలో టైర్స్, లక్ష్మీ మిట్టల్, ఎడెల్వీస్, పివిఆర్, కెవెంటర్, సులా వైన్, వెల్స్పున్, సన్ ఫార్మా ఉన్నాయి. రాజకీయ నిధుల విషయంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా సమగ్ర సమాచారాన్ని ఎన్నికల కమిషన్‌తో పంచుకోవాలని సుప్రీంకోర్టు గతంలో ఎస్‌బీఐని ఆదేశించింది. కొనుగోలుదారుల వివరాలతో పాటు, ఎలక్టోరల్ బాండ్ల ఎన్‌క్యాష్‌మెంట్ తేదీ మరియు విరాళాలు అందుకున్న రాజకీయ పార్టీల పేర్లకు సంబంధించిన సమాచారాన్ని కూడా ఎస్‌బీఐ ఈసీకి అందించింది. ఈ చర్య రాజకీయ విరాళాల పారదర్శకతను పెంపొందించడం, నిధులు గుర్తించదగినవి మరియు ఖాతాలో ఉండేలా చూసుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది.

## సిఎఎను వెనక్కి తీసుకునే ప్రసక్తి లేదు

మొదటిపేజీ తరువాయి..

హోమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రతిపక్ష కాంగ్రెస్ సహా తృణమూల్, సీపీఐ, ఆప్, సమాజ్‌వాదీ, డీఎంకే తదితర పార్టీలు ఈ చట్టాన్ని ఇప్పటికే వ్యతిరేకించాయి. తమ రాష్ట్రాల్లో ఈ చట్టాన్ని అమలు చేయబోమని స్పష్టం చేస్తున్నాయి. ఈ చట్టాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్లు కూడా వెల్లువెత్తున్నాయి. పలువురు ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా



నిరసనలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో సీఏఏ అంశంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అయితే, ఇప్పుడు తీసుకొచ్చిన చట్టం మాత్రం విభజన కారణంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల్లో మతపరమైన హింసను ఎదుర్కొంటూ భారతదేశానికి రావాలని నిర్ణయించుకున్న ముస్లిమేతర మైనారిటీల కోసం ఉద్దేశించినదని షా వెల్లడించారు. ఇదే సందర్భంలో విపక్షాలపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలకు ఏ పనీ లేదని అన్నారు. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్‌ను కూడా స్వార్థ రాజకీయాల కోసం చేసినట్లు వారు విమర్శిస్తుం టారని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోకూడదా..? అని షా ప్రశ్నించారు. ఆర్టికల్ 370 రద్దును కూడా రాజకీయ లబ్ధి కోసం చేసినట్లు ప్రతిపక్షాలు పేర్కొన్నాయని అమిత్ షా మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే చట్టాన్ని ఉపసంహరిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని అన్నారు. వారు ఎన్నటికీ అధికారంలోకి రాలేరని, మోదీ సర్కారు తీసుకొచ్చిన ఈ చట్టాన్ని రద్దు చేయడం అసాధ్యమని షా పేర్కొన్నారు. భారత పౌరసత్వం కోసం అందరికీ తలుపులు తెరిచే ఉన్నాయని ఈ సందర్భంగా అమిత్ షా పేర్కొన్నారు. సీఏఏ రాజ్యాంగ విరుద్ధమని విపక్షాలు చేస్తున్న వాదనలో వాస్తవం లేదన్నారు. అది ఆర్టికల్ 14కు ఎలాంటి భంగం కలిగించదని వెల్లడించారు. ఈ చట్టంపై దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది. నాలుగేండ్ల కిందట ఆమోదం పొందిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం-2019 (సీఏఏ)ను తాజాగా అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అర్హులైన వారు భారత పౌరసత్వం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ఓ పోర్టల్‌ను కూడా ప్రారంభించారు. వెబ్ పోర్టల్‌ను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం అందుబాటులోకి తెచ్చింది.

### సీఏఏపై చట్టపరంగా, రాజకీయంగా పోరాడుతాం

#### సిపీఐ కేరళ రాష్ట్ర కార్యదర్శి బినోయ్ విశ్వం



కేరళ,మార్చి14: సీఏఏపై చట్టపరంగా, రాజకీయంగా పోరాడుతామని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియారాజ్యసభ ఎంపీ, సీపీఐ కేరళ రాష్ట్ర కార్యదర్శి బినోయ్ విశ్వం గురువారం అన్నారు. సీఏఏ అమలును సవాల్ చేస్తూ ఆయన గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సీఏఏ నిబంధనలు రాజ్యాంగంలోని లౌకిక సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఉన్నాయని, ఈ చట్టం అమలును నిలిపివేయాలని అభ్యర్థిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించామని ఆయన చెప్పారు. సీపీఐ మొదటి నుంచే సీఏఏను గట్టిగా వ్యతిరేకిస్తోందని బినోయ్ విశ్వం ఒక ప్రకటనలో తెలిపారు. "పౌరసత్వ సవరణ బిల్లు 2019పై పార్లమెంటులో చర్చ సందర్భంగా, దేశంలోని పౌరసత్వ చట్టాలకు ప్రతిపాదిత సవరణను తాను విమర్శించినట్లు, భారతదేశంలో ముస్లింలను రెండవ తరగతి పౌరులుగా పరిగణించాలనే గురు గోల్వాల్కర్ ఫాసిస్ట్ ఆకాంక్షను నెరవేర్చడానికి ఈ బిల్లు ఉద్దేశించబడిందని ఆయన చెప్పారు. భారతదేశంలో లౌకికవాదం, సమానత్వానికి సీఏఏ మరణశిక్ష అని తాను అభివర్ణించానన్నారు. 2019లో సీఏఏకు వ్యతిరేకంగా నిరసన తెలిపినందుకు ఇతర సీపీఐ కార్యకర్తలతో పాటుగా, 2019లో కర్ణాటకలోని అప్పటి-బీజేపీ ప్రభుత్వం మంగళూరులో నిర్బంధించిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్ర ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం -2019 కోసం నిబంధనలను కేంద్రం నోటిఫై చేసింది. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు అమలు చేస్తామని ప్రకటించింది. నాలుగేళ్ల క్రితం పార్లమెంట్‌లో హడావుడి చేసినా సీఏఏను నిద్రాణంగా ఉంచారని విశ్వం అన్నారు. ఎన్నికలకు ముందు రోజున ఈ అగాధ చట్టాన్ని అమలు చేయడం భారతదేశంలోని వివిధ వర్గాల మధ్య ఉద్రిక్తతలు, చీలికలను ప్రేరేపించడానికి బీజేపీ విస్తృత ఎజెండాలో భాగమని ఆయన విమర్శించారు. విభజన, వివక్షత చట్టం రాజ్యాంగంలో పొందుపరచబడిన విలువలకు విరుద్ధమని, ప్రతి వర్గం నుండి వ్యతిరేకించబడిందన్నారు.

### బెంగాల్ సీఎం మమత తలకు తీవ్ర గాయం

మొదటిపేజీ తరువాయి..

తరలించారు. ప్రమాదంపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎక్స్ వేదికగా తెలిపింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను కూడా షేర్ చేసింది. ఆమె నుదుటిపై గాటు పడగా, ముఖంపై రక్తం కారుతున్న దృశ్యాలను ఆ ఫొటోలో కనిపించాయి. మమత ఇంట్లో గాయపడ్డారని తెలుస్తోంది. వెంటనే కోల్‌కతాలోని ఎస్ఎస్‌కేఎం ఆసుపత్రికి తరలించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. మా చైర్‌పర్సన్ మమతా బెనర్జీకి పెద్ద గాయమైందని.. ఆమె త్వరగా కోలుకోవాలని అందరూ ప్రార్థించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు టీఎంసీ ఎక్స్‌లో పేర్కొంది. మమతకు జరిగిన ప్రమాదంపై ఆయా రాజకీయ పార్టీలు వాకబు చేస్తున్నాయి. మమత ఇండియా కూటమిలో ఉన్నారు. దీంతో కూటమిలో ఉన్న పార్టీలన్నీ ఏం జరిగిందో ఆ పార్టీ నేతలను అడిగి తెలుసుకుంటున్నారు. ఇక ముఖ్యమంత్రి వీలైనంత త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్ ట్వీట్ చేశారు. పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

## కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా మరో ఇద్దరు

మొదటిపేజీ తరువాయి..

నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కమిటీతో సమావేశం అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఎన్నికల కమిషనర్ పదవికి అరుణ్ గోయల్ రాజీనామా చేయడం, అనుప్ చంద్ర పాండే పదవీ విరమణ కారణంగా ఈ రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ అయ్యాయి. కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీ అయిన కమిషనర్ల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ గురువారం సమావేశమైంది. కొత్త ఎన్నికల కమిషనర్ల ఎంపికపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రాకముందే.. కమిటీ సభ్యుల్లో ఒకరైన కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌధరీ పేర్లను బయటపెట్టారు. ఈసీలుగా మాజీ అధికారులు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్‌ను ఎంపిక చేసినట్లు మీడియాకు వెల్లడించారు.



నూతన ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంశాఖ కార్యదర్శి, సిబ్బంది, శిక్షణ వ్యవహారాలశాఖ కార్యదర్శి సభ్యులుగా ఉన్న సెర్చ్ కమిటీ ప్రతిపాదిత పేర్లతో జాబితాను రూపొందించింది. అనంతరం మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ సమావేశమై దీనిపై చర్చించింది. ఇందులో అధీర్‌తో పాటు కేంద్రహోం మంత్రి అమిత్ షా సభ్యులుగా ఉన్నారు. ఈ భేటీ అనంతరం అధీర్ మీడియాతో మాట్లాడుతూ.. 'కమిటీలో ప్రభుత్వానికే మెజార్టీ ఉంది. తొలుత నాకు 212 పేర్లను పంపించారు సమావేశానికి 10 నిమిషాల ముందు ఆరుగురు పేర్లను చెప్పారు. చివరకు పంజాబ్‌కు చెందిన సంధూ, కేరళకు చెందిన జ్ఞానేశ్‌ను ఎంపిక చేశారు. ఇది ఏకపక్షమని నేను చెప్పను. కాకపోతే ఈసీల ఎంపికకు అనుసరిస్తున్న ప్రక్రియలో లోపాలున్నాయి. ఎంపిక కమిటీలో సీజేఐ సభ్యులుగా ఉండాలి' అని ఆయన పేర్కొన్నారు.

గత నెల ఒక కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. ఇటీవల మరో కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో ఎన్నికల సంఘంలో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. ఇదిలా ఉండగా.. 'కేంద్ర ఎన్నికల కమిషనర్' (సీఈసీ), 'ఎన్నికల కమిషనర్' (ఈసీ)ల నియామక కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)ని మినహాయించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరపనుంది.

## జమిలి ఎన్నికలపై అధ్యయనం..

మొదటిపేజీ తరువాయి..

సహా కమిటీ సభ్యులు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. జమిలి ఎన్నికలపై 18,629 పేజీల నివేదికను ప్రథమ పౌరురాలికి అందజేశారు. దాదాపు 190 రోజుల పాటు ఈ అంశంపై కమిటీ అధ్యయనం జరిపింది. 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా చేర్చింది.ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది. 'ఒకే దేశం...ఒకే ఎన్నిక' అంశంపై లా కమిషన్ కూడా తమ నివేదికను దాదాపు సిద్ధం చేసినట్లు తెలిసింది. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఒక అధ్యాయాన్ని చేర్చాలని



పలు రంగాల నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. ప్రజల నుంచి కూడా సలహాలు, సూచనలు స్వీకరించింది. అనంతరం నివేదికను రూపొందించింది. లోక్‌సభ, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని కమిటీ తమ నివేదికలో సూచించినట్లు తెలుస్తోంది. మూడుస్థాయిల ఎన్నికలకు ఉమ్మడిగా ఓటర్ల జాబితా ఉండాలని అందులో పేర్కొన్నట్లు సమాచారం. ఏకకాల ఎన్నికల నిర్వహణపై గత కొన్నేళ్లు గా బలంగా ప్రచారం చేస్తున్న మోదీ సర్కారు.. 2023 సెప్టెంబరులో దీనిపై కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ఛైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను నియమించింది. కేంద్ర మంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్షనేత అధీర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, లా కమిషన్ సూచించే అవకాశం ఉందని సమాచారం. 2029 నాటికి ఏకకాల ఎన్నికల నిర్వహణ వీలయ్యేలా చేసేందుకు అవసరమైన మార్గసూచీని లా కమిషన్ ప్రభుత్వానికి అందజేయవచ్చని తెలుస్తోంది.దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యా సాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ అధ్యాయనం పూర్తయ్యింది. దేశంలో ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపాల్టీ, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు గల సాధ్యాసాధ్యాల పరిశీలనకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ కమిటీ ఒకే దేశం-ఒకే ఎన్నిక నినాదంతో జమిలి ఎన్నికల నిర్వహణ మనదేశంలో ఎంతవరకు సాధ్యం, ఇతర అంశాలపై వివిధ వర్గాల నుంచి సమాచారం, అభిప్రాయాలు సేకరించింది.

## నష్టాల నుంచి కోలుకున్న సూచీలు

ముంబయి,మార్చి14: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం నాటి భారీ నష్టాల నుంచి కోలుకున్నాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైనప్పటికీ.. గురువారం నాటి ట్రేడింగ్ సెషన్ లాభాల్లో ముగిశాయి. ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. వరుస నష్టాలు ఎదుర్కొంటున్న స్మాల్ క్యాప్ (3 శాతం), మిడ్ క్యాప్ సూచీలు (2 శాతం) రాణించాయి. అదానీ గ్రూప్ స్టాక్స్ సైతం ఇవాళ లాభపడ్డాయి. అదానీ ఎనర్జీ 10 శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 10 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 11 శాతం చొప్పున లాభపడ్డాయి. ఉదయం సెన్సెక్స్ 72,570.10 వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే కొనుగోళ్ల మద్దతుతో కోలుకుంది. ఇంట్రాడేలో 73,364.30 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 335.39 పాయింట్ల లాభంతో 73,097.28 వద్ద ముగిసింది. నిఫ్టీ 148.95 పాయింట్ల లాభంతో 22,146.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 82.82గా ఉంది. సెన్సెక్స్‌లో హెచ్‌సీఎల్ టెక్నాలజీ, విప్రో, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా ప్రధానంగా లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ÷నాన్స్, జేఎస్‌డబ్ల్యూ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ 84.63 డాలర్ల వద్ద.. బంగారం ఔన్సు ధర 2,174 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. గోపాల్ స్నాక్స్ ఇవాళ 13 శాతం డిస్కౌంట్‌తో ఎక్స్ఛేంజీల్లో లిస్టయ్యింది. ఇష్యూ ధర రూ.401 కాగా.. రూ.351 వద్ద ఎన్ఎస్ఈలో, రూ.350 వద్ద బీఎస్ఈలో లిస్టయ్యింది. తర్వాత కాస్త పుంజుకుని రూ.365 వద్ద ముగిసింది. రూ.652 కోట్లు సమీకరించేందుకు ఐపీఓకు రాగా.. 9.02 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది.




### ఢిల్లీ మెట్రో ఫేజ్ 4కు శంకుస్థాపన చేసిన ప్రధాని

న్యూఢిల్లీ,మార్చి14: ఢిల్లీ మెట్రో ఫేజ్ 4కు గురువారం ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు. ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియానికి చేరుకున్న ఆయన మెట్రో పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రధానమంత్రి స్వనిధి పథకం లబ్ధిదారులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఢిల్లీకి చెందిన 5 వేల మంది ఎస్వీలతో సహా లక్ష మంది వీధి వ్యాపారులకు (ఎస్వీ) పథకం కింద రుణాలు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ మెట్రో 4వ దశకు సంబంధించిన రెండు అదనపు కారిడార్లకు ప్రధాని శంకుస్థాపన చేశారు. కొత్త కారిడార్లు ఇందర్‌లోక్ నుంచి ఇంద్రప్రస్థ వరకు.. లజపత్ నగర్ నుంచి సాకేత్ జి బ్లాక్‌కు అనుసంధానం చేయబడతాయి. దాదాపు 20 కిలోమీటర్ల మేర ఈ మెట్రో నిర్మాణం జరగనుంది. దీని ద్వారా కనెక్టివిటీ సుగమం అయితే ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. ప్రధాని మోడీ దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. అలాగే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రజలకు తాయిలాలు కూడా ప్రకటించారు. ఇటీవల మహిళల కోసం వంట గ్యాస్ రూ.100 తగ్గించారు. అలాగే సీఏఏ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇదిలా ఉంటే త్వరలోనే సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. గురువారం ఎన్నికల సంఘంలోకి ఇద్దరు అధికారులు కొత్తగా నియామకం జరిగింది. నోటిఫికేషన్ విడుదలకు ఎన్నికల సంఘం సిద్ధపడుతోంది. ఏ క్షణములోనైనా నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ శాఖ - సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, MB సర్కిల్: ఆదిలాబాద్
E-Procuremetn Short tender Notice NIT No: 18/SE/MB/ADBD/2023-24 Dt: 14.03.2024
మొత్తం పనుల సంఖ్య (01 నం.) పనుల పేరు: నిర్మల్ జిల్లాలోని సోన్ మండలంలో గాంధీ నగర్ GP యొక్క లెఫ్ట్ పోచంపాడ్ హాబిటేషన్ వద్ద PWS స్కీమ్ ఆగ్మెంటేషన్. టెండర్లు 15.03.2024 సాయంత్రం 04.00 గంటల నుండి టెండర్ షెడ్యూల్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు మరియు చివరి తేదీ ప్రతి NIT ఆన్‌లైన్‌లో ప్రచురించబడిన తేదీ నుండి (7 ) పనిదినాలు. మరిన్ని వివరాలను ఆన్‌లైన్‌లో ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, MB సర్కిల్: ఆదిలాబాద్
DIPR R.O. No. : 3008-DP/CL/ADVT/1/2023-24, Date: 14-03-2024

## మద్ది చెట్లపై పట్టు పురుగుల పెంపకం



**నిర్మల్ మార్చ్ 14 ( ప్రజాజ్యోతి )**

గురువారం రోజు ఉదయం నుండి మామడ మండల్ కప్పనపల్లి గ్రామం లో అడవి ప్రాంతంలో ఉన్నటువంటి మద్ది చెట్లను పరిశీలిం చటానికి చెన్నూరు నుండి శాస్త్రవేత్తలు రావడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి గ్రామ ప్రజలతోని సదస్సు ఏర్పాటు చేసి పట్టుపురుగుల పెంపకానికి ముందుకొచ్చిన రైతులకు ఆర్థికంగా బాగా లాభం జరిగే ఈ పట్టు కాయల ను తీయటానికి ముందుకు వచ్చారు. ఈ పంట 45 రోజులు పెంపకం జరుగుతుంది దీనికి రైతులు మద్ది చెట్ల దగ్గర కాపలాగా ఉండి ఈ పంట ను తీసుకొని రైతులు ఆదాయం చేసుకోవాలి అని శాస్త్రవేత్తలు చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో భగవాన్లు, సిల్క్ సీడ్ సెంట్రల్ డిపార్ట్మెంట్ శాస్త్రవేత్త, పట్నాయక్, సీనియర్ శాస్త్రవేత్త మరియు పార్వతి, లైసన్ అధి కారి, భరత్, డి రాములు, యశ్వంత్, అగ్రికల్చర్ అధికారులు మరియు రైతులు హాజరయ్యారు.

# సౌర యూనిట్ల ఏర్పాటుతో ప్రయోజనం

### స్లాబ్ ఇంటి పై యూనిట్ల ఏర్పాటు

### స్త్రీ నిధి మొండి బకాయిలు సకాలంలో చెల్లించండి

### స్త్రీ నిధి ఆర్ఎం పూర్ణచందర్


**నేరడిగొండ మార్చి 14 (ప్రజా జ్యోతి ) :** జిల్లాలో స్త్రీ నిధి మొండి బకాయిలు 15 కోట్ల పైచిలుకు పేరుకుపోయిన బకాయిలు సత్వరమే చెల్లించి వచ్చే నూతన ఆర్థిక సంవత్సరంలో సంఘ సభ్యులకు అవసరమయ్యే నూతన రుణాల మంజూరు కై ఈ ఆర్థిక సంవత్సరము మొండి బకాయిలను సత్వరమే చెల్లించాలని తద్వారా ప్రతి ఒక సంఘ సభ్యురాలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో ఉపయోగకరమైన స్త్రీ నిధి రుణాలను తీసుకొని ఆర్థికంగా బలపడాలని పేర్కొన్నారు, వచ్చే నూతన ఆర్థిక సంవత్సరంలో స్త్రీ నిధి ద్వారా ప్రధానమంత్రి సూర్యోదయ యోజన పథకం ద్వారా కోటి ఇళ్లపై సౌర విద్యుత్తు ఏర్పాటే లక్ష్యంగా స్వయం



సహాయక సంఘాల సభ్యులకు సౌర విద్యు త్తును ఉత్పత్తి చేసుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సాహిస్తుంది, గురువారం స్త్రీ నిధి ఆర్ఎం పూర్ణచందర్ మాట్లాడుతూ, స్త్రీ నిధి నేతృత్వంలో టీఎస్ రెడ్ కో ' " తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణ ఇందన వన రుల అభివృద్ధి సంస్థ" సౌర యూనిట్లను ఏర్పాటు చేయ డం జరుగుతుంది, జిల్లాలో ఇప్పటికే ఏడు యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగింది, సౌర యూనిట్లతో అనేక ప్రయోజనాలు ఉన్నాయి అవసరానికి ఉపయోగించుకొని మిగులు విద్యుత్తును విక్రయించుకో వచ్చు యూనిట్ పెట్టుబడి అయిదు సంవత్సరాలలో తీరిపోతుందని, వీటిని స్వయం సహాయక సంఘాల సభ్యులతో పాటు ఇతరులు కూడా ఉప యోగించు కోవచ్చు అని పేర్కొన్నారు, స్త్రీ నిధి పరపతి సహకార సంఘం స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్త్రీ నిధి ద్వారా రుణాలు అందించి రూఫ్ టాప్ పై ప్లాంట్ ను బిగించి కనెక్టివిటీ ద్వారా నెట్ మీటర్ను అనుసంధానించి పవర్ గ్రిడ్ కు ఉత్పత్తి అయ్యే సౌర విద్యుత్తును అవసరాలకు ఉపయోగించుకొని మిగతా విద్యుత్తును విద్యుత్ శాఖకు విక్రయించే విధం గా నెట్ మీటర్ను అమర్చడం జరుగుతుందని వివరించారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గ ఎన్నికైన రమేష్ బత్తుల

### సన్మానించిన బోథ్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్



**అదిలాబాద్ ప్రతినిధి మార్చ్ 14( ప్రజాజ్యోతి )**

కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా రమేష్ బత్తులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బోత్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ రమేష్ ను సన్మానించారు.ఇ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ లో మంచి స్థానం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను తన హృదయంలో పెట్టుకుం టుంటుంది అని తెలియజేసారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి విశ్వాబోధి, సీనియర్ నాయకులు అబుధ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ బేషరతుగా విశారదన్ మహారాజ్‌కు క్షమాపణ చెప్పాలి

**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ మహారాజ్**

**ఆదిలాబాద్ ప్రతినిధి మార్చ్ 14 (ప్రజా జ్యోతి)**



ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భేషరతుగా విశారదన్ మహారాజ్ కు క్షమాపణ చెప్పాలని డిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు అగ్గిమల్ల గణేష్ మహారాజ్ అన్నారు. గురువారం పీడిత ప్రజల విముక్తి ప్రదా తల జన్మదిన ఉత్సవాల కరపత్రాల అవిష్క రణ చేశారు. ఈ సందర్భంగా గణేష్ మహారాజ్ మాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బేషరతుగా డా.విశారదన్ మహా రాజ్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహనీయుల ఆలోచనలను ఆశ యాలను బతికించేందుకు ఉద్యమిస్తున్నటువంటి నాయకుడు ధర్మ సమాజ పార్టీ అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ అని అన్నారు. 5వేల కిలో మీటర్లు, 10వేల కిలోమీటర్లు స్వరాజ్య పాదయాత్రలో నిర్వహించి సైకిల్ యాత్రలకు బీసీ ఎస్టీ మైనార్టీ సమాజాన్ని రాజ్యాధికార చైతన్యాన్ని నింపుతు న్నటువంటి నాయకుడు అన్నారు. అలాంటి నాయకుడిని బి .ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యక్తిగత అనుచిత వ్యాఖ్యలను చేస్తూ డాక్టర్ విశారదన్ మహారాజ్ పై అసత్య ప్రచారాన్ని మీడియాలో చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. డాక్టర్ విశారదన్ మహా రాజ్‌పై చేసినటు వంటి అసత్య ప్రచార వ్యాఖ్యలను వెనక్కి తీసు కొని,48 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ప్రవీణ్ కుమార్ తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మార్చి15 నుండి ఏప్రిల్ 31 తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పీడిత ప్రజల విముక్తి ప్రదాతల జన్మదిన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రేపటి నుండి ఏప్రిల్ 30 వరకు మాన్యశ్రీ కాన్సిరాం, అంబేద్కర్, సాహు మహారా జ్,జ్యోతి రావు పూలే వంటి మహనీయుల జయంతి వేడుకలను 45 రోజుల పాటు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమాలను బహుజన వాదులు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలు, ప్రజలంతా పాల్గొని కార్యక్రమా లను విజయవంతం చేయాలని కోరారు. ఇందులో జిల్లా, మండలాల బాధ్యులు,తదితరులు ఉన్నారు.

## నేటి నుండి గాలికుంటు టీకాల కార్యక్రమం

**నేరడిగొండ మార్చి 14 (ప్రజాజ్యోతి ):** నేటి నుండి వచ్చే నెల 5 వరకు ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం పశువులకు గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుందని మండల ఇంచార్జ్ పశు వైద్యాధికారి సుశీల్ కుమార్, గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, పాల్గొంటారని రైతు సోద రులు సహకరించి పశు సంపదను కాపడటానికి గాలికుంటు టీకాలను ప్రతి ఒక్క రైతు పశువులకి వేయించాలని పేర్కొన్నారు.

## పలు నర్సరీల పరిశీలన



**నేరడిగొండ మార్చి 14 (ప్రజాజ్యోతి ):**

గురువారం మండలంలోని బుగ్గారం, సవార్గం లో నిర్వహిస్తున్న నర్సరీ లను మండల అభివృద్ధి అధికారి రాజు వీర్ పరిశీలించాడని ఏపీవో వసంత్ రావు, పేర్కొన్నారు అనంతరం ఎంపీడీవో పలు సూచనలు చేశా రని రానున్న సంవత్సరానికి కావలసిన మొక్కలను ఈ నర్సరీల లో అభివృద్ధి పరచాలని స్థానిక క్షేత్రస్థాయి సహాయకులు, పంచాయతీ సెక్ర టరీలకు సూచించాడని పేర్కొన్నారు.

## విశ్వకర్మ విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ ప్రత్యేకంగా ప్రకటించాలి.

**నిర్మల్ మార్చ్ 14 ( ప్రజాజ్యోతి )**



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలి. రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ నూనెల ఆచార్య డిమాండ్. జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విశ్వకర్మలది కీలక పాత్ర ప్రభుత్వం గుర్తించాలి. గత ప్రభు త్వం విశ్వకర్మ విశ్వ బ్రాహ్మణుల నిర్ల క్ష్యం చేసింది. ప్రభుత్వం మంత్రి మం డలిలో 16 కార్పొరేషన్లను ఆమోదం తెలిపింది ,దానిని మేము స్వాగతిస్తున్నాం. అదే మాదిరి విశ్వకర్మ విశ్వబ్రా హ్మణ కార్పొరేషన్ ను కొరకు తక్షణమే ప్రకటన చేసి. మండల ఏర్పాటు చేసి బడ్జెట్లో 5000 వేల కోట్లు రూపాయల కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పంచ వృత్తులు నిర్వీర్యమై జీవనం లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విశ్వకర్మ లని తక్షణమే ప్రభుత్వం ఆదు కోవాలి. 1.విశ్వకర్మలకు ఐదు లక్షల రూపాయల వరకు వ్యక్తిగత రుణాలు బ్యాంక్ కాన్సెంట్ లేకుండా ఇవ్వాలి.2.50 సంవత్సరాలు పైబడిన విశ్వ కర్మలకు 5000 పెన్షన్ ఇవ్వాలి. ఉదాహరణ గౌడ్స్ మత్స్యకారులు చేనేత కార్మికుల 3. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు లేని ప్రతి విశ్వకర్మకు పథకం వర్తింపజేసి ఇండ్లు నిర్మించి ఇవ్వాలి. 4..జనాభా ప్రాతిపదికన విశ్వకర్మలకు రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలి.5.. పురోహిత విశ్వకర్మలకు బ్రాహ్మణులతో సమానంగా గుడి గోపురాలలో ఉద్యోగాలు కల్పించాలి. ప్రభుత్వం తక్షణమే విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జీవన స్థితిగతులపై అధ్యయనానికి కమిటీ వేసి జీవన ప్రమాణాలు మెరుగయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. విశ్వబ్రహ్మ విశ్వకర్మ కార్పొరేషన్ కోసం రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది అని రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ నూనెల ఆచార్య అన్నారు.

# అన్నదాతకు అన్నం పెట్టడం నా అదృష్టం

### ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి 14 (ప్రజాజ్యోతి)**

అన్నదాతలకు అన్నం పెట్టడం నా అదృష్టం అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం జైనాథ్ మార్కెట్ యార్డులో పాయల్ శంకర్ ఫౌండే షన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా సోయాబీన్ పండించే ప్రాంతాలు జైనాథ్ బేలా మండలలు అని కానీ మద్దతు ధరలేని కారణంగా రైతులు ఆయా పంటలను అమ్ముకోలేదని,కేంద్ర ప్రభుత్వం అధికారులతో మాట్లాడి ఆయా సంస్థల ద్వారా పంటను కొనుగోలు చేసే ఏర్పాటు చేయ డం జరిగింది అన్నారు. తమ పంటలను అమ్ముకోవడానికి మార్కెట్ యార్డ్ కు వస్తే ఆదిలాబాద్ లాంటి మార్కెట్ యర్డులో చుట్టుప్రక్కల్లో హోటళ్లు వంటివి అందుబాటులో ఉంటాయి కానీ జైనాథ్ బేలా వంటి ప్రాంతాల్లో కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేదన్నారు. పాయల్ శంకర్ ఫౌండషన్ ఆధ్వర్యంలో 500 మందికి భోజనం ఏర్పాటు చేశామన్నారు. అన్నదాత కు అన్నం పెట్టే భాగ్యం ఈ రోజు తనకు లభించిందన్నారు. గతంలో కూడా అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదన్నారు. కనీసం ఇకనైనా ఇలాంటి ప్రాంతాల్లో రైతులకు భోజనం, స్వచ్ఛమైన మంచినీరు అందించాలన్నారు, అలాగే వారితోపాటు వచ్చే మూగ జీవులకు త్రాగునీటి



సౌరకర్యం నెబుతానే ఏర్పాటు చేయాలన్నారు. రైతుల నుండి ప్రభుత్వం లా భాలను ఆర్జిస్తున్నప్పుడు కొంత వారికోసం తప్పని సరిగా ఖర్చు చేయా లన్నారు ఈ కార్యక్రమంలో జైనాథ్ మండల. నాయకులు .రాందాస్ రాకే ష్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి అశోక్ రమేష్ ముకున్ భూమన్న. రాకేష్ పాల్గొన్నారు.

## పోషణ పక్షం వారోత్సవాలు



**నేరడిగొండ మార్చి 14 (ప్రజా జ్యోతి)**

: గురువారం పోషణ పక్షం వారోత్సవాలలో భాగంగా కుంటల బి అంగన్వాడి కేంద్రంలో, నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో రాజు వీర్ పాల్గొన్నారని ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల పేర్కొన్నారు, అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ, గర్భిణీ బాలింతలకు, సున్నా నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు, కిశోర బాలికలకు ప్రభుత్వాలు అందిస్తున్న పౌష్టికారమైన ఆహారాన్ని ప్రతి ఒక లబ్ధిదారులు ఉపయోగి ంచుకోవాలని, అన్నీ పోషక విలువలు కలిగిన ఆహారం అంగన్వాడి కేంద్రాలలో దొరుకుతాయని అన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్త, మహిళలు,గర్భిణి బాలింతలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ నుండి బీడీ కార్మికులకు పెరిగిన( విడిఏ ) కరువు భత్యం వెంటనే అమలు చేయాలి.!!

### కే రాజన్న, రాష్ట్ర కార్యదర్శి
### తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్.

**నిర్మల్ మార్చ్ 14( ప్రజాజ్యోతి )**

బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్నిరకాల కేటగిరీల,కార్మికులు, బీడీ ప్యాకర్స్ బీడీ చాటర్స్ గంపవాల బట్టి వాళ్ళ కార్మికులందరికీఏప్రిల్ 1వ తేదీ నుండి కరువు భత్యం అమలు చేయాలని జిల్లా కేంద్రంలో కరపత్రా లను విడుదల చేశారు, ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే రాజన్న మాట్లాడుతూ పెరిగిన కరువు భత్యం తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మంది బీడీ కార్మికులకు వర్తిస్తుందని దీనిని వెంటనే అమలు చేయాలని బీడీ యాజమాన్యాలను డిమాండ్ చేశారు, కొన్ని బీడీ యాజ మాన్యాలు పెరిగిన కరువుభాత్యాన్ని కార్మికులకు అమలు చేయకుండా కుట్రలు చేసేటటువంటి విధానాన్ని మార్చుకోవాలని వారిని హెచ్చరి ంచారు , కార్మికుల పుట్టకొడితే యాజమా న్యాలు తీవ్ర పరిణామాలు చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు, ఇప్పటికే కొన్ని బీడీ యాజ మాన్యాలు 1000 బీడీలకు 7:30 10 రూపాయల చొప్పున కార్మికుల నిజ వేతనాల నుండి దోచు దోచుకుం టున్నారని ఆ పద్ధతి మానుకో వాలని అన్నారు,వేతనం తక్కువ చెల్లిస్తున్నా రని ఆ పద్ధతి మానుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని లేబర్ డిపార్ట్మెంట్ పిఎఫ్ డిపార్ట్మెంట్ బీడీ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని బీడీ యాజ మాన్యాలపై



పేమెంట్ ఆఫ్ లాస్ వేజెస్ యాక్ట్ ప్రకారం చట్ట ప్రకారంగా కేసులు వేస్తామని హెచ్చరిస్తున్నాం .పెరిగిన విడిఏ కరువు భత్యం పాయింట్లు 1696 నుండి113 పెరిగితే, మొత్తం 1809 అంటే 113 పాయింట్లు పెరిగినవి, మొత్తం,కలుపుకుంటే 113పాయింట్లు, పాయింటుకు 10 పైసలచొప్పున రూ, 11రూపాయల 30 పైసలు అవుతుంది. పెరిగిన వి డి ఏ,కరువు భత్యంతో,1000 బీడీలకు కూలి రేటు రూ,245 రూపాయల 8 పైసలు, బీడీ చాటర్స్ కు జీతగాళ్లకు నెలకు 339 రూపాయలు, బీడీ ప్యాకింగ్ కార్మికులకు ఒక్క రోజుకు లక్ష బీడీ ప్యాకింగ్ చుడితే వారికి 11 రూపాయల 30 పైసలు కలుపుతారని తెలియజేస్తున్నాం దీనిని దృష్టిలో పెట్టుకొని ఏప్రిల్ లో పెరిగిన కరుబత్యం అమలుకై ఉద్యమించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో కె లక్ష్మి, గంగామణి , స్వరూప , జమున, పూజ , సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతులు కల్పించాలి

**ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తని ఖీ**

**రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి**



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 14, (ప్రజాజ్యోతి)**

ఆశ్రమం పాఠశాలలో ఉండి చదువుకుంటున్న గిరిజన, పేద విద్యార్థిని, విద్యార్థులకు నాణ్య మైన భోజనం అందించాలని, అన్నీ వసతులు కూడా కల్పిం చాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి ఆదేశించారు.మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను రాష్ట్ర ఎస్సి,ఎస్టీ, కమిషన్ సభ్యురాలు కుస్రం నీ లాదేవి గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో ముచ్చటిం చి సమస్య లను ఆరా తీశారు. అనంతరం పాఠశాలలో మౌలిక వసతులు, తరగతి గదులు, వంట గదులను పరిశీలించారు. పిల్లల కోసం తీసుకొచ్చిన కూర గాయలు పరిశీలించి విద్యార్థులకు శుభ్రమైన, నాణ్యమైన కూ రగాయ లు, ఆకుకూరలు అందించాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో ఏటిడి ఓజోరంజీవి, డిటిడిఓ గంగారాం, పాఠశాల ప్రదానోపాధ్యాయులు, వెంకటేశ్వర్లు, ఉపాద్యాయులు కాంత రావు, అనుసూయ, రామస్వా మి, పంచాయతీ సెక్రెటరీ ఆత్రం జంగు, పెందూర్ లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

## ఆశ్రమ విద్యార్థినిల వీడ్కోలు కార్యక్రమం



**నేరడిగొండ మార్చ్ 14 ( ప్రజాజ్యోతి) :**

మండలంలోని లక్కంపూర్ ఆశ్రమ బాలికల పాఠశాలలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థినిల వీడ్కోలు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశోక్,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, జీవితంలో ప్రతి విద్యార్థికి స్కూలు జీవితం తిరిగి రానిది, విద్యార్థి యొక్క విలువైన జ్ఞాన నిర్మాణం పాఠశాల స్థాయిలోనే జరుగుతుంది,ఇప్పటివరకు పాఠశాలలో ఉన్నటు వంటి మధుర జ్ఞాపకాలను ప్రతి ఒక్క విద్యార్థిని జీవితంలో మర్చిపోలేన టువంటి సందర్భాలు అనేకం ఉంటాయి, మన సాంప్రదాయలకు పెద్ద పీట వేస్తూ మంచి వాతావరణంలో చదువుకుంటూ ఉన్నత స్థాయికి ఎద గాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆశ్రమ హై స్కూల్ బాలికల పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థినిలు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కరపత్రాల విడుదల

**నేరడిగొండ మార్చి 14 (ప్రజాజ్యోతి):**

నేరడిగొండ లోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్,చేతుల మీదుగా యూత్ కాంగ్రెస్ ప్రచార కరపత్రాలను విడుదల చేశామని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సాయిచరణ్ గౌడ్ పేర్కొన్నారు, అనంతరం ఆడే గజేందర్ మాట్లాడుతూ, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు మరింత



చురుగ్గా పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జాబ్ క్యాలెండర్ని ప్రతిఒక్క యువతకు విశ్లేషించాలని, సబండ వర్గాల ప్రజలకు తెలి యజేయాలని యువజన కాంగ్రెస్ నాయ కులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్ర మంలో యువజన కాంగ్రెస్ నియోజ కవర్గ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,జిల్లా కార్యదర్శి గుడాల అనీష్, ఎల్ మా వినయ్ రెడ్డి, బోథ్ అసెంబ్లీ నాయకులు,మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సురక్ష ఫౌండేషన్ ద్వారా ప్లేటు, నోటు పుస్తకాల వితరణ



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 14 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక బీసీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సురక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలకలు నోట్ బుక్స్ పెన్సిల్లు,ప్లేటులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల నోడల్ అధికారి అనిల్ గౌడ్ మాట్లాడుతూ సురక్ష ఫౌండేషన్ వాళ్లు ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ముందుకు వచ్చినందుకు వారికి అభినందనలు తెలియజేస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మరియు పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలన ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సురక్ష ఫౌండేషన్ మంచి పేరు తెచ్చుకోవాలని అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మరియు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అనిల్ గౌడ్, వార్డు కౌన్సిలర్ మొగులప్ప, నాయకులు భీమేష్, కృష్ణయ్య,సురక్ష ఫౌండేషన్ సభ్యులు రామకృష్ణారెడ్డి మరియు కురుమయ్య విద్యా వాలంటరీ వెంకటేష్ ఇతరులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 14 (ప్రజాజ్యోతి) :



ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలం బొందలకుంట, కాచువార్ గ్రామాల మధ్య 167 జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం:- కాచువార్ గ్రామానికి చెందిన గుండప్ప గౌడ్ అనే వ్యక్తి పొలం పనులు ముగించుకొని ట్రాక్టర్ పై తిరిగి గ్రామానికి వెళుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది ఈ ప్రమా దంలో డ్రైవర్ గుండప్ప గౌడ్ అనే వ్యక్తిపై ట్రాక్టర్ పడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న మక్తల్ పోలీసులు ట్రాక్టర్ ను తొలగించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇట్టి ప్రమాదంపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జనసేన పార్టీ వనపర్తి కో-ఆర్డినేటర్ ముకుంద నాయుడు
టి అరుణ్ కుమార్,



వనపర్తి టౌన్, మార్చి 14( ప్రజా జ్యోతి)

వనపర్తి జిల్లా కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వనపర్తి కో-ఆర్డినేటర్ ముకుంద నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి తదనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వనపర్తి కో-ఆర్డినేటర్ ముకుంద నాయుడు మాట్లాడుతూ జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజా అభివృద్ధి శ్రేయస్సు కొరకు పనిచేస్తుందని, అధికారం పదవుల కంటే అవినీతి రహిత సమాజం నిర్మించడమే జనసేన ప్రాథమిక లక్ష్యమని పేర్కొన్నారు. సామాన్యులకు కూడా రాజకీయాలను చేరువ చేయడం, అన్ని వర్గాలకు అధికారం అందించడం పార్టీ సిద్ధాంతమని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉత్తేజ్, ఆర్కే, శ్రీనివా సులు, హేమ వర్ధన్, మద్దిలేటి, నితిన్, మహేష్, బన్నీ, రమేష్ తదతరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు

మల్దకల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 14 :

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ సాధారణ పరీక్షలు గురువారం తో ముగిసినట్లు చీఫ్ సూపర్డెంట్ నరసింహులు, డిపార్ట్మెంటల్ అధికారి సత్యనారాయణ తెలిపారు.గురువారం ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా ద్వితీయ సంవత్సరం రసాయన శాస్త్రం మరియు వాణిజ్య శాస్త్రం పరీక్షలు జరిగినట్లు ఈ పరీక్షలకు గాను మొత్తం 63 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 62 మంది హాజరైనట్లు ఒకరు గైర్హాజరు అయినట్లు తెలిపారు. పరీక్షలకు సంబంధించిన అన్ని రోజులు ప్రశాంతంగా జరిగినట్లు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని తెలుపుతూ, పరీక్ష విధులలో పాల్గొని సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

# విశ్వ భారతి స్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవం

### విద్యార్థులే ఉపాధ్యాయులైనవేల

**విద్యార్థుల భవిష్యతే మాకు ముఖ్యం : కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి**

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి14 :

నారాయణ పేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో విశ్వ భారతి హై స్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా ఉపాధ్యాయ బాధ్యతలను నిర్వహించగా విజేతలకు బహుమతులను అందజేశారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా స్వయం, డీఈఓ లక్ష్మణ్, యంఈఓగా కావేరి, తహశీల్దార్‌గా సాయి చైతన్య, ప్రిన్సిపాల్‌గా జశ్వంత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్‌గా శిరీష, కరస్పాండెంట్‌గా విష్ణు వ్యవహరించారు. ఈ సందర్భంగా పాటశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వ హించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగిందన్నారు. దీని వల్ల నిజ జీవితంలో



కూడా సమాజంలో ఏవిధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుంది. అన్ని తెలిపారు. విద్యార్థులు అందరు వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నేర్చుకునే విధంగా కృషి చేయాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి రెడ్డి మరియు పాటశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, నాయకులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి**

వనపర్తి ప్రతినిధి, మార్చి 14(ప్రజాజ్యోతి):



మార్చి 16వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, నాయకులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డిలు పిలుపునిచ్చారు. గురువారం బీజేపీ పార్టీ కార్యాలయంలో నరేంద్ర మోడీ బహిరంగ సభ సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపు కోసమై మార్చి 16వ తేదీన నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా పాల్గొననున్న విజయ సంకల్ప సభకు వనపర్తి మండలంలోని బూతు కమిటీ, మండల, మరియు జిల్లా స్థాయి నాయకులు బిజెపి సానుభూతిపరులు వివిధ వర్గాల ప్రజలు రాజకీయాలకతీతంగా హాజరై సభ ను విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. బిజెపి సీనియర్ నాయకులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా మొదటి జాబితాలోని చోటు సంపాదించుకున్న భరత్ ప్రసాద్ గెలుపు కోసమై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాగర్ కర్నూల్ సభకు రావడం జరుగుతుందని, వనపర్తి నియోజకవర్గ నుండి అదేవిధంగా వనపర్తి మండలం నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లి నాగర్ కర్నూల్ పార్లమెంటులో బిజెపి తప్ప ఏ పార్టీ గెలుపు దరిదాపుల లేదని తెలియజేయాల్సిన అవసరం ఉందని..దానికి మండలంలోని అన్ని స్థాయిల నాయకులు కృషిచేసి పెద్ద సంఖ్యలో సభకు హాజరయ్యేలా ప్రణాళిక రూపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కడుకుంట్ల గ్రామానికి చెందిన గోపులాపురం వెంకటేష్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. వెంకటేష్ యాదవ్ కు జిల్లా అధ్యక్షులు డి నారాయణ సీనియర్ నాయకుడు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి బిజెపి కండువా వేసి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, మాచి మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఎద్దుల దేవేందర్, నాయకులు బాలరాజు, పోతు శ్రీనివాసులు, శ్రీనివాసులు గౌడ్, సుదర్శన్, రాజేష్, రాజేందర్, మల్లేష్, బాలరాజు, రాము, అంజి, బీసీరెడ్డి లు పాల్గొన్నారు.

# బాల్యం నుంచే నైతిక విలువలను పెంపొందించుకోవాలి

**జిల్లా విద్యాశాఖాధికారి డా.యం. గోవిందరాజుటి అరుణ్ కుమార్,**

వనపర్తి టౌన్, మార్చి 14 (ప్రజాజ్యోతి):



విద్యార్థులు బాల్యం నుంచే నైతిక విలువలను పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి డా.యం.గోవిందరాజు అన్నారు. గురువారం మనిగిళ్ళ జెడ్పీ హై స్కూల్ లో జరిగిన "విలువల విద్యా మేళా" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో పాటు విలువలతో కూడిన జీవితాన్ని విద్యార్థులు చిన్నప్పటి నుండే అలవర్చుకోవాలని సూచించారు. త్యాగధనులైన మన జాతీయ నాయకులు నీతి నిజాయితీని ఆయుధంగా చేసుకుని మనకు స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టారని ఆయన గుర్తు చేశారు. విలువలతో కూడిన విద్య విద్యార్థులకు బంగారు బాటలు వేస్తుందని గోవిందరాజు వివరించారు. అతిథులుగా హాజరైన జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకటరమణ, బిసి సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ విలువలు కొరవడుతున్న ఆధునిక జీవితంలో పిల్లలతో పాటు తల్లిదండ్రులకు కూడా అవగాహన కలిగించే విధంగా ఈ విలువల విద్య మేళా నిర్వహించడం అభినందనీయం అన్నారు. ప్రాచీన వ్యవస్థకు ఆధునిక వ్యవస్థకు గల తేడాను తెలుపుతూ మనిషి కోల్పోతున్న విలువలను గుర్తు చేసే విధంగా విద్యార్థులు తమ విషయ సేకరణను చేశారని కొనియాడారు. ప్రధానో పాధ్యాయులు పలుస శంకర్ గౌడ్, ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్.చంద్ర శేఖర్, గణేష్ కుమార్, మద్దిలేటి, ఆర్డిఎస్ నిర్వాహ కురాలు చిన్నమ్మ థామస్, కవులు జనజ్వాల, బైరోజు చంద్ర శేఖర్, గంధం నాగరాజు, ఉపాధ్యాయ సంఘం నాయకులు మహిపాల్ రెడ్డి, సూర చంద్ర శేఖర్, వరప్రసాద్ గౌడ్, శోభా రాణీ, సుఖేందర్ రెడ్డి, పోచా రవీందర్ రెడ్డి, డిహెచ్ ఈడబ్ల్యు జెండర్ స్పెష లిస్ట్ శ్రీవాణి, సలోమి, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ, శ్రీలక్ష్మి, జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వరగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలు మత్తు పదార్థాలు, మారకద్రవ్యాలుకు దూరంగా ఉండాలి

**అదనపు కలెక్టర్ మూసిని వెంకటేశ్వర్లు**

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 14 :

జిల్లా ప్రజలు మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జిల్లా ఐ డి ఓ సి లోని తన ఛాంబర్ లో మాదక ద్రవ్యాల నిర్మూలన అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, పాఠశాలలు కళాశాలల వద్ద మాదకద్రవ్యాలను విక్రయించకుండా పూర్తి నిఘా పెట్టాలన్నారు. ఇందుకు గాను ప్రతి పాఠశాల కళాశాలల్లో నలుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మత్తు పదార్థాలను ప్రజలు వినియోగించకుండా యువతను మత్తు పదార్థాలకు దూరం చేయడానికి వైద్య, విద్య ఆరోగ్య, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. యువత మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండటానికి విస్తృతంగా కృషి చేయాలని సూచించారు. మెడికల్ షాపులలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు కలిగి ఉండే మందులను విక్రయించకుండా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మాదక దవ్యాలకు అలవాటు పడిన వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అవసరమైన చికిత్సలు చేయించాలన్నారు. క్రాప్ బుకింగ్ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పంట పొలాలలో



గంజాయి సాగు చేస్తున్నట్లయితే అట్టి సమాచారాన్ని వెంటనే ఎక్సైజ్ పోలీస్ శాఖల అధికారులకు తెలియపరచాలని వ్యవసాయ శాఖ అధికారులను సూచించారు. జిల్లాను గంజాయి, మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్, డ్రగ్ ఇన్స్పెక్టర్ రఫీ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటలక్ష్మి, వైద్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు, మెడికల్ ఆఫీసర్ డా. హేమలత, కలెక్టర్ కార్యాలయ తహసీల్దార్ నరేష్, సిడిపిఓ కమలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువలతో పార్టీ ప్రతిష్టిత పెంచాలి

**ఎం.ఎల్.సి అభ్యర్థి నవీన్ రెడ్డిని గెలిపించాలి మాజీ మంత్రి.సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**



వనపర్తి ప్రతినిధి, మార్చి 14(ప్రజాజ్యోతి) :

నైతిక విలువలతో పార్టీ ప్రతిష్టిత పెంచాలని..ఎం.ఎల్.సి అభ్యర్థి నవీన్ రెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి.సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో బిఆర్ఎస్ జెడ్పిటీసి ,ఎంపిటీసి ,కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మన నియోజకవర్గంలో ఉన్న ఓటర్స్ అందరూ మన అభ్యర్థి నవీన్ రెడ్డికి మద్దతు ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నవీన్ రెడ్డిని గెలిపించి అదే స్ఫూర్తితో రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో విజయం కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఎంఎల్సి అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష పాత్ర ప్రజలకోసం పోషించడం నాకు ఇష్టం అని అన్నారు. స్థానిక సంస్థల హక్కుల కోసం పాటుపడతానని, మీరంతా నాకు సంపూర్ణ మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. తనకు టికెట్ కేటాయించిన కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశములో ఎమ్మెల్యేలు కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్ రామి రెడ్డి, మాజీ ఎం.పి రావుల. చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సింహులు గౌడ్ మృతి పార్టీకి తీరని లోటు

**పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాలర్పించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**



వనపర్తి ప్రతినిధి, మార్చి 14(ప్రజాజ్యోతి) :

కొత్తకోట మండలం అప్పరాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహ గౌడ్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషయం తెలుసు కున్న మాజీ ఎమ్మెల్యే అప్పరాల గ్రామానికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుం బ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పెండింగ్ సీ.ఎం.ఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వేగంగా పూర్తి చేయాలి


**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**




వనపర్తి ప్రతినిధి, మార్చి 14(ప్రజాజ్యోతి):

కేంద్ర ఆహార సంస్థతో పాటు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు అందిం చాల్సిన పెండింగ్ సీ.ఎం.ఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు, పౌర సరఫరాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2020-21, 2021-22 సంవత్సరాల్లో ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న 430 ఏసీకేల ధాన్యాన్ని పౌర సరఫరాల శాఖకు అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు .అదేవిధంగా 2022-2023 రబీ సీజన్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న 546 ఏసీకేలను కేంద్ర ఆహార సంస్థకు అప్పగించాలని చెప్పారు. 2023-24 ఖరీఫ్ సీజన్కు సంబంధించి 71 రైస్ మిల్లర్లు 4418 ఏసీకేల ధాన్యాన్ని కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. డిప్యూటీ తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణకు వెళ్లినపుడు రైస్ మిల్లర్లు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. అంతేకాకుండా తక్కువ నాణ్యత కలిగిన ధాన్యాన్ని స్థానంలో మంచి ధాన్యాన్ని రీప్లేస్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్, డీసీఎస్వో నగేశ్, రైస్ మిల్లర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.2 లక్షల 50 వేల ఎల్ ఓ సి అందజేసిన జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ



గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 14 :

గద్వాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేటిదొడ్డి మండలం కుచినేర్ల గ్రామానికి చెందిన గోపాల్ ఆరోగ్య నిమిత్త ఖర్చుకై సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద రూ.2.50.000/- ల ఎల్ ఓ సి ని జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ గౌడ్, మాజీ సర్పంచ్ హన్మంతు, గుంత శ్రీను, రామకృష్ణ, చింతలకుంట జనార్ధన్, తిరుమల్ తదితరులు ఉన్నారు.

## నూతన ఎస్సైగా ప్రమోద్ కుమార్



**శాయంపేట మార్చి 14 ప్రజా జ్యోతి :** మండల కేంద్రానికి నూతన ఎస్సైగా ప్రమోద్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంత కు ముందు విధులు నిర్వహించిన ఎస్సై దేవేందర్ కేయూ హన్మకొండకు బదిలీ అయ్యారు. నూతన ఎస్సై విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తాను అన్నారు.చెడు మార్గం లో ప్రయా ణిస్తున్న యువకులను సన్మార్గంలోకి తీసుకొస్తాన న్నారు. మత్తు పదార్థాలను గుడుంబా ను అరికడతానని అన్నారు. గ్రామాలలో ఉన్న బెల్టుషాపుల వద్ద గుంపులుగా ప్రజలు ఉండద్దని బెల్టు షాపుల వద్ద ద్విచక్ర వాహనాలు నిలపరాదని ప్రజలకు ఆటంకం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న 100కు డయల్ చేయాలని అన్నారు. ప్రజల యొక్క సహకారం పోలీసు వారికి అందించాలని కోరారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

* కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట మార్చి 14 ప్రజా జ్యోతి :** మండల గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మైలారంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కాళేశ్వరం, పూజ ఆప్టికల్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సెక్రటరీ గుంటోజు వెంకటనారాయణ గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి శుక్లాలు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు ఉచిత శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లయన్స్ క్లబ్ వారికి బుచ్చిరెడ్డి తో పాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.


## సామాజిక సేవలో అటవీ అభివృద్ధి సంస్థ



**ఇనుగుర్తి మార్చి 14(ప్రజా జ్యోతి):** మండలంలోని మీట్యతండ గ్రామ (ఎంపిపిఎస్)పాఠశాలకు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఆదేశాను సారం అటవీ అభివృద్ధి సంస్థ ములుగు డివిజన్ ఆధ్వర్యంలో 15 కుర్చీలను అందజేశారు.ఈ సందర్భంగా ములుగు డివిజన్ ప్లాంటేషన్ మేనేజర్ బి.కరణాకర్ రావు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో పాఠశాలకు కావాల్సిన కనీస సౌకర్యాలు కల్పించడానికి అటవీ అభివృద్ధి సంస్థ కృషి చేస్తుందన్నారు.రానున్న రోజుల్లో సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్లాంటేషన్ మేనేజర్ పి.శ్రీనివాసారావు, మీట్య తండ మాజీ సర్పంచ్ బానోత్ నరష్, ప్లాంటేషన్ వాచర్స్ సోమాని,సమయ్య,నరేష్,సూపర్ వైజర్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరెందర్, ఉపాధ్యాయులు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు

* మాజీ సర్పంచ్ కందగట్ల రవి



**శాయంపేట మార్చి 14 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ హయంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం పథకాలు అందుతాయని శాయంపేట మాజీ సర్పంచ్ కందకట్ల రవి అన్నారు. ప్రభుత్వం పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండల కేంద్రంలోని చెనేత సహకార సంఘం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రవి మట్లాడుతూ గత ప్రభుత్వాలు పద్మశాలి కులస్థులను చిన్న చూపు చూసారని, కార్పొరేషన్ ఏర్పాటుతో పేద పద్మశాలిలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు చిందం రవి, మామిడి శంకర్ లింగం, దిడ్డి ప్రభాకర్, బూర లక్ష్మీనారాయణ, మోత్కూరి భాస్కర్, పద్మశాలి కులస్థులు పాల్గొన్నారు.

## 3 నుండి 6 సంవత్సరాల పిల్లలను అంగనవాడి కేంద్రంలో చేర్పించాలి

**శాయంపేట మార్చి 14 ప్రజా జ్యోతి :** ప్రీ స్కూల్ వేడుకల సందర్భంగా మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని పెద్దకోడెపాక అంగన్వాడీ టీచర్లు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. గురువారం అంగన్వాడి సెంటర్లో ప్రీ స్కూల్ వేడుకలను నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా అంగన్వాడి కేంద్రాల్లో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయడం జరిగిందని పిల్లలకు కావలసిన బుక్స్ ఉన్నాయని పిల్లలకు చిన్న వయసు నుండే ఇంగ్లీష్ నేర్పడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కల్పన, సృజన,అరుణ, విజయ కుమారి,పిల్లల తల్లిదండ్రులు ఆయాలు పాల్గొన్నారు.

# విద్యతోనే మేథో వికాసం

- పరీక్షల్లో టెన్షన్ పడొద్దు
- ప్రశాంతంగా పరీక్షలకు సన్నద్ధం కావాలి
- డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డా. రాంచంద్రునాయక్



**మరిపెడ,మార్చి 14( ప్రజా జ్యోతి ):** విద్యతోనే మేథో వికాసం కలుగుతుందని, నేటి ప్రపంచంలో పోటీ పడాలంటే ప్రాథమిక విద్యనుంచే బలమైన పునాది ఉండాలని, పది పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థులు టెన్షన్ పడకుండా ప్రశాంతంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డా. రాంచంద్రునాయక్ అన్నారు. గురువారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని సీతారాంపురం పాఠశాల, మండలంలోని రాంపురం గ్రామంలోని జిల్లా సెకండరీ పాఠశాలలో పదోవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను, నోట్ బుక్స్ లు అందించి మాట్లాడారు. పరీక్షలకు ముందురోజు కొత్త ప్రశ్నలకు సన్నద్ధం కాకుండా, అంతకు ముందు ప్రిపేర్ అయిన వాటిని రివిజన్ చేసుకోవాలన్నారు. విద్యార్థులకు పరీక్షల ముందు రోజు 6 గంటల నిద్ర అవసరమని, పరీక్షకి రెండు గంటల ముందు ఏమి చదవద్దని సూచించారు. పరీక్ష గురించి గాబరా పడకుండా సెంటర్ కు హాజరై ప్రశ్నలను ఒకటికి రెండు సార్లు చదివి సరైన సమాధానాలు రాయాలని సూచించారు. వీలైనంత ప్రశాంతంగా ఉంటేనే పరీక్షల్లో స్థిమితంగా ఉండగలమని, కష్టపడి కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలు చేరుకుంటారన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన వెంట జిల్లా నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, మండల నాయకులు ఐలమల్లు, బానోత్ వెంకన్న, రవీందర్, శ్రీను, బానోత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కే సభ్యత్వాలు పెద్ద సంఖ్యలో కార్మికుల తోటి చేయించాలని అన్నారు



రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య

**రఘునాథపల్లి, మార్చి 14 ( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామానికి గ్రామ కమిటీ సభ్యులను కలవడానికి రాష్ట్ర బి ఎన్ ఆర్ కేస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాస మల్ల కొమురయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బి.ఎన్.ఆర్.కె సభ్యత్వం సంవత్సరానికి నెల రోజులు సభ్యత కార్యక్రమం చేయాలని రాష్ట్ర కమిటీ తీర్మానం చేయడం జరుగుతుంది కావున ఈ సంవత్సరం కూడా అన్ని జిల్లాలలో సభ్యత్వం తీసుకోవాలని ప్రతి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామంలో ఉన్న గ్రామ కమిటీలతో పాటు రంగాల కార్మికులను ఏకం చేయడం కానీ వారికి పూర్తి అవగాహన కల్పించి బి.ఎన్.ఆర్.కె సభ్యత్వం పెద్ద సంఖ్యలో కార్మికుల తోటి చేయించాలని ఈ సభ్యత్వం చేరితే నాకేం వస్తుందని అనుకోవద్దు ఎంతమంది సభ్యత్వం తీసుకుంటే అంతమంది సంకే మనకు తెలుస్తుంది కాబట్టి మేస్త్రీ దగ్గర పని చేసే కార్మికులకు కూడా సభ్యత్వం ఇప్పించాలని రేపటి నాడు సంక్షేమ పథకాలు ఏదైనా ప్రభుత్వ నుండి వచ్చే పథకాలు మన నాయకులు ముందు ఉండి ఇస్తారు అదేవిధంగా సభ్యత్వం ఎక్కువ సంఖ్యలో తగ్గితే వచ్చేనెల పెద్ద ఎత్తున హైదరాబాదులో మీటింగ్ పెట్టడానికి మన బలము మన బలము ఎంత ఉన్నదో తెలుసుకోవాలంటే సభ్యత్వం చూసే మనము మీటింగు ఆలోచన చేయడం జరుగుతుంది కావున ఈ నెల మొత్తం పెద్ద ఎత్తున అన్ని గ్రామాలు అన్ని జిల్లాల నుండి రాష్ట్ర నాయకులు కావచ్చు జిల్లా నాయకులు కావచ్చు మండల నాయకులు కావచ్చు గ్రామ కమిటీ సభ్యులు కావచ్చు వీరు అందరూ సభ్యత్వం మీద దృష్టి పెట్టి పెద్ద ఎత్తున సభ్యత్వం చేయించాలని రోజు కార్యక్రమంలో కంచనపల్లి గ్రామ కార్మికులను కలవడం జరిగింది రఘునాథపల్లి మండల అధ్యక్షులు పసుల ఏలియా జ్వరం వచ్చి రాలేకపోయినాడు. కంచనపల్లి గ్రామ అధ్యక్షులు పల్లె రాములు గ్రామ మాజీ అధ్యక్షులు కొంగరి ఎల్లయ్య నక్క యాదగిరి చాగంటి కృష్ణ కందుకూరి ఎల్లయ్య గొల్లూరి సామెల్ చాగంటి వంశీ సాధుల కుమార్ కాంచనపల్లి పెద్ద గ్రామం కాబట్టి ఇంచుమించు 10 వందల కార్మికులు 150 మంది కార్మికులు ఉంటారు ఎక్కువ సభ్యత్వం చేయించారని ఒక గ్రామ కార్మికులను కోరుతూ ఉండాలి.

## ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్‌లో పెరుగుతున్న ఆదరణ

* పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాట్తాం
* స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా



**రఘునాథపల్లి, మార్చ్ 14 ( ప్రజాజ్యోతి)** రఘునాథపల్లి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో గాను ఉపయోగ పడుతున్నాయని. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరిగిందని అన్ని వర్గాల చూపు కాంగ్రెస్ వైపు ఉందని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి పీసీసీ రాష్ట్ర కార్యదర్శి సింగపురం ఇందిరా మాజీ జెడ్పిటిసి లింగాల జగదీష్ చంద్ర రెడ్డి అన్నారు గురువారం రఘునాథ్ పల్లి మండలం కంచనపల్లి గ్రామంలో గ్రామ ఎంపీటీసీసభ్యురాలు బీఆర్ఎస్ నాయకురాలు కేమిడి రమ్య రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నేతలు ఇందిర నాయకత్వంలో పార్టీలోకి వచ్చారు. కార్యకర్తలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ సుస్థిరత పాలన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఇచ్చిన మాట నెరవేసే సత్తా కాంగ్రెస్ ఉందన్నారు ఆర్ గ్యారెంటీలో ఇప్పటికే ఐదు అమలు చేయడం జరిగిందని త్వరలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని ఆమె వివరించారు త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు సైనికులుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు ఆమెను సన్మానం చేశారు కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్. నీలం యువరాజు.విజయ్ మేరీ. మాజీ సర్పంచి లోనే రవీందర్, గాదె రమేష్, కావాటి భాస్కర్, మినుముల వెంకట్ రెడ్డి, బిర్రు మధు, మండలంలోని వివిధ ఎంపీటీసీలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుత్తికోయలగూడెంను సందర్శించిన ఎంహెచ్ఎన్ జాయింట్ డైరెక్టర్



**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం శివారులోని సుమారు 12 కిలో మీటర్ల దూరంలోని రోలుబండ అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న గుత్తికోయ గూడాన్ని గురువారం (ఎంహెచ్ఎన్) మాతా సంరక్షణ,పోషణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పద్మజ,డాక్టర్ సౌజన్య,స్థానిక మెడికల్ ఆఫీసర్ చీర్ల శ్రీకాంత్,డాక్టర్ పవన్ కుమార్ లతో కలిసి సందర్శించారు.అంతకు ముందు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఆస్పత్రిలో జరుగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సక్రమంగా సద్వినియోగం చేస్తున్నారా లేదా అని డాక్టర్ రిషితను అడిగి తెలుసుకున్నారు.ఇక్కడ ఈ ప్రోగ్రాం జరుగుతున్నట్లు మీ అందరికీ తెలుసా..మీరంతా ఎలా వచ్చారని రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది హాజరు పట్టిక,మందుల నిల్వల రిజిస్టర్లును పరిశీలించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ఫార్మసిస్టును అడిగి తెలుసుకున్నారు.అనంతరం ట్రాక్టర్ సాయంతో 12 కిలో మీటర్లు అడవిలో ప్రయాణించి రోలుబండకు చేరుకొని అక్కడ నివాసం ఉంటున్న గుత్తికోయల వద్దకు వెళ్లి ప్రతి ఇంటికి వెళ్లి వారి వివరాలను,ఆరోగ్య పరిస్థితులను,అక్కడ వారికున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసి వారందరికీ అవసరమైన మందులను అందజేశారు.కార్యక్రమంలో సిహెచ్ఓ సదానందం,హెచ్ ఈ భాస్కర్,ఏఎన్ఎంలు స్వప్న,అనురాధ,వజ్రమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి కొండా సురేఖను కలిసిన వేముల మహేందర్ గౌడ్

-పుష్ప గుచ్చాన్ని అందిస్తున్న దృశ్యం


**మొగుళ్లపల్లి, మార్చి 14(ప్రజాజ్యోతి ):** రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖను గురువారం హైద్రాబాద్ జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కొండా దంపతుల వీరాభిమాని..ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్..బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇట్టి విషయమై మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## కోడూరు నుండి చీటూరు లింకు రోడ్డు మంజూరు చేయాలనీ వినతి పత్రం



**రఘునాథపల్లి, మార్చ్ 14( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలంలో ని కోడూరు నుండి లింగాల ఘనపూర్ మండలం లోని చీటూరు లింక్ రోడ్డు మంజూరు చేయాలనీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సింగాపురం ఇందిరా ను కలిసి శుక్రవారం కోడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఎందుకు గాను ఇందిరా ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీ గుర్తుదని తాను ఎన్నికల్లో గెలువ కపోయినా సంబంధిత మంత్రి గారి తో మాట్లాడి రోడ్డు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పూజరి మదన్ మోహన్ గౌడ్ ,శగంటి అంజయ్య, సానికే చెంద్రయ్య ,షాగంటి పార్శారములు ,బండ అనిల్ పాల్గొన్నారు.

## హనుమన్ వార్షికోత్సవ కార్యక్రమంలో జడ్పిటిసి జోరుక సదయ్య



**మొగుళ్లపల్లి మార్చి 14ప్రజాజ్యోతి :** మొగుళ్లపల్లి మండలంలో ని మెట్టుపల్లి గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ట 13వ వార్షికోత్సవ కార్యక్రమంలో మరియు సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో స్థానిక జడ్పిటిసి జోరుక సదయ్య పాల్గొని పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు మంద సుధాకర్, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ కుటుంబాలను పరామర్శించిన జెడ్పిటిసి జోరుక

**మొగుళ్ళపల్లి మార్చి14( ప్రజా జ్యోతి ):** టేకుమట్ల మండలం బండపల్లి గ్రామానికి చెందిన మద్యం వ్యాపారి బండ నరేందర్ రెడ్డి తల్లి బండ సూర్యలక్ష్మి మొగుళ్లపల్లి మండలం ఆకినపల్లి గ్రామానికి చెందిన బోయిని రమ అనారోగ్యంతో మృతిచెందగా ఆయా కుటుంబాలను జడ్పిటిసి జోరుక సదయ్య వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు గడ్డం రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.



# కమ్యూనిజం తెచ్చిన మహనీయుడు మార్క్స్

**తొర్రూరు, మార్చి 14 ( ప్రజా జ్యోతి ) :** ప్రపంచ దేశాలలో శ్రమ చేసే వర్గం ప్రయోజనాలను కాపాడటానికి కమ్యూనిజం అనే సిద్ధాంతాన్ని తెచ్చిన మహనీయుడు మార్క్స్ అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. గురువారం తొర్రూరులోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కారల్ మార్క్స్ చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో రెక్కలు ముక్కలు చేసుకొని చెమటలు చిందించే శ్రామిక వర్గం కోట్లలలో ఉందని అన్నారు.వారి శ్రమ శక్తికి తగ్గట్టుగా ఆదాయాలు పెరగటం లేదని దీనిని కర్మ సిద్ధాంతం కాకుండా శ్రమ దోపిడీ అని మార్క్స్ నిరూపించాడని అన్నారు. అయన పెట్టుబడి గ్రంథం రచన ద్వారా కష్టజీవుల శ్రమను ఎవరెవరు ఏ ఏ రూపాలలో దోచుకుంటారో విడమర్చి చెప్పిన మహా గ్రంథం అని అన్నారు. భారతదేశంలో మోడీ సర్కార్ అమలు చేస్తున్న ఆర్థిక విధానాలు అంబానీ,ఆదానీ లాంటి పది కార్పోరేట్ సంస్థలకు ఆదాయాన్ని రెట్టింపు చేస్తూ దేశంలో 80 కోట్ల మంది పేదలకు ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని



ఎద్దేవా చేశారు. పేదరిక నిర్మూలన,నిరుద్యోగుల కు ఉద్యోగ అవకాశాల కల్పన,రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం,అందరికీ విద్యా సమాన హక్కు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ లాంటి అంశాలను అమలు చేస్తానని ఇచ్చిన మాట తప్పారని అన్నారు. దేవుడు పేరుతో మతం పేరుతో ప్రజల దృష్టిని మళ్లించి హిందూ మతోన్మాదాన్ని పెంచి పోషించే విధానాలను ముందుకు తీసుకొస్తున్న మోడీ సర్కార్ పై సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం ఎక్కువ పని తక్కువగా ఉందని రైతు రుణమాఫీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. 6 గ్యారంటీలను లబ్ధిదారులందరికీ పారదర్శకంగా అందకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాస్ లైన్ ప్రజాపంద తొర్రూరు సంయుక్త మండలాల కార్యదర్శి చింత నవీన్ తో పాటు లక్ష్మయ్య, రాములు,వెంకన్న బాలు, మహేష్,యాకయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## టి ఎస్ ఆర్ టి సి సేవకుడు ముత్తయ్య గుండెపోటుతో మృతి.

**బస్సు వస్తుందా ముత్తయ్య... వచ్చే టైం అయింది సార్.. వస్తుంది అంటూ.... అందరి మన్ననలు పొందిన వ్యక్తి.**

తుంగతుర్తి,మార్చి 14 (ప్రజా జ్యోతి) గడిచిన 24 సంవత్సరాలకు పైగా టి ఎస్ ఆర్ టి సి బస్సులు తుంగతుర్తి మండల కేంద్రంలోని బస్ స్టేషన్ కు ప్రయాణికుల సౌకర్యం కొరకు వస్తుండేవి. ప్రయాణికుల చిన్నచిన్న మూటలు, ప్రయాణికుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను



కాపాడుకుంటూ మంగళపల్లి ముత్తయ్య ఎర్ర బస్సు జీవితాలకి అంకితమై, ప్రభుత్వం ఇచ్చేటువంటి చిన్న మొత్తం తీసుకుంటూ జీవితాన్ని గడిపాడు. గురువారం ఉదయం అకస్మాత్తుగా, గుండెపోటుతో తన చివరి స్వాస సైతం ఆర్టీసీ బస్టాండ్ లోనే గుండెపోటుతో మృతి(75) చెందాడు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కొన్ని టేకు చెట్లను కూడా పెట్టి, నేడు వృక్షాలుగా మార్చిన ఘనత ఆయనకే దక్కిందని చెప్పవచ్చు. కొన్ని సంవత్సరాలుగా ఉదయం, సాయంత్రం, రాత్రి సమయాల్లో కూడా అక్కడే పడుకుంటూ తన జీవితాన్ని పూర్తి చేశాడు. అతని భార్య గతంలోనే మృతి చెందింది. ఆయన ఉదార స్వభావముతో ఒక కుమారుని సాధుకుంటూ, పెంచి పెద్దవాడిని చేశాడు. గడిచిన 24 సంవత్సరాలుగా ఆర్టీసీ కి ఆయన సేవలు గుర్తించి, పేద కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ ఆర్టీసీ జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించి ఆర్థిక సాయం అందించాలని కుటుంబ సభ్యులు గ్రామస్తులు కోరుతున్నారు.

## యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి:

హుజూర్ నగర్, మార్చి 14(ప్రజా జ్యోతి) యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనీ సీఐ చరమంద రాజు అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని హుజూర్ నగర్ బ్యాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలలో విజయం



సాధించిన క్రీడాకారులకు గురువారం సిఐ చరమంద రాజు మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా ఉండాలనీ అన్నారు అనంతరం బ్యాడ్మింటన్ క్రీడాకారులు పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని క్రీడాకారులు మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లను కోరారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ రాధాకృష్ణమూర్తి, ఎడ్ల విజయ్, వేముల.నాగరాజు, సులువ చంద్ర శేఖర్ (చందు), క్రీడాకారులు సంపత్, శ్రీనివాస్, కిషోర్, ఉదయ్, రామకృష్ణారెడ్డి, సురేష్, అవినాష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీఎం, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం

**సీఎం, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలభిషేకం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు.**

ఆలేరు, మార్చి 14, (ప్రజాజ్యోతి): ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ గురువారం ఆలేర్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపునురి వీరేశం మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు, ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఆర్యవైశ్య కార్పొరేషన్ కృషి చేస్తుందని, ఆర్యవైశ్యులను గుర్తించడం



పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్గానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయని, ఇప్పటికైనా తమకు గుర్తింపు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు సముద్రాల కుమార్, పట్టణ అధ్యక్షుడు అయిత వెంకటేష్, జిల్లా నాయకులు సముద్రాల సత్యం, గంప కృష్ణ, గందే అంజయ్య, గార్లపాటి శ్రీనివాస్, మంచాల మల్లేశం, సముద్రాల రవి తదితరులు ఉన్నారు.

# ఆర్యవైశ్యుల దశాబ్దాల కోరిక నెరవేరింది

**-కార్పోరేషన్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం తెలియచేసిన ఆర్యవైశ్యులు**

**-ముఖ్యమంత్రి మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఆర్యవైశ్యులు**

హుజూర్ నగర్, మార్చి 14(ప్రజా జ్యోతి) ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా దశాబ్దాల కోరిక నెరవేరిందని ఆర్యవైశ్య సంఘ నాయకులు అన్నారు. గురువారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కార్పొరేషన్ కు నిధులు ఏర్పాటు చేసి విధి విధానాలు ఖరారు చేసి బీద ఆర్యవైశ్యులకు చేయూత నివ్వాలనికోరారు. ఈ కార్యాక్రమం లో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, జిల్లా అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు , పట్టణ సంఘం అధ్యక్షులు ఓరుగంటి నర్సింహా రావు,రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు పొలిశెట్టి లక్ష్మి నర్సింహా రావు సెక్రటరీ సింగిరికొండ శ్రీనివాస్ , ఓరుగంటి నాగేశ్వరరావు , గెల్లి విద్యాసాగర్ , మట్టపల్లి వెంకటనారాయణ, ఉప్పాల రమేశ్ , మైలవరపు నాగేశ్వరరావు,జూలకంటి సత్యనారాయణ,చేపూరి అనంతరాములు నీరుమళ్ల నర్సింహా రావు, ఉప్పల వెంకటేశ్వర్లు ,పారేపల్లి సత్యనారాయణ, మాశెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి కులస్తుల ఆధ్వర్యంలో సీఎం ఎమ్మెల్యేల చిత్రపటానికి పాలాభిషేకం.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న పద్మశాలి సంఘం నాయకులు.**

ఆలేరు, మార్చి 14, (ప్రజాజ్యోతి): పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆలేరు పట్టణంలోని మార్కండేయ గుడి సమీపంలో పాలాభిషేకం చేసిన పద్మశాలి సంఘం అధ్యక్షుడు బిగి నరసింహులు మాట్లాడుతూ పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని, గత ప్రభుత్వాలు కేవలం



ప్రకటనలకే పరిమితమయ్యాయి అని, సంఘం ఏర్పాటులో తన వంతు కృషి చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులస్తులు బింగి సుధాకర్, చింత కింది రాములు, మాజీ సర్పంచ్ కందగట్ల నిర్మల నరేందర్, చిట్టి మల్ల వెంకటేష్, పద్మశాలి సంఘం యువజన అధ్యక్షుడు ద్వారపు శంకర్, చెక్క శ్రావణ్ కుమార్, మంగళపల్లి వెంకటేష్, చింతకింది గిరి, యాదగిరి, భోగ సంతోష్, సిల్క్ నగర్ వెంకటేష్, యాదగిరి, చింతకింది సిద్ధులు, కాంగ్రెస్ పార్టీ మహిళా పట్టణ అధ్యక్షురాలు పాము అనిత, చింతకింది రేణుక తదితరులు ఉన్నారు.

## ఆక్రమించిన వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకోవాలని తాసిల్దార్ కు వినతి.

**ఆలేరు మండల తహసిల్దార్ శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఎంఏ ఇక్బాల్.**

ఆలేరు, మార్చి 14, (ప్రజాజ్యోతి): ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆక్రమణకు గురైన వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ గురువారం ఆలేరు మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక కన్వీనర్ ఎంఏ ఇక్బాల్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సర్వేనెంబర్ 1646, 1647 లోని 13:38 ఎకరాల భూమి ఆక్రమణకు గురైందని దీనిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను వెంటనే అమలు పరచాలని అన్నారు. ఈ భూముల విషయంలో హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిన ఆ తీర్పును అమలు చేయవలసిన రెవెన్యూ అధికారులు కబ్జాదారులతో కుమ్మక్కై తీర్పును బుట్ట దాఖలు చేశారని, గత ఎమ్మార్వో భూములను సర్వే చేసి వక్ఫ్ బోర్డు అధికారులకు అప్పజెప్పకుండా ఉదేశపూర్వకంగా వాయిదా వేస్తూ కబ్జాదారులకు వతసుపలికి ప్రయత్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వక్ఫ్ భూముల స్వాధీన విషయంలో



జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు జూకంటి పౌలు, వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక జిల్లా కమిటీ సభ్యుడు ఎండి ఇబ్రహీం, ఎండి అజ్మత్, ఎండి ఖలీల్, ఎండి ఇమ్రాన్, అహ్మద్ పాషా, ఎండి సలీం, ఎండి ఉమర్, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు

## సకల సామాజిక రంగాల్లో మనమెంతమందిమో... మనకంత వాటా దక్కాలి

- చట్టసభల్లో బి.సి వాటాతోనే సాద్యం
- తుంగతుర్తి కి చేరుకున్న బీసీ మహా పాదయాత్ర



తుంగతుర్తి మార్చి 14 (ప్రజా జ్యోతి) సకల సామాజిక రంగాల్లో మేమెంత మందిమో.. మాకంత వాటా కావాలని నినదిస్తూ చట్టసభల్లో బీసీల వాటా కోసం మొదలైన బీసీ మహా పాదయాత్ర గురువారం మండల కేంద్రానికి చేరుకుంది. ఆల్ ఇండియా ఓబీసీ జాక్ నేతలు మేకపోతుల నరేందర్ గౌడ్,సాయిని నరేందర్, సిద్దేశ్వర్,నరహరి లతో కూడిన పాదయాత్ర బృందానికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగ సర్దార్ సర్వాయి పాపన్న, మండల పరిధిలో కొత్తగూడెం గ్రామంలో ఉన్న మారోజు వీరన్న విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజ నిర్మాణం కోసం,తెలంగాణ సాధన కోసం,ఎన్నో త్యాగాలు చేసిన బీసీలంటే నేడు ఎవరికీ లెక్కలేదని, గత 75 ఏళ్లుగా జనగణన కోసం,సమాన అవకాశాల కోసం,బీసీలు ఎన్నో పోరాటాలు చేస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదని వాపోయారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, పండుగ సాయన్న,దొడ్డి కొమరయ్య,చాకలిఐలమ్మ,కొండ లక్ష్మణ్ బాపూజీ, మారోజు వీరన్న,బెల్లి లలిత,శ్రీకాంతాచారి లాంటి వీరుల స్ఫూర్తితో ఉద్యమించి చట్టసభల్లో బీసీ వాటా సాధిస్తామని అన్నారు. చట్టసభల్లో బీసీ వాటా సాధన కోసం ప్రజాస్వామ్యంలో అత్యున్నత పోరాట రూపమైన పాదయాత్రను ఎంచుకున్నామని తెలిపారు. భారతదేశ సమాజహితం కోసం ఎంతో శ్రమ చేస్తున్న బి.సి కులాలకు చరిత్రలో ఈ దేశాన్ని ఏలిన చరిత్ర ఉందని, ప్రజల హక్కుల కోసం, అధికారం కోసం పోరాడిన వీరుల చరిత్ర ఉందని ఆ వీరుల స్ఫూర్తితో చట్టసభల్లో బి.సి వాటా సాధించడానికి ప్రతి ఒక్క బి.సి ప్రతినబూనాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో బీసీ వాటా కోసం సాగుతున్న ఈ పాదయాత్రలో మేధావులు,మహిళలు, విద్యార్థులు,యువత, కార్మికులు,కర్షకులు, పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, హిందూ బి.సి మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్,వెలుగు వనిత, ఏటిగడ్డ అరుణ పటేల్, పటేల్ వనజ, విమల, సతీష్,గిరిగాని బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ 141 వర్ధంతి.

**కారల్ మార్క్స్ కు మీ వాళ్ళు నడిపిస్తున్న నాయకులు.**

ఆలేరు, మార్చి 14, (ప్రజా జ్యోతి): కారల్ మార్క్స్ 141 వర్ధంతి పురస్కరించుకొని గురువారం ఆలేరు పట్టణంలోని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బెజాడి కుమార్ మాట్లాడుతూ ప్రముఖుడు కారల్ మార్క్స్ ఒకరిని ఆయన రచించిన రచనలు ఆయన నివసించిన కాలానికి పరిమితం కాదని ఇప్పటికే అవి గొప్ప ఆసక్తిని, చర్చను లేవనెత్తేవిగా ఉన్నాయని అన్నారు. మారుతి స్తూ సిద్ధాంత వ్యతిరేకులు కూడా పెట్టుబడి గ్రంథాన్ని చదివి సంక్షేమ కారణాలను నాడు అన్వేషించవలసిన పరిస్థితి ఏర్పడిందని, పెట్టుబడిదారీ విధానం





నిరంతరం అస్థిరత్నం ఎదుర్కొంటుందని మార్క్సిజం చేసిన సూత్రీకరణ రుజువు చేయబడిందని అన్నారు. ప్రపంచంలో అలచివేయబడుతున్న వర్గాలకు మార్క్సిజం ఒక విజ్ఞాన శాస్త్రం. ఆర్థికంగా సామాజికంగా అణిచివేతకు దోపిడికి గురి చేయబడుతున్న సమూహాల కార్యాచరణకు మార్గదర్శి అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు చీర బోయిన రాజయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్, ఇక్కిరి కుమార్, తమ్మడి అంజయ్య, కుర్రి మార్కండేయ, గోపాల్ రెడ్డి, తమ్మడి రమేష్, కడకంచి స్వామి, చీర బోయిన కొమరయ్య, పోన గాని అరుణ్, రాచకొండ ఉదయ్ తదితరులు ఉన్నారు.

## యాదవ కుర్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం....

- యువజన కాంగ్రెస్ కొండమల్లేపల్లి మండల ఉపాధ్యక్షులు
- సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన యాదవులు...

కొండమల్లేపల్లి మార్చి 14 ప్రజా జ్యోతి: మంగళవారం రోజు జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో 16 కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి యువజన కాంగ్రెస్ కొండమల్లేపల్లి మండల ఉపాధ్యక్షులు పిల్లి కృష్ణ



యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేషన్లలో ఒకటైన యాదవ కుర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషం అన్నారు. వెనుకబడిన యాదవ కుర్మలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని చదువుకున్న యాదవ కుర్మ యువతకి ఉపాధి కల్పనకు ఆర్థిక సాయం అందుతుందని అన్నారు. బ్యాంకు లోన్లు రావడం వల్ల వారికి ఉపాధి లభిస్తుందని తద్వారా నిరుద్యోగ సమస్య నిర్మూలించబడుతుందని అన్నారు. యాదవ కుర్మ కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని యాదవుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## సిరి డెంటల్ ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ చెక్ అప్:

హుజూర్ నగర్, మార్చి 14(ప్రజా జ్యోతి) హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం %× ఢ ××% ఆధ్వర్యంలో సిరి డెంటల్ హాస్పిటల్ హుజూర్ నగర్ వారి సౌజన్యంతో గురువారం కళాశాల విద్యార్థినీ,విద్యార్థులకు,అధ్యాపకులకు ఉచిత డెంటల్ చెక్ అప్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్





మాట్లాడుతూ సిరి డెంటల్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అధ్యాపకులకు డెంటల్ చెక్ అప్ చేయడం చాలా సంతోషంగా ఉందని వారు ఇదేవిధంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరి డెంటల్ హాస్పిటల్ డాక్టర్ జాహ్నవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎస్ శ్రీనివాసరావు డాక్టర్ నాగేష్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు మేరు కులస్తుల పాలాభిషేకం.

ఆలేరు, మార్చి 14, (ప్రజాజ్యోతి): మేరు కులానికి న్యాయం చేస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు కార్పొరేషన్ కేటాయించినందుకు గురువారం ఆలేరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే పీర్ల ఐలయ్యలకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మేరు



కార్పొరేషన్ ఏర్పాటుతో తమకు మంచి రోజులు వచ్చాయని, రేవంత్ రెడ్డికి తమ కులస్తుల తరఫున అభినందనలు అన్నారు. ఈ కార్యక్రమంలో మేరు కులస్తులు శనిగరం శ్రీనివాస్, వెంపటి రమేష్, కీర్తి శ్రీనివాస్, కీర్తి సత్తయ్య, గంగాపురం బాలరాజు, కొరుటూరు విజయ్, కీర్తి ప్రవీణ్, కీర్తి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలంటే ఆందోళన వద్దు

హాలియా,మార్చి14(ప్రజా జ్యోతి) : పదవ తరగతి విద్యార్థి జీవితంలో తొలిమెట్టని,విద్యార్థులు నిర్భయంగా ఆందోళన లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని అనుముల మండలం చింతగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి అన్నారు. గురువారం పాఠశాలలో జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా విద్యార్థులు క్రమశిక్షణ తప్పకుండా ముందుకు సాగినప్పుడు జీవితంలో తప్పక ఉన్నత స్థానానికి చేరుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు కావలసిన పరీక్ష సామాగ్రిని పంపిణీ చేసిన పాఠశాల పూర్వ విద్యార్థి వట్టి కోటి హరీష్,రెండు నెలల పాటు విద్యార్థులకు అల్పాహారం అందించిన కూరాకుల లింగయ్య లను సన్మానించారు. అనంతరం విద్యార్థులు తమ నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్, యం.డి. పాషా, పురం వెంకటయ్య, డా. సాగర్ల సత్తయ్య,పేర్ల వెంకటేశ్వర్లు,దూసరి మధు, శ్రీనివాస్,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ఉత్తమ సూపర్వైజర్‌గా ప్రమీల రాణికి సన్మానం



రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 14 : రాష్ట్రస్థాయిలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా నుండి ఉత్తమ సూపర్వైజర్ గా ప్రమీల రాణి ఎన్నిక కావడంతో హైదరాబాదులోని రవీంద్ర భారతి కార్యాలయంలో ఘనంగా సన్మానం చేపట్టారు. గురువారం రాష్ట్రస్థాయి ఉత్తమ సూపర్వైజర్ గా ప్రమీలరాన్ని ఎంపిక చేయడంతో, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సూపర్వైజర్ కు పూలమాల,శాలువాతో సన్మానం చేసి, మెమొంటును బహుకరించారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ ఉద్యోగరీత్య కూడా ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, వారు చేసే కార్యక్రమాలలో గుర్తింపు పొందుతూ రాణించడం హర్షనీయమని ఐసిడిఎస్ రాష్ట్ర సెక్రెటరీ వెంకట కర్ణ మాట్లాడారని ఆమె తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో డైరెక్టర్ క్రాంతి వైశాలి, డిసెబ్లెల్ డైరెక్టర్ శైలజ, జిల్లా మరియు రాష్ట్రస్థాయి అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ ఏటిఎంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ

– సుమారు రూ 20 లక్షల నగదు అపహారణ





రుద్రూర్, మార్చ్ 14 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలోని ఎస్ బి ఐ ఎటిఎం లో గుర్తు తెలియని వ్యక్తులు గబుధవారం రాత్రి సుమారు రెండు గంటల సమయంలో ఏటీఎంలోకి చొరబడి ఏటిఎం మిషన్ ను ధ్వంసం చేసి సుమారు రూ.20 లక్షల నగదును అపహరించుకుపోయారన్నారు. సిసి కెమెరాలకు స్ప్రే కొట్టి ఈ చోరీ చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఏఎస్ ఐ రాజు ఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా పోలీసులు పక్కనే ఉన్న ఓ కిరాణా దుకాణంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా, ఓ కారులో గుర్తు తెలియని దుండగులు వచ్చి ఏటిఎంలోని నగదును అపహరించుకుపోయినట్లు తెలిపారు. అనంతరం క్లూజ్ టీం అధికారులు వచ్చి నమూనాలను సేకరించారు.

## అర్హులైన ప్రతి గౌడ కులస్తునికి గీత కార్మికుల లైసెన్స్ ఇవ్వాలి

– ఎక్సైజ్ సూపర్డెంట్‌కు వినతి



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 14. అర్హులైన ప్రతి గీత కార్మికుడికి గీత కార్మిక లైసెన్స్ ఇవ్వాలని జై గౌడ ఉద్యమం ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ రవీందర్ రాజుకు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ మాట్లాడుతూ గీతా కార్మిక వృత్తిని నమ్ముకొని చాలా పేద కుటుంబాలు జీవనాధారాన్ని కొనసాగిస్తున్నాయన్నారు. చాలామంది గౌడ కులస్తులకు గీతా కార్మిక లైసెన్సులు లేవని కావున అర్హులైన వారిని గుర్తించి గీతా కార్మికుల లైసెన్సులు జారీ చేయాలని ఎక్సైజ్ సూపర్డెంట్ రవీందర్ రాజుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్ నాయకులు మొగుళ్ళ రామా గౌడ్, ఇందూరి సిద్ధ గౌడ్, సుక్క రవి గౌడ్ ,సుక్క నవీన్ గౌడ్, తాటిపాముల ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్‌కు సన్మానం

– జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్



కామారెడ్డిజిల్లా దోమకొండ, 14 మార్చి (ప్రజాజ్యోతి) ఇటీవలే రాష్ట్ర ఉర్దూ ఆకాడమీ చైర్మన్ గా తాహెర్ బిన్ నియమితులైనారు. గురువారం హైదరాబాదులో దోమకొండ జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ తాహెర్ బిన్ ఉర్దూ అకాడమీ చైర్మన్ గా నియామకం అవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. తాహేర్ తో తనకు చిన్నప్పటినుండి సాన్నిహిత్యం ఉందని యూత్ కాంగ్రెస్ పార్టీ నుండి అంచలంచెలుగా ఎదిగి రాష్ట్రస్థాయి పదవిలో ఉండడం గర్వకారణం అన్నారు . ఈ సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ యూత్ అధ్యక్షులు ఇలియాస్, దోమకొండ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, నాయకులు పందిరి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ పబ్లిక్ స్కూల్

## ఒకటవ తరగతి ప్రవేశాలకు లక్కీడ్రా నిర్వహణ



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 14. కామారెడ్డి జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సమక్షంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ 1వ తరగతి ప్రవేశాలకు సంబంధిచిన లక్కీ డ్రా నిర్వహించారు. ముగ్గురు బాలికలను పాల్య నందిని, కేతావత్ అశ్విని, . బాణావత్ సహస్ర, ఇద్దరు బాలురులను ఎంపిక చేపట్టారు. కారంతోడ్ వరుణ్, దేవసోత్ రుత్విక్ లను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ గిరిజన అభివృద్ధి అధికారి జి. రజిత , అధికారులు, ఇద్దరు ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి, లక్ష్మీనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌ను కలిసిన

### బీఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి గాలి అనిల్ కుమార్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 14. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ అధికార ప్రతినిధి గైన శ్రీనివాస్ గౌడ్, నల్లవెల్లి అశోక్, మధుసూదన్ రావు, మామిండ్ల అంజయ్య, పొన్నాల లక్ష్మారెడ్డి, గెరిగంటి లక్ష్మినారాయణ, కుంభాల రవి, హఫీజ్ బెగ్, చిన్న నర్సింగ్ రావు, మాసుల లక్ష్మీనారాయణ, బొంబోతుల రాజా గౌడ్, భాను, ఆముదాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు విత్తనాలు పురుగు మందులు విక్రయించే డీలర్లకు వ్యవసాయ పై అవగాహన ఉండాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 14. ఎరువులు,విత్తనాలు,, పురుగుల మందులు విక్రయించే డీలర్లకు వ్యవసాయ రంగంపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే రైతులకు నాణ్యమైన మేలురకం వాటిని అందించవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆరుగాలం కష్టించి పనిచేసే రైతుల పట్ల నిజాయితిగా ఉండాలని, వారిని మోసం చేయవద్దని హితవు పలికారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరములో ఎల్లారెడ్డి, బిచ్కుంద, బాన్సువాడ డివిజన్లకు చెందిన విత్తన, పురుగులమందులు, ఎరువుల విక్రయించే ఇన్ ఫుట్ డీలర్లకు ఏర్పాటు చేసిన వ్యవసాయ విస్తరణ సేవ (దేసి) డిప్లొమా కోర్సు శిక్షణా తరగతులను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఒక్కో బ్యాచ్ లో 40 మంది డీలర్ల చొప్పునఉంటారని, వారికీ 48 వారాల పాటు రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పురుగుల మందులు విక్రయించుటపై డీలర్లకు శిక్షణా తరగతులు నిర్వహించ నున్నామన్నారు. ఒక్కో బ్యాచ్ లో 40 మంది డీలర్ల చొప్పునఉంటారని, వారికీ 48 వారాల పాటు రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పురుగుల మందులు విక్రయించుటపై డీలర్లకు శిక్షణా తరగతులు నిర్వహించ నున్నామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల పంట పొలాలకను గుణంగా ఎరువులు,విత్తనాలు,, పురుగుల మందులు అందించాలని, లాభాపేక్షతో అనవసరంగా సారవంతమైన భూములకు వాటిని అందించి పాడుచేయవద్దని కోరారు. ఆధారిత ప్రాంతమైన మన జిల్లాలో రైతులకు వ్యవసాయం లాభసాటి కల్పించుటకు గాను శాస్త్ర, సాంకేతిక పద్ధతులు, అవలంబించుట,మెళకువలు పాటించుటపై అవగాహన కలిగించాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మేనేజ్ సంస్థ ప్రతినిధి సుధారాణి, జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, తరగతులు ఫెసిలిటేటర్లు నరసింహా చారి, రామచంద్ర రెడ్డి, వ్యవసాయాధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



పిట్లం మార్చ్ 14 ప్రజా జ్యోతి పిట్లం మండలం కేంద్రంలో పిఆర్ టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, ఉపాధ్యాయులు శ్రీమతి శ్రీ సుజాత గణేష్ రావు కులకర్ణి గారి ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఉద్యోగ విరమణకు చాలా ప్రాముఖ్యత ఉందని.గత ప్రభుత్వం ఉద్యోగుల వయో పరిమితి పెంచడంతో గడిచిన మూడు సంవత్సరాల నుండి ఒక్క ఉద్యోగ విరమణ కూడా జరగలేదని.ఇదే మొదటి ఉద్యోగ విరమణ కావడం విశేషం అని అన్నారు.సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా ముఖ్యమైనదని, విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించి వారికి బంగారు భవిష్యత్ ను ఇవ్వడమేగాక.భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది వివిధ రంగాల్లో ఎంతో మంది మేధావులను తయారుచేసి దేశానికి అందించేది కూడాఉపాధ్యాయు లేనని అన్నార గణేష్ కులకర్ణి ఎంతో మంది విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించి సమాజానికి వారు చేసిన సేవలను అభినందించారు.ఉద్యోగ విరమణ తర్వాత కూడా వారు ఈ సమాజానికి తన సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది వివిధ రంగాల్లో ఎంతో మంది మేధావులను తయారుచేసి దేశానికి అందించేది కూడాఉపాధ్యాయు లేనని అన్నార గణేష్ కులకర్ణి ఎంతో మంది విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించి సమాజానికి వారు చేసిన సేవలను అభినందించారు.ఉద్యోగ విరమణ తర్వాత కూడా వారు ఈ సమాజానికి తన సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

## వరి రైతులను వెంటాడుతున్న మొగి పురుగు..!

– వేలల ఎకరాల్లో పంటలకు నష్టం
– ఎన్ని మందులు పిచికారీ చేసిన కానరాని ఫలితం
– క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నా అధికారులు ఫలితం లేదంటున్న రైతులు
– ఉద్రిక్తంగా వ్యాపిస్తున్న మొగ్గి – ఆందోళన చెందుతున్న అన్నదాతలు



ఎల్లారెడ్డి మార్చి – 14 ( ప్రజా జ్యోతి) యాసంగి వరిలో మొగి పురుగు ఉధృతంగా వ్యాపిస్తున్నది. ముఖ్యంగా డిసెంబర్‌లో నాట్లు వేసిన పొలాలపై ప్రభావం చూపుతున్నది మరో పక్క జింక్ లోపం, సల్ఫైడ్ దుష్ప్రభావం కూడా కనిపిస్తున్నది. ఫలితంగా పొలాలను వదిలేసే పరిస్థితి వస్తున్నది. గత యాసంగి, వానకాలం సీజన్లలోనూ ఇలానే ప్రభావం పడి దిగుబడులు తగ్గగా.. ఈ సారి అలాంటి పరిస్థితే కనిపిస్తున్నదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే అప్రమత్తమైన వ్యవసాయ శాఖ అధికారులు, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అన్నదాతలను అప్రమత్తం చేస్తు అవగాహన కల్పిస్తున్నారు.ఫిబ్రవరి మొదటి వారం వరకు వరి నాట్లు వేశారు.ప్రస్తుతం చాలా చోట్లకు వరికి మొగి పురుగు సోకుతుండడంతో రైతులకు కలవరపెడుతోంది.మండలంలోని అడవిలింగల్, హాజీపూర్ తండా, తిమ్మాపూర్, గండిమాసానిపేట్, లాక్ష్మపూర్, తిమ్మారెడ్డి, అన్నసాగర్, వెల్లుట్ల, రుద్రారం, జంగమైయిపల్లి తదితర గ్రామాలలో మొగి పురుగు బెడద తీవ్రంగా ఉందని పలువురు రైతులు చెబుతున్నారు.

**నివారణ చర్యలు**

ప్రస్తుతం చాలాచోట్ల వరి పొలాలు పిచికారీ చేశారు.మరికొన్ని పిచికారీ దశలో ఉన్నాయి. ఈ సమయంలో మొగి పురుగు ఉధృతిని నివారించేందుకు . ఈ దశలో ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 10 కిలోలు లేదంటే కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జీ గుళికలు 8 కిలోలు, లేదంటే క్లోరాన్ట్రోనిలిప్రోలు 4జీ గుళికలు 4 కిలోలు 20 నుంచి 25 కిలోల ఇసుకలో కలిపి బురద పదనులో వేసుకోవాలి. మొగి పురుగు నివారణకు సిఫారసు చేయబడని ఏ ఇతర 10జీ లేదా సేంద్రియ గుళికలు (గంట గోలీలు) యూరియాతో కలిపి వేయడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని రైతులు గమనించాలని అధికారులు చెబుతున్నారు. ఒక వేళ వరి పంట చిరుపొట్ట దశలో రెక్కల పురుగు ఉధృతిని గమనిస్తే కార్టాప్ హైడ్రోక్లోరైడ్, 50 శాతం ఎస్పీ 2 గ్రాములు, (ఎకరాకు 400 మిల్లీ లీటర్లు ) లేదంటే క్లోరాన్ట్రోనిలిప్రోలు 0.3 మిల్లీ గ్రాములు (ఎకరాకు 60 మిల్లీ లీటర్లు) లేదంటే ఐసోసైక్లోసిరం 0.6 మిల్లీ లీటర్లు (ఎకరాకు 120 మిల్లీ లీటర్లు) ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

**జింక్ లోపం ఉంటే..**

జింకు ధాతులోపంతో పొలాలు పాలిపోతున్నట్లు గుర్తించిన అధికారులు, నివారణ చర్యలను వివరిస్తున్నారు. ప్రతి యాసంగి సీజన్‌లో రైతులు ఆఖరి దమ్ములో ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ వేసుకోవాలని సూచిస్తున్నారు. ప్రత్యామ్నాయంగా 10 కిలోల జింక్ సల్ఫేట్‌ను 200–250 కిలోల మాగిన పశువుల పేడ లేదంటే వర్మీ కంపోస్టు కలిపి 20 నుంచి 30 రోజుల పాటు గోనె సంచిలో ఉంచి మగ్గిన తర్వాత చివరి దుక్కిలో వేయాలని చెబుతున్నారు. పైరుపై జింక్ లోపం కనిపిస్తే లీటరు నీటికి 2 గ్రాముల జింకు సల్ఫేట్‌ను కలిపి 5 రోజుల వ్యవధిలో రెండు మూడు సార్లు పిచికారీ చేసుకోవాలని, జింక్ సల్ఫేట్ ద్రావణంలో పురుగులు, తెగుళ్ల నివారణ మందులు కలుపవద్దని, చౌడు నేలల్లో పిచికారీ తప్పని సరిగా చేసుకోవాలని సూచిస్తున్నారు.

**వాతావరణంలో మార్పులతోనే**

ప్రస్తుతం వాతావరణంలోని చలి మామూలుగానే ఉన్నప్పటికీ మొగి పురుగు బెడద వచ్చినట్లు పలువురు వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.ఈ పురుగు కాండన్నీ తొలచడంతో పంట ఎదుగుదల లేకుండా అవకాశం ఉంటుంది. సాధారణంగా వరి గొలుసు కట్టే సమయంలో మొగి పరుగు సోకడాన్ని చాలా సీజన్లో చూసిన ఇప్పుడు నారికి ఇది ఆశించడం జిల్లాలో మొదటిసారి అని పలువురు రైతులు చెబుతున్నారు.

**నారు వేసిన పక్షం నుంచే**

యాసంగి నాట్లు మొదలై నెల రోజులు దాటింది. నాట్లు వేసిన 15 రోజులకే మొగి పురుగు పంటను ఆశిస్తుంది తెగులు చాయలు కనబడగానే రైతులు అప్రమత్తమవుతున్నారు. రసాయన పురుగుమందులు పిచకారీ చేస్తున్నారు. ఎకరాకు రూ.2000 నుంచి రూ.4000 వరకు ఖర్చు చేస్తున్నారు అయినా తెగులు మోగి నియంత్రణలోకి రావడంలేదని కొంతమంది రైతులు ఆందోళన చెందుతున్నారు.

**ఏ మందు చెబితే అది పిచికారీ**

జిల్లాలోని అన్ని మండలాల్లో మొగి పురుగు బెడద ఉంది. కొన్ని మండలాలలో వ్యవసాయ శాఖ అధికారులు పంటలను పరిశీలించడం లేదని సమాచారం. రైతులకు సూచనలు ఇవ్వడం లేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో రైతులు రసాయన మందుల దుకాణాలకు వెళ్లి వారు ఏది చెబితే అదే కొని తెచ్చి పిచికారీ చేస్తున్నారు. కొన్ని కొన్ని ఫెర్టిలైజర్ షాపులలో పంటల రోగాలపై అవగాహన లేని మందులు ఇస్తున్నట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో పురుగుమందుల దుకాణాల యజమానులకే లబ్ధి కలుగుతుందని రైతులు పేర్కొంటున్నారు. మొగి ఉద్రిక్తం మాత్రం తగ్గడం లేదని చెబుతున్నారు.

## నేటి నుండే పాఠశాలలకు ఒంటి పూట బడులు ఎంఈఓ



బాన్సువాడ: ప్రజా జ్యోతి: మార్చ్ 14 వేసవికాలం ఎండ తీవ్రత దృష్ట్యా నేటి నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలకు ఒంటి పూట బడులను ప్రకటించిందని ఎంఈఓ నాగేశ్వరరావు తెలిపారు. పాఠశాలలు ఉదయం 7:45 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పని చేస్తాయన్నారు. అలాగే పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పని చేస్తాయన్నారు. ఎవరైనా ప్రైవేట్ పాఠశాలలు ఓంటీ పూట బడులు నిర్వహించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రవేట్ పాఠశాలలు ఒంటి పూట బడులు నిర్వహించకుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎంఈఓ నాగేశ్వరరావు తెలిపారు.

## పట్టుబడిన 10 ట్రాక్టర్ల ఇసుకకు వేలం



బిచ్కుంద మార్చ్ 14 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని మంజీరా పరివాహక గ్రామాలైన షెట్లూర్, పుల్కల్, హస్గుల్, ఖత్గవ్ గ్రామాల నుండి అనుమతులు లేకుండా తరలిస్తున్న పది ఇసుక ట్రాక్టర్లను తేదీ 11-3- 2024 సోమవారం రోజున బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి ట్రాక్టర్లను పట్టుకొని బిచ్కుంద పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. కాగా పట్టుబడిన 10 ట్రాక్టర్లకు 15-3-2024 శుక్రవారం నాడు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు బిచ్కుంద ఎమ్మార్వో యు.సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు ఇట్టి వేలంలో పాల్గొనదలచిన వారు శుక్రవారం ఉదయం 11:30 గంటలకు పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి వేలంలో పాల్గొనండి

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు



* కౌడిపల్లి జెడ్పిహెచ్ఎస్ లో ఘనంగా వార్షికోత్సవం వేడుకలు
* నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి14.** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మీరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మిరెడ్డి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువులతోనే ఉన్నతమైన స్థానాలు పొంద వచ్చు అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి తాము ఎంచు కున్న రంగాల్లో రాణించాలని సూచించారు పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు సమీపిస్తుండడంతో శ్రద్ధగా చదివి అత్యుత్తమైన జీపీఏను సాధించాలని 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు. అంతకుముందు విద్యార్థులు వారి అనుభవాలను వివరించారు .విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అలాగే పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కలర్ కోడ్ దుస్తులతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాలేరు మంజుల శివాంజనేయులు, మాజీ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ జగన్, వైస్ చైర్మన్ మ్రరి వీణ శ్రీనివాస్ ,ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీ ఓ కళిముల్లా ,మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సారా రామ గౌడ్, యువ నాయకులు నవీన్ కుమార్, సందీప్ అధ్యాపక బృందం శేషగిరిరావు, పద్మజ ,భవిత లింగప్ప ,షేక్ బబ్బు, నాగజ్యోతి, రమేష్, శ్వేత రేణుక, కనకరాజు, శంకర్, రీత అర్చన, గంగాధర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవ తరగతి వీడ్కోలు సమావేశం




**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల బొడ్మట్ పల్లి లో గురువారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది.పదవ విద్యార్థులు చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలు మరియు నృత్య ప్రదర్శనలతో , ఆటపాటలతో పాఠశాలలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో ఆనందంగా పాల్గొన్నారు.పదవ తరగతి చదువు భవిష్యత్ కి పునాదిలాంటిది అని,మరింత చదువుకొని మంచి మార్కులతో పాస్ అయ్యి భవిష్యత్ లో మంచి స్థాయిలో రాణించాలని అంతే కాకుండా శుక్రవారం రోజున రెండు గంటలపాటు పదవ తరగతి పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత అన్నారు.అనంతరం పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్ష హల్ టికెట్స్ పంపిణీ చేయడం అలాగే ఈ నెల 8న మహిళా దినోత్సవ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులకు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పిచ్చయ్య,రాజేశ్వర్ ,శివ శంకర్,ఇందిర,అర్చన,రాణి,రాధిక పాల్గొన్నారు.

## 10 వ తరగతి విద్యార్థులకు ఫ్యాడ్లు,పెన్నులు పంపిణీ



**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండలంలోని రత్నాపూర్ గ్రామంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ఫ్యాడ్లు, పెన్నులు, స్కేలు, పంపిణీ చేసిన శివంపేట్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్నే శ్రీనివాస్ ముదిరాజ్,ఎన్ ఎస్ యు ఐ శివంపేట్ మండల అధ్యక్షులు నర్ర ప్రశాంత్ ముదిరాజ్,ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ విద్యార్థులు బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు, మహేష్, నరేష్, రాజు,మల్లేష్,కుమార్, అనిల్,ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ బీజేపీ నూతన పట్టణ కార్యవర్గం



**జహీరాబాద్, మార్చ్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా నియోజక వర్గం బిజెపి అధ్యక్షురాలు గోదావరి, అంజిరెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా కార్యదర్శి అరుణ కౌలస్ ల అధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు మఠం విశ్వనాథ్ సమక్షంలో నూతన కార్యవర్గం ఏర్పాటు చెయ్యడం జరిగింది. పట్టణ అధ్యక్షులుగా మఠం విశ్వనాథ్ స్వామి ,ఉపాధ్యక్షులుగా అప్పం శ్రవణ్, కుమార్, కృష్ణ కాంత్, నీలేష్, అర్చన సరడా లు ప్రధాన కార్య దర్శులుగా పాలింకర్ సంతోష్,బొగ్గుల సంతోష్, సహాయ కార్యదర్శు లుగా శివ పూజ శ్రీకాంత్, దుర్గేష్, ఈప్తి చంద్రశేఖర్, సుభాష్ మున్నూర్ కోశాధి కారిగా ఎం చంద్రశేఖర్, అధికార ప్రతినిధి, వీరేష్ మడపతిలు ఎన్నికైనట్లు తెలిపారు.

## ఎవరికైతే కరెంట్ బిల్లు జీరో రాలేదో వారు దరఖాస్తులు చేసుకోవాలి



**జహీరాబాద్, మార్చ్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** ప్రజాపాలన దరఖాస్తులో భాగంగా ఎవరికైతే కరెంట్ బిల్లు జీరో రాలేదో వారు దరఖాస్తులు చేసుకోవాలి అని జహీరాబాద్ ఎంపిడిఓ మహేందర్ రెడ్డి తెలిపారు. గురువారం ఎంపీడిఓ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ ఎంపిడిఓ కార్యాలయం లో కౌంటర్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అర్హులైన వారు ప్రజాపాలన రశీదు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కరెంట్ బిల్, పోన్ నెంబర్, జిరాక్స్ లు ఎంపిడిఓ కార్యాలయంలో ఇవ్వగలరు అన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరణ

**చేర్యాల ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా చేర్యాల మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న టి. రమేష్ ను సస్పెండ్ చేయగా ఆ స్థానంలో సిడిఎం ఏ హైదరాబాద్ ఉత్తర్వుల మేరకు చేర్యాల మున్సిపాలిటీలో మేనేజర్ గా పని చేస్తున్న జె ప్రభాకర్ కి పదవి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు మంజూరు చేశారు.



# ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు నిర్వహించాలి



**జహీరాబాద్, మార్చ్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** టిఎస్ యుటి ఎఫ్ సంగారెడ్డి జిల్లా నాయకత్వం గురువారం జహీరాబాద్ ప్రాంతంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల రంజోల్, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల అల్గోల్, మైనారిటీ రెసిడెన్షియల్ (బాలికల) పాఠశాల, కళాశాల బుచనల్లి లను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, జిల్లా కార్యదర్శి ఎం.శామయ్య మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు షెడ్యూల్ ప్రకటించి వెంటనే నిర్వహించాలని, హెల్త్ కార్డ్స్ జారీ చేసి ఉచిత వైద్యం అందించాలని, రాబోయే తెలంగాణ పి ఆర్ సీ లో అదనపు ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని, పని ఒత్తిడి తగ్గించాలని, జీవో.317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయు లకు సొంత జిల్లాలకు పంపించి న్యాయం చేయాలని తదితర డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జహీరాబాద్ మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్.విట్టల్, మండల కార్యదర్శి శ్యాం సుందర్, ఝరాసంగం మండల సీనియర్ నాయకులు వెంకట్రావు పాల్గొన్నారు.

# సామూహిక నాగదేవత విగ్రహా ప్రతిష్టాపనలో ప్రాముఖ్యులు

* పూర్తయిన నాగ ప్రతిష్ట కార్యక్రమం

**జహీరాబాద్, మార్చ్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలో నూతనంగా నిర్మించిన నాగదేవత ఆలయంలో 1,008 సామూహిక నాగదేవత విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవాల భాగంగా అష్టోత్తర సహస్ర నాగదేవత, మానసా దేవి సమేత మహాకాళి, మహాలక్ష్మి మహా సరస్వతి, శివనాగసర్ప విగ్రహాల ప్రతిష్ఠ చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం మనసా దేవి విగ్రహా ప్రతిష్టాపన నిర్వహించారు. నాగ ప్రతిష్ట చివరి రోజు కావడంతో యజ్ఞంలో అధిక సంఖ్యలో దంపతుల పాల్గొన్నారు. బర్దీపూర్ ఆశ్రమ పీఠాధి పతులు అవదూతగిరి మహరాజ్, సిద్దేశ్వర స్వామి, సుదర్శన స్వామి, ఆధ్వర్యంలో పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి, యాదవ్, అల్లాడి వీరేశం, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కర్, జైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్వల రెడ్డి, గిరిధర్ రెడ్డి నాతో పాటు, ప్రవీణ్ పాటిల్ తో పాటు వివిధ ఆశ్రమాల పీఠాధిపతులు పాల్గొన్నారు.

# బీజేవైఎం మండల అధ్యక్షులుగా ఎన్నికైన సుఖేందర్ రెడ్డి



**రాయపోల్ మార్చి 14 (ప్రజా జ్యోతి).** భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) రాయపోల్ మండల అధ్యక్షుడిగా రాయపోల్ మండల కేంద్రానికి చెందిన భాగన్నగారి సుఖేందర్ రెడ్డి ని నియమించినట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రాజా గారి రాజ గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా గురువారం నియామక పత్రాన్ని అందజేశారు.నూతనంగా నియమితులైన సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతలను అప్పగించిన అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని, ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేసి మండలంలో భారతీయ జనతా పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన బిజెపి మండల కమిటీ, నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి, గజ్వేల్ రామచంద్రం, రాజ గౌడ్, నీల చంద్రం, తిరుపతి రెడ్డి, కృష్ణ గౌడ్, తూర్పు లక్ష్మణ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మూడు రంగుల జెండా పార్టీ

# మూడు చక్రాల ఆటో కార్మికుల జీవితాల్లో చీకటి నింపింది

* సిద్దిపేట ఆటో క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు పాల సాయిరాం



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** మూడు రంగుల జెండా పార్టీ మూడు చక్రాల ఆటో కార్మికుల జీవితాల్లో చీకటి నింపిందని సిద్దిపేట ఆటో క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు పాల సాయిరాం మండిపడ్డారు.. ఆటో కార్మికులకు ప్రత్యమాయ చూపకుండా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం వల్ల ఆటో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారన్నారు. బతుకు మీద భారంతో ఎంతోమంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సిద్దిపేట ఆటో క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆటో కార్మికులతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం వల్ల సుమారు 50లక్షల ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని ఆటో కార్మికుల జీవితాలపై కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. ఆటో కార్మికుల జీవితాలు చిగురించాలంటే ప్రభుత్వం వారికి జీవన భృతి నెలకు 10000 రూపాయలు చెల్లించాలన్నారు. ఆటో లేని సమాజాన్ని ఊహించలేమని, ఆటో కార్మికుల సామాజిక , ఆర్థిక భద్రతను పరిగణించాలన్నారు. ఆటో నడిస్తెనే వారి జీవన చక్రం నడుస్తుందని, కావున ప్రభుత్వం వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి ఆటో కార్మికులకు న్యాయం చేయకపోతే కార్మికులందరినీ ఏకం చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో నారాయణరావుపేట మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్, అర్బన్ మండల అధ్యక్షులు రామరాజు, పట్టణ ఇంచార్జ్ లు ఉమర్,తిరుపతి, బాలకిషన్, శ్రీనివాస్, కరీం పాషా, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలు, తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



**జగదేవపూర్, మార్చి 14(ప్రజాజ్యోతి):** వెసవిని దృష్టిలో ఉంచుకొని అధికారులు విద్యుత్ కోతలు, తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ బాలేశం గౌడ్, జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం జగదేవపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బాలేశం గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ట్రాన్స్ కో, ఆర్ డబ్ల్యూఎస్, ట్రాన్స్ కో, పశు వైద్య, విద్యాశాఖ అధికారులు వారి నివేదికలను చదివి వినిపించారు. ఇటిక్యాల, కొత్తపేట గ్రామాలలో తాగునీటి సమస్య ఉందని ఇటిక్యాల ఎంపీటీసీ సభ దృష్టికి తీసుకువచ్చారు.సందర్భంగా ఎంపీపీ బాలేశం గౌడ్, జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి లు మాట్లాడుతూ.. గ్రామాలలో సర్పంచ్ ల పదవి కాలం ముగిసినందున పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని సూచించారు. మిషన్ భగీరథ త్రాగు నీరు రాని పక్షంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ తాగునీటిని వృధా చేయకుండా కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, తహసిల్దార్ కృష్ణమోహన్, ఎంపీడీవో శ్రీనివాస్ వర్మ, ఎంపీటీసీలు కిరణ్ గౌడ్, మహేందర్ రెడ్డి, మహేష్ యాదవ్, కవితా రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ తిరుమలరెడ్డి, ట్రాన్స్ కో ఏఈ శివ శంకర్, ఎంఈఓ ఉదయభాస్కర్ రెడ్డి, పి ఆర్ ఏఈ దేవయ్య ఉన్నారు.

## సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిది

* నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి
* కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా



**శివంపేట ప్రజాజ్యోతి:** ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా అన్నారు,గురువారం నర్సాపూర్ కాంగ్రెస్ కార్యాలయంలోముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజి రెడ్డి,సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా కృషితో సాంక్షన్ అయిన ఎల్ఓసిని శివంపేటకు చెందిన పెద్దగోని నాగేందర్ ( నాగేష్) అందజేశారు, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నందున ఒక లక్ష రూపాయల ఎల్ఓసిని నర్సాపూర్ క్యాంపు కార్యాలయంలో నవీన్ గుప్తా తో కలిసి అందజేసిన ఆవుల రాజిరెడ్డి,ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎంపీపీ నరేందర్ రెడ్డి,వరాల గణేష్,వంజరి నాగభూషణం,ప్రభు లింగం గౌడ్,సోను, శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి లో ఘనంగా నీలం మధు జన్మదిన వేడుకలు

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి14.** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎన్ ఎమ్ ఆర్ వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన కౌడిపల్లి లో ముదిరాజ్ సంఘం నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో నీలం మధు భారీ ప్లెక్సీని ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాం శేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ ఎం ఆర్ వ్యవస్థాపకులు నీలం మధు ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాలలో నిలిచిన గొప్ప ప్రజా నాయకుడని కొనియాడారు ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే నీలం మధు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని అన్నారు. అలాగే బీసీ బిడ్డగా ప్రజల మన్నను పొందిన నీలం మదుకు కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి టికెట్ ఇవ్వాలని అన్నారు జిల్లా వ్యాప్తంగా అభిమానులు కలిగి ఉన్న నీలం మధు ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లేశం, తాటి ఆంజనేయులు, నర్సింలు, కొట్టాల మాజీ సర్పంచ్ నరహరి, సందీప్ కుమార్, పామ్ ప్రసాద్, పెరుమండ్ల కాడి రామకృష్ణ,, నాయిని కృష్ణ గౌడ్, పామ్ లక్ష్మీనారాయణ, ఫామ్ రాజశేఖర్ , పామ్ మల్లేశం, ప్రశాంత్,లచ్చపతి భారీగా తరలివచ్చిన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా రేణుక



**శివంపేట ప్రజాజ్యోతి:** రాష్ట్ర ఉత్తమం అంగన్వాడీ టీచరుగా మెదక్ జిల్లా నుండి రేణుక ఎంపిక అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం రవీంద్రభారతిలో రాష్ట్ర ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా ఎన్నికైన వారికి పురస్కారాలు అందజేశారు.మెదక్ జిల్లా నుండి శివంపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ రేణుక,రాష్ట్ర ఉత్తమ అంగన్వాడిగా మంత్రి సీతక్క చేతుల మీదుగా పునస్కారం అందుకున్నారు.వారి వెంట డి డబ్ల్యూ ఓ బ్రహ్మజీ,సి డి ఓ హిమా భార్గవి,సంతోష,ఉన్నారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యేలు మదన్ రెడ్డి, రఘునందన్ రావు

**శివంపేట,ప్రజాజ్యోతి:** శివ్వంపేట మండలంకు చెందిన V6 రిపోర్టర్ నటరాజ్ గౌడ్ మేనల్లుడు జానకిరామ్ గౌడ్,మనీషా వివాహం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసరలో కేబీఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకల్లో దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు.నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సువాసిని రెడ్డి.నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్.మన్సూర్,రమణ గౌడ్, వెంకట్రాంరెడ్డి,శివంపేట మేజర్ పంచాయితీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్.ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోచ గౌడ్.నాయకులు రామాగౌడ్ కొండల్,పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.



# పేదింటి ఆడ బిడ్డలకు అండ

- బీద కుటుంబాలకు పుస్తే మెట్టెల బహుకరణ
- పేద కుటుంబాల పెళ్లిళ్లకు నిరంతరం కృషి చేస్తా
- ఎల్ఐసి ఏజెంట్ మూల సత్యనారాయణ రెడ్డి



**పరిగి, మార్చి 14 : (ప్రజా జ్యోతి)** పేదింటి ఆడ బిడ్డల– పేద కుటుంబాల పెళ్లిళ్లకు తన వంతు సహాయంగా పుస్తే మెట్టెలు నిరంతరం అందజేస్తామని వికారాబాద్ జిల్లా పరిగి మండలం రాఘవ పూర్ గ్రామానికీ చెందిన ఎల్ఐసి ఏజెంట్ మూల సత్యనారాయణ రెడ్డి, అరుణ దంపతులు తెలిపారు. దోమ మండలం ఊట్పల్లి గ్రామం పేద కుటుంబానికి చెందిన ఓ ఆడ బిడ్డ వివాహానికి పుస్తె మెట్టలను వారి దంపతులు బహుకరించారు. ఈనెల 15న జరిగే ఈ వివాహానికి ఆమె మేనమామ రాఘవపూర్ కు చెందిన తాండ్ర నరసింహులు దంపతులకు వస్తువులను అందజేశారు. ఈ సంద్భంగా సత్యనారాయణ రెడ్డి దంపతులు పేద కుటుంబాల పెళ్లిళ్లకు మా వంతు సహాయం అందించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు.

# విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దేది పాఠశాలే

- తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఘనంగా యానివర్సల్ డే
- ఆకట్టుకున్న విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు
- ఐనెల్లి మాజీ సర్పంచ్ స్వప్న జ్యోతి – పాఠశాల ప్రిన్సిపల్ వై ప్రకాష్ గౌడ్






**తాండూర్ మార్చ్ 14 ప్రజా జ్యోతి :–** తాండూరు మండలం జినుగుర్తి గ్రామ సమీపంలో కొనసాగుతున్న తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలలో గురువారం రోజు పాఠశాల యానివర్సల్ డే ను పాఠశాల ప్రిన్సిపల్ వై ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అయినెల్లి మాజీ సర్పంచ్ స్వప్న జ్యోతి, సీనియర్ న్యాయవాది చంద్రశేఖర్ రెడ్డిలు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఎంతోమంది పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసించడం జరుగుతుందన్నారు. చదువుతోపాటు కళా నైపుణ్యంలో రాణించడం కోసం ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. ఓ వైపు ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యలో సైతం రాణించడం అభినందనీయమన్నారు. గ తేడాది మాదిరిగానే 10 పరీక్ష ఫలితాలలో టాపర్లుగా నిలవాలన్నదే మా దేయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ నర్సింలు, వ్యయమ ఉపాధ్యాయుడు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి



**తాండూర్ మార్చి 14 ప్రజా జ్యోతి:–** అంత్యక్రియలు ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఓ బాబిలోకి దిగిన వ్యక్తి ప్రమాదవశత్తు బావిలో పడి మృతి చెందినట్లు కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు. బంధువులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాండూరు మండలం మిట్ట బాచుపల్లి గ్రామానికి చెందిన మంగలి పండరి (56)ల వ్యక్తి అదే గ్రామానికి చెందిన నిడిగుండే ఈశ్వరమ్మ అంత్యక్రియలలో పాల్గొని గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలోకి దిగి స్నానం చేసుకునేందుకు వెళ్లినట్లు చెప్పారు. రాత్రి గడిచిన ఇంటికి రాకపోవడంతో మరిసిటి రోజు వెతకడంతో అటుగా వెళుతున్న గ్రామస్తులకు బావి వద్ద దుస్తులు కనిపించడంతో ఇట్టి విషయంపై కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. భర్త మృతి పట్ల ఎలాంటి అనుమానం లేదని మృతుడి భార్య మంగలి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విట్టల్ రెడ్డి చెప్పారు.

# సోనాలికా విస్తరణ ప్రణాళికను పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఆవిష్కరణ



**శేరిలింగంపల్లి,మార్చి14 (ప్రజాజ్యోతి):** భారతదేశపు నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ పంజాబ్ రాష్ట్రంలోని ప్రముఖ ఓఈఎంలలో ఒకటిగా ఉంది.ఇప్పటికే హెషియార్పూర్ పట్టణాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాక్టర్ తయారీ కేంద్రంతో ప్రపంచ పటంలో ఉంచింది.రాష్ట్రంలో రెండు కొత్త ప్లాంట్లకు శంకుస్థాపన చేయడానికి కంపెనీ ఉత్సాహంగా ఉంది,దీనికి భూమిపూజ కార్యక్రమంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ పాల్గొన్నారు.గత ఏడాది చివర్లో ప్రకటించిన కొత్త రౌండ్ పెట్టుబడులకు అనుగుణంగా,సోనాలికా కొత్త ట్రాక్టర్ అసెంబ్లింగ్ ప్లాంట్ ఏర్పాటుకు రూ .1000 కోట్లు, అదనంగా కొత్త హై ప్రెజర్ ఫౌండ్రీ ఏర్పాటుకు రూ .300 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ముఖ్యమంత్రి మాన్ హెషియార్ పూర్ లో సోనాలికా గ్రూప్ యొక్క దార్శనిక విస్తరణ ప్రణాళికను ఆవిష్కరించారు,ఇది రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రంలో ఒక ముఖ్యమైన మైలురాయి. ఈ అత్యాధునిక ట్రాక్టర్ అసెంబ్లింగ్ సదుపాయం సోనాలికా గ్రూప్ ఎగుమతి కట్టుబాట్ల కోసం ప్రత్యేకంగా అంకితం చేయబడింది పూర్తిగా అందుబాటులోకి వచ్చిన తర్వాత కంపెనీ వార్షిక సామర్థ్యాన్ని అదనంగా 1 లక్ష ట్రాక్టర్లు పెంచుతాయి.అదనంగా, కొత్త అత్యాధునిక సదుపాయం డిఆర్ఎఎస్ – హై–ప్రెజర్ ఫౌండ్రీ ప్లాంట్ – సిద్ధంగా ఉంటే ఉత్తర భారతదేశంలో అతిపెద్ద కాస్టింగ్ ప్లాంట్ అవుతుంది.జపాన్ కు చెందిన అనుభవజ్ఞులైన ఇంజనీర్లు ఈ కొత్త సదుపాయాన్ని రూపొందించారు.సోనాలికా ట్రాక్టర్స్ వైస్ చైర్మన్ డాక్టర్ అమృత్ సాగర్ మిట్టల్ ఈ కార్యక్రమానికి హాజరైనందుకు సిఎం మాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రయివేటు రంగం,ప్రభుత్వం మధ్య సహకార ప్రయత్నాలు వ్యాపార వృద్ధికి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణాన్ని ప్రోత్సహిస్తున్నాయని అన్నారు.సోనాలికా ట్రాక్టర్స్ డెవలప్మెంట్ అండ్ కమర్షియల్ డైరెక్టర్ అక్షయ్ సంగ్వాన్ మాట్లాడుతూ, "కొత్త కాస్టింగ్ ప్లాంట్ సంవత్సరానికి లక్ష మెట్రిక్ టన్నులకు పైగా ద్రవీభవన సామర్థ్యాన్ని కలిగి ఉన్నందున మా హెవీ డ్యూటీ ట్రాక్టర్ శ్రేణి నాణ్యత విస్తరణ పరంగా పెద్ద ప్రోత్సాహాన్ని పొందుతుంది. అత్యాధునిక జర్మన్ తయారీ కుంకెల్ వాగ్నర్ హై ప్రెజర్ మౌల్డింగ్ లైన్ ను కలిగి ఉన్న డీఆర్ఏఎస్ ఫైన్ క్వాలిటీ కాస్టింగ్ ఉత్పత్తి ద్వారా ట్రాక్టర్ల నాణ్యతను పెంచడానికి సిద్ధంగా ఉంది.

# రాజీ మార్గమే రాజ మార్గం

- 16 న లోక్ ఆధాలత్ – పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్



**పరిగి, మార్చి 14 : (ప్రజా జ్యోతి)** కేసుల రాజీ కుదుర్చుకునేందుకు ఈ నెల16 న జిల్లాలోని కోర్టు లలో న్యాయ శాఖ ఆధ్వర్యంలో లో మెగా లోక్ అదాలత్ ఏర్పాటు చేస్తున్నారు. కక్షి దారులు ఎవరైనా తమ కేసుల రాజీ కొరకు వేచిచూస్తున్నట్లు అయితే మార్చి16 న న్యాయ వ్యవస్థ మెగా లోక్ ఆధాలత్ ద్వారా కల్గించినటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల16 వ తేదీన జిల్లాలోని అన్నీ కోర్ట్ లలో లోక్ ఆధాలత్ కార్యక్రమం ఏర్పాటు చేసి న్యాయ వ్యవస్థ అధికారుల ఆధ్వర్యంలో కేసులు రాజీ చేయడం జరుగుతుందని తెలిపినారు. పోలీస్ స్టేషన్ లలో కేసులు ఉన్నవారు రాజీ కావాలి అనుకుంటే తమ స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఎస్ఐ సంతోష్ కుమార్ ఈ సందర్భంగా సూచించారు. రాజీ మార్గమే రాజ మార్గమని, కేసులలో రాజీ అవ్వాలనుకున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ తెలిపినారు.

# మెగా లోక్ అధాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- ధారూర్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్




**ధారూర్ మార్చి 14 (ప్రజా జ్యోతి)** కేసుల రాజీ కుదుర్చుకునేందుకు ఈనెల 16న కోర్టులలో న్యాయశాఖ ఆధ్వర్యంలో మెగాలోక్ అధాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. కేసులు రాజీ కావాలను కునేవారు స్థానిక పోలీస్ స్టేషన్ ను సాంప్రదించాలని సూచించారు.రాజీ మార్గమే రాజ్య మార్గమని ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ అన్నారు.

# జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి మార్చి14(ప్రజా జ్యోతి):** జిల్లాలో ఇప్పటికే మంజురై వివిధ దశల్లో పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. గురువారం ఉదయం టెలి కాన్ఫరెన్సు ద్వారా జిల్లా లో జరిగే సి సి రోడ్ల నిర్మాణ పనులు ఫిజికల్ వర్క్ కంటిన్యూ చేస్తూ ఇప్పటికే పూర్తి అయిన వాటికీ ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ, సి సి రోడ్ల నిర్మాణ పనులలో అజాగ్రత వహించకుండా ఎ ఇ లు ,డి ఇ లు అదనంగా టైం తీసుకొని సి సి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మండలా ల వారిగా సి సి రోడ్ల నిర్మాణ పనుల పురోగతికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. టెలి కాన్ఫరెన్సు లో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు డి ఇ లు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బస్తీలోని ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తా

- పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు చంద్ర రెడ్డి

**కూకట్‌పల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి) :** కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలోని ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. బస్తి లోని రోడ్ నెం.3 బి బ్లాక్, , రోడ్ నెం. 6 సి బ్లాక్ లలో నూతన భూగర్భ డ్రైనేజీ పనుల కోసం సంబంధిత విభాగం అధికారులు పంపించిన పైపులను చంద్రారెడ్డి దగ్గరుండి ఆయా లైన్ లలో పక్కన పెట్టించారు. వెంటనే పనులను ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులకు, సిబ్బందికి తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బస్తీలోని ప్రతి సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాశ్వతంగా పరిష్కరింప జేస్తానని ఆయన తెలిపారు కార్యక్రమంలో బస్తి నేత కె.యాదగిరి తదితరులు పాల్గొన్నారు



# డాక్టర్స్ కాలనీ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం అందజేసిన గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి,మార్చ్14(ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని డాక్టర్స్ కాలనీ అభివృద్ధి కి లక్ష రూపాయల విరాళం అందజేసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.తనపై నమ్మకం ఉంచి కార్పొరేటర్ గా గెలిపించిన డివిజన్ ప్రజల ఋణం తీర్చుకుంటానని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల డాక్టర్స్ కాలనీ అభివృద్ధి పనుల కోసం గంగాధర్ రెడ్డి లక్ష రూపాయలు విరాళన్ని చెక్కు రూపేణా కాలనీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి కి అందజేశాడు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే డివిజన్ పరిధిలో చాలా అభివృద్ధి పనులు చేపట్టామని,ప్రభుత్వ పరంగా రావాల్సిన నిధులను రప్పించి పనులు పూర్తి చేశామని తెలిపారు.ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వ పరంగానే కాకుండా తనవంతు సాయంగా లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు.నా శక్తి వంచన లేకుండా ప్రజల అభిప్రాయం మేరకు సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తానని,ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని డివిజన్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బుచి రెడ్డి, సంయుక్త కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలి

- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి






**వికారాబాద్ ప్రతినిధి, మార్చి14(ప్రజా జ్యోతి):** ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచేందుకు అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి అన్ని మండలాల తహసిల్దార్లు,ఎం పి డి ఓ లు, ఎ పి ఓ లు , టి ఎ లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సు లో మాట్లాడుతూ గ్రామ పరిధిలో ఎన్ ఆర్ ఇ జి ఎస్ వ్యవస్త ను బలోపేతం చేస్తూ కూలీల సంఖ్య ను పెంచుతూ పనులు చేయి%శీ%చాలని, విదులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామా లలో జాబ్ కార్డు ఉన్న వారికీ పని కల్పిస్తూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. అనుకున్న అంచనా ప్రకారం కూలీల సంఖ్య ను పెంచుకోవాలన్నారు. క్లస్టర్ వారిగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఊరికి ఉపయోగపడే పనులు చేపట్టాలని , గ్రామా పరిదిలో ఉండే చిన్న చిన్న సమస్యలను మండల అధికారుల దృష్టి కి తీసుకురావాలని ఆదేశించారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రానున్న వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న వేసవి దృష్ట్యా త్రాగునీరు సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందాలని సూచించారు. గ్రామా లలో ఎక్కడైనా పైప్ లీకేజీ ఉంటె వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. పంచాయతి సెక్రటరీలు, ఎ ఇ లు , ఎం పి డి ఓ ల అద్వర్యం లో త్రాగు నీటి సమస్య సమావేశాలు ఏర్పాటు చేసుకొని సమస్య పరిష్కరించే విదంగా ముందుకెళ్లాలని సూచించారు. ఈ నెల 18 నుండి మొదలయ్యే పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా లో మొత్తం 80 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలాంటి మాస్ కాపీ జరుగకుండా చూడాలని, పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు, త్రాగునీరు , అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని, పరీక్షలు ఉన్నన్ని రోజులు జిల్లా లో మున్సిపాల్టి పరిధిలో మండల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, విద్యార్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా ఇన్విజిలేటర్లు కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు సెల్ ఫోన్లు తీసుకురాకుండా చర్యలు చేపట్టాలని , ప్రతి సెంటర్ కు ఒక స్పెషల్ అధికారిని నియమించడం జరుగుతుందని, ముందే పరీక్ష కేంద్రాలకు వెళ్లి చెక్ చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సు లో డి ఆర్ డి ఎ శ్రీనివాసులు, సి ఇ ఓ జడ్ పి సుదీర్, డి ఇ ఓ రేణుకాదేవి ,జిల్లా పంచాయతీ అధికారి సుధారాణి , మిషన్ బగీరథ ఇంట్రా ఇ ఇ బాబు శ్రీనివాస్ , గ్రిడ్ ఇ ఇ చల్మారెడ్డి, ఎంపిడిఓ లు, ఎంపీఓ లు, తహసిల్దార్లు , సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థికసాయం అందించిన చించోడ్ అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మార్చి14 (ప్రజాజ్యోతి ):–** రాజాపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామనికి చెందిన ఉల్కుందకార్ రాధ భాయి(35) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన %దీ=కా% పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/– రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్తాఫా, బాంద్ర రమేష్, బ్యాగరి శేఖర్, రామలింగం, వెంకటయ్య, శంషు, శేఖర్, రమేష్, షబ్బీర్ %దీ=కా% పార్టీ నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తాం

- శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**కూకట్ పల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం యొక్క అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెల్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బె స్టాస్ హిల్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఆయన శాలవతో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తుందని, కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరేష్, నర్సిములు, మహమ్మద్ హుస్సేన్, ఎం.ఎ. రఫిక్, పుష్ప, మహమ్మద్ ఇసాక్, మెహ్రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్ర కార్పోరేషన్ ఏర్పాటు హర్షణీయం



**కథలాపూర్, మార్చి 14(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం గంగపుత్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని కాంగ్రెస్ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గంగపుత్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కార్పొరేషన్ చైర్మెన్ సాయికృష్ణ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్నందుకు నిదర్శమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేషన్ ద్వారా వెనుకబడ్డ వర్గాలైన మత్స్యకారులకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని కార్పొరేషన్ ఏర్పాటుతో మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, కాంగ్రెస్ నాయకులు వెలిచాల సత్యనారాయణ, గోపిడి ధనంజయ్, మండల గంగపుత్ర సంగ సభ్యులు పాల్గొన్నారు.

# పాత పెట్రోల్ బంక్ చౌరస్తాలో రైతుల ధర్నా

- కిలోమీటర్ల పొడవునా నిలిచిపోయిన వాహనాలు
- మూడు గంటల పాటు రైతులు ఆందోళన పరిస్థితి ఉద్రిక్తం
- ఏసీపీ మడత రమేష్ సర్ది చెప్పడంతో ఆందోళన విరమించిన రైతులు





**మంథని, మార్చి 14 (ప్రజా జ్యోతి)** వేసంగి పంటకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ మంథని ప్రాంత రైతులు పాత పెట్రోల్ బంక్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ధర్నా రెండు గంటల వరకు కొనసాగింది. దీంతో ఇసుక బొగ్గు లారీలు ఇతర వాహనాలు మూడు కిలోమీటర్ల మేర ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఆర్టీసీ బస్సులు ట్రాఫిక్ లో నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. మహిళలు, వృద్ధులు, పిల్లలు బస్సులు దిగి కాలినడకన పట్టణంలోకి వెళ్లారు. ఈనెల 9న రైతులు ధర్నా చేయగా సాగునీటికి ఆందోళన చెందవలసిన అవసరం లేదని సాగునీటి సరఫరా చేయిస్తామని ఆర్డీఓ హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. ఆర్డీవో హామీ ఇచ్చి ఐదు రోజులు గడిచిన సాగునీరు రాకపోవడంతో రైతులు గురువారం మరోసారి ఆందోళన చేపట్టారు. మొదట ఎమ్మార్వో రాజయ్య వచ్చి మాట్లాడినా రైతులు శాంతించలేదు. అనంతరం ఆర్డిఓ వచ్చి రైతులను శాంతింప చేసే ప్రయత్నం చేశారు. రైతులు ఐదు రోజుల్లో సాగునీరిపిస్తామని మీరు ఇచ్చిన హామీ ఏమైందని ఆర్డీవో ను ప్రశ్నించారు. దీంతో ఆర్డీవో ధర్నా ప్రాంతం నుంచి వెళ్ళిపోయారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా రైతులు తమకు సాగునీరు అందించి తీరాలని పట్టుబట్టారు. ఈ క్రమంలో ఒక వ్యాన్ డ్రైవర్ బండిని తరలించేందుకు సిద్ధపడగా ఆందోళనకారులు తోసి వేయడంతో చేతికి దెబ్బ తగిలి రక్తం చిందింది. పోలీసులకు రైతులకు మధ్య పలుమార్లు తోపులాట పెనుగులాట జరిగింది. చివరికి గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ఆర్డిఓ తో సహా కలిసి వచ్చి రైతులకు సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ధర్నా కార్యక్రమం వద్ద ముత్తారం, రామగిరి మంథని ఎస్ఐలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఉద్రిక్త పరిస్థితులు చేయి దాటకుండా సహనంతో వ్యవహరించారు. ధర్నాలో సూరయ్య ఎక్లాస్పూర్,కాకర్ల పల్లి గంగాపురి, మంథని రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. డెడ్ స్టోరేజ్ కి చేరిన గుండారం రిజర్వాయర్ కు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో నీటిని నింపేందుకు డి 86 నిలిపివేసి ప్రత్యేకంగా గుండారం రిజర్వాయర్ కోసం డి 83 కెనాల్ కు మళ్ళించి సాగునీటిని వదిలారు. గుండారం రిజర్వాయర్ సామర్థ్యం 0.08 టీఎంసీలు కాగా 12 అడుగుల ఎత్తు ఉన్నది. ప్రస్తుతం గుండారం రిజర్వాయర్ కు 10 ఫీట్లకు పైగా నీటిమట్టం చేరుకున్నది. సాగునీరు వృధా కాకుండా వేసంగి పంటకు ఆయకట్టు చివరి భూముల వరకు నీరు అందించాలనే ప్రయత్నం అధికారులు చేస్తున్నట్లు తెలియ వచ్చింది.

# దశాబ్దాల కల నెరవేరిన వేళ

- వైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయడం ఆనందదాయకం.. మండల ఆర్యవైశ్య నాయకులు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



**ముత్తారం మార్చి ,14 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంగళవారం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కు క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల రాష్ట్రముఖ్యమంత్రికి, మంత్రి శ్రీధర్ బాబుకు ముత్తారం మండల ఆర్యవైశ్య సంఘం తరపున ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేస్తు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు గడ్డం శ్రీధర్ ప్రధాన కార్యదర్శి అనంతుల సంతోష్ కోశాధికారి ఆరగొండ రమేష్, మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఆర్యవైశ్యుల చిరకాల కోరిక అయినా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు ఆర్యవైశ్య సంఘాల నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. ముత్తారం మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుతో పేద వైశ్యులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాస్, కట్కూరి రవీందర్, ఎల్లంకి చిన్న సత్యనారాయణ, మల్యాల హనుమయ్య మల్యాల వెంకటరాజ%శ్%ఎల్లంకి సుమన్ నగునూరి మల్లికార్జున్ ఎల్లంకి రాజు ఎల్లంకి వెంకటరమణ కుక్కడపు సత్యనారాయణ కోటగిరి మారుతి అంజి ప్రసాద్ కజ్జం రమణయ్య పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ ప్రకటించకపోవడం బాధాకరం

- జిల్లా కమిటీ అధ్యక్షుడు చందనగిరి గోపాల్
- కార్పోరేషన్ ప్రకటించాలని ప్రభుత్వంకు విజ్ఞప్తి




**సిరిసిల్ల, మార్చి 14, (ప్రజాజ్యోతి):** సిరిసిల్ల జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీసమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చందనగిరి గోపాల్ ప్రెస్ క్లబ్ సమావేశం మాట్లాడుతూ మొన్నటి రోజున రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ బిసి, ఎస్సి, ఎస్టి 16 కులాలకు కార్పొరేషన్ ప్రకటించి, విశ్వబ్రాహ్మణ వర్గానికి కార్పోరేషన్ ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు అమరుడైన శ్రీకాంతచారి స్ఫూర్తితోనే తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ శ్రీకాంత్ చారి త్యాగాలతో కూడుకున్న రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గం సంక్షేమాన్ని మారిచారన్నారు. వెంటనే విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ప్రకటించాలని ప్రభుత్వంకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏనుగుల సత్యం, జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి రమేష్, సంకోటి రమేష్, బాగోజి ఆంజనేయులు, తిప్పవరం రవీందర్, స్తంభంపల్లి రామచంద్రం, సంకోటి సత్తయ్య, అల్వాల లక్ష్మణ్ చారి, కలవకూడ రాజు, చొప్పదండి లక్ష్మణ్, జగదీశ్వర్ చారి, మామిడిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ సిలిండర్ల అక్రమ దందా

- బ్లాక్‌లో రూ 1200 కు అమ్మకం..
- హెూమ్ డెలివరీపై రూ 30 చార్జీ అధనం..
- గ్యాస్ బుక్ చేస్తే డెలివరీకి ఐదు రోజులు
- హెూటల్స్, టీ షాప్స్ కైతే ఒకే గంటలో డెలివరీ
- ముడుపుల మత్తులో అధికారులు..



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి 13: నిత్య అవసరాలకు వాడుకునే వంట గ్యాస్ కమర్షియల్‌గా వాడుతున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం నుంచి పడుకునే వరకు ఒక ఇంట్లో గ్యాస్ తో పని ఉంటది. నిత్యం గ్యాస్ లేనిదే ఇంట్లో ఎలాంటి పనులు కావు, అలాంటిది గ్యాస్ సిలిండర్ బుక్ చేస్తే గ్యాస్ ఇంటికి రావడానికి ఐదు రోజులు పడుతుంది. ఒక ఫాస్టుఫుడ్ సెంటర్ కానీ రెస్టారెంట్స్, హెూటల్స్,టీ షాప్స్ కానివ్వండి ఒక గంటలో గ్యాస్ డెలివరీ చేస్తున్నారు. ఒక ఇంటికి గ్యాస్ సిలిండర్ డెలివరీ కావాలి అంటే మాత్రం ఐదు రోజులు టైం పడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బ్లాక్‌లో రూపాయలు రూ 1200కు అమ్మకం**

అక్రమంగా గ్యాస్ సిలిండర్స్ బయట 1200 రూపాయలకు అమ్ముకుంటున్నారనీ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదంతా గ్యాస్ ఏజెన్సీస్ లకు తెలిసి నడుస్తుందా లేక గ్యాస్ డెలివరీ చేసే బాయ్స్ చేస్తున్నారా అన్నది ప్రశ్నార్థకం. దీనికి సంబంధించిన అధికారులు మాత్రం నిద్ర మత్తులో ఉండి చోద్యం చూస్తున్నారు అని అధికారుల మీద ఆరోపణలు వస్తున్నాయి. వారు చర్యలు తీసుకోకపోవడమే కాకుండా అసలు ఎలాంటి గ్యాస్ ఏజెన్సీలను తనిఖీ చేయడం లేదనీ దీనివలన రోజు రోజుకు గ్యాస్ సిలిండర్ల అక్రమ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఇది ఇలా పొగ గ్యాస్ డెలివరీ చేసిన బాయ్స్ మాత్రం అక్రమంగా అడ్డగోలుగా సంపాదిస్తున్నారు.

**హెూమ్ డెలివరీపై రూ 30 చార్జీ అధనం.**

ఇంటికి వచ్చి గ్యాస్ సిలిండర్ డెలివరీ చేస్తే బిల్ మీద ఉన్నదాని కంటే 30 రూపాయల నుండి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. ఒకవేళ ఇవ్వకుంటే గ్యాస్ సిలిండర్ లేట్ గా డెలివరీ చేయడం, లేదంటే మేము వచ్చాము మీ ఇంటికి డోర్ లాక్ ఉంది అని రోజులు గడుపుతూ ఆలస్యంగా డెలివరీ చేస్తున్నారు. ఒకవేళ ఫోన్ చేసి ఇంకా గ్యాస్ డెలివరీ కాలేదు అని అడుగుతే, అవునండి అటు వైపు ఎం డెలివరీలు లేవు మీ ఒక్కదానికోసం రాలేము ఒక రోజు కానీ రెండు రోజులు కానీ టైం పడుతదనీ సమాధానం చెప్తున్నారు అని ప్రజలు బాధ వెళ్ళబుచ్చుకుంటున్నారు. ఇలా చేయడం వలన సామాన్య ప్రజలకూ సరైన టైం లో గ్యాస్ సిలిండర్ అందకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నాం అని చెప్తున్నారు.

**ముడుపుల మత్తులో అధికారులు..**

నిత్య అవసరాలకు వాడుకునే వంట గ్యాస్ కమర్షియల్ గా వాడుతుంటే ఉన్నత అధికారులు నిద్ర మత్తులో ఉన్నారా లేక ముడుపుల మత్తులో ఉన్నారా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వంట గ్యాస్ అక్రమంగా అమ్ముతుంటే ఎందుకు అధికారులు పట్టించుకుంటాలేరు అంటే ఎంతో కొంత అధికారులకు కూడా ముడుపులు అందడం వల్లనే ఎలాంటి తనిఖీలు చేయకుండా నిద్ర పోతున్నారు అని ఆరోపణలు వెళ్ళువేత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వంట గ్యాస్ సిలిండర్స్ ను కమర్షియల్ వాడుతున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వినియోగదారుల హక్కులు తెలుసుకోవాలి

- అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ - కరపత్రాల ఆవిష్కరణ



**రాజన్న సిరిసిల్ల, మార్చి 14, (ప్రజాజ్యోతి):** వినియోగదారులు హక్కులు తెలుసుకోవాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ పేర్కొన్నారు. జాతీయ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ సిరిసిల్ల వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడారు. మూల్యం చెల్లించి వస్తువులను కొనుగోలు చేసినా, సేవలను పొందినా అందరూ వినియోగదారులేనని, ఆన్లైన్, ఆఫ్లైన్ , మల్టీలెవెల్ మార్కెటింగ్ తదితర విధానాల ద్వారా వస్తువులు కొనుగోలు చేసినా అందరూ వినియోగదారులేనని వివరించారు. అనంతరం సిరిసిల్ల వినియోగదారుల సంఘం బాధ్యులు మాట్లాడారు. వినియోగదారుల రక్షణ చట్టం -2019 అంశాలను వివరించారు. నాణ్యమైన సరుకులు పొందే హక్కు,ఎంపిక చేసుకొనే హక్కు, సమాచారం పొందే హక్కు, ఫిర్యాదు చేసే హక్కు, నష్టపరిహారం పొందే హక్కు లపై వివరించారు. ఈ చట్ట పరిధిలోకి బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, జీవిత బీమా సంస్థ, రైల్వే, ఎయిర్లైన్స్, ట్రాన్స్పోర్ట్ సర్వీసు, కొరియర్, విద్యుత్ సంస్థ, హౌజింగ్ బోర్డు, టెలిఫోన్ డిపార్టుమెంట్, గ్యాస్ కంపెనీలు, క్లినికల్ ల్యాబ్స్ ప్రైవేటు ఆసుపత్రులు వస్తాయని తెలిపారు. ఫిర్యాదు స్థానిక అధికారులకు నేరుగా లేదా సంఘం ద్వారా ఇవ్వవచ్చని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ కమిషన్, రాష్ట్రస్థాయిలో రాష్ట్రకమిషన్, జాతీయ స్థాయిలో నేషనల్ కమిషన్ ఉంటాయని, రూ . కోటి లోపు కేసులను డిస్ట్రిక్ట్ కమిషన్ కు, రూ. కోటి నుండి రూ. 10 కోట్లకు వరకు రాష్ట్ర కమిషన్, రూ. 10 కోట్లపైన నేషనల్ కమిషన్ కు నేరుగా లేదా పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. తూనికలు, కొలతలలో మోసాలు, నాణ్యతలేని వస్తువులు, అధిక ధరలు, కల్తీలు, బ్లాక్ మార్కెటింగ్, మోసపూరిత ప్రకటనల నుంచి రక్షించబడాలంటే వినియోగదారుల హక్కులను తెలుసుకోవాలని స్పష్టం చేశారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో టోల్ ఫ్రీ నంబర్లు 1800114000 లేదా 1915, అలాగే వాట్సాఫ్ నంబర్ 8800001915, రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ నంబర్లు 18004259339 లేదా 1967లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, వినియోగదారుల సంఘం రాజన్న సిరిసిల్ల ప్రెసిడెంట్ శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

- పార్టీలకతీతంగా పనిచేస్తా - తాగు, సాగునీటి ఇబ్బందులు తీరుస్తా
- నిధులు మంజూరు చేయించే బాధ్యత నాదే - విద్యకు సర్కారు అధిక ప్రాధాన్యం
- వైద్య పరంగా 24 గంటల పాటు అందుబాటులో ఉంటాం - బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**కరీంనగర్, మార్చి 14, (ప్రజాజ్యోతి):** పార్టీలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళు_న్నానని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. గ్రామాల్లో తాగునీటికి ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందుకు నిధులు మంజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు. గురువారం సైదాపూర్ మండలం వెన్కపల్లి గ్రామంలో మండలానికి సంబంధించి దాదాపు కోటి రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి శంకుస్థాపన చేశారు. అమ్మన గుర్తి గ్రామంలో రెండు కోట్ల రూపాయలతో చేపట్టనున్న 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అంతకుముందు వెన్కపల్లిలో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి కోసం ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం దాదాపు మూడున్నర కోట్లు మంజూరు చేయించానని పేర్కొన్నారు. రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా చూస్తానని తెలిపారు. విద్యకు సీఎం రేవంత్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని, పాఠశాలల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్లు, టాయిలెట్ల నిర్మాణంతోపాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు వైద్య పరంగా సేవలందించేందుకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించినట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ప్రధానంగా ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం నిరంతరం శ్రమిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పాఠశాలల్లో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించామని చెప్పారు. ఆయా గ్రామాల్లో మంత్రికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మన గుర్తి గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చిన కాయిత యాదగిరి రెడ్డిని మంత్రి ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ అమరేంద్ర, ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ గంగాధర్, ఎంపీటీసీలు జంపాల సంతోష్, లంక దాసరి అరుణ, ఓదెలు, చాంద్ పాషా, మల్లేశం, ఎంపీడీవో యాదగిరి, తహసిల్దార్ మంజుల, నాయకులు సుధాకర్, గుండారపు శ్రీనివాస్, కిష్టయ్య భాస్కర్ రెడ్డి, రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ 'ఆది'కి రెడ్డి సంఘం సన్మానం



**వేములవాడ, మార్చి 14, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి 16కులాల కార్పొరేషన్లలో భాగంగా రెడ్డి కార్పొరేషన్ ప్రకటించిన సందర్భంగా వేములవాడ పట్టణ మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రాజన్న గుడిముందు గంజి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ లకు పాలాభిషేకం చేసి, గుడి ముందు స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భగా మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా పోరాటానికి కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు తెలిపి, రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులకు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నియోజకవర్గం ఇంచార్జ్ ప్రభాకర్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు బారాజు రమణారెడ్డి, నేరెళ్ల రాఘవరెడ్డి, గంజి జయపాల్ రెడ్డి, సంజీవరెడ్డిమల్లారెడ్డి, రాజిరెడ్డి, నాగరెడ్డి, కందిరాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నియోజకవర్గం ఇంచార్జ్ ప్రభాకర్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు బారాజు రమణారెడ్డి, నేరెళ్ల రాఘవరెడ్డి, గంజి జయపాల్ రెడ్డి, సంజీవరెడ్డిమల్లారెడ్డి, రాజిరెడ్డి, నాగరెడ్డి, కందిరాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఫెస్టివల్ కమిటీ సభ్యులకు ఈఓ సన్మానం



**వేములవాడ, మార్చి 14, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా నిర్వహించిన మహాశివరాత్రి జాతర విజయవంతంకు కృషిచేసిన ఫెస్టివల్ కమిటీ సభ్యులందరికీ గురువారం చైర్మన్ గెస్ట్ హౌస్ లో ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచారి అప్పాల భీమా శంకర్, ఏఈఓలు జయకుమారి, బి శ్రీనివాస్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఈఓ సిసి ఎడ్ల శివ సాయి ఉన్నారు.

# కార్పోరేషన్ ఏర్పాటుపై గిరిజనుల హర్షం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సన్మానం



**వేములవాడ, మార్చి 14, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ప్రత్యేక కార్పొరేషన్ సేవాలాల్ మహారాజ్ లంబాడ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ని కోనరావుపేట మండల గిరిజన నాయకులు, మహిళలు గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. సేవాలాల్ మహారాజ్ లంబాడ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నీటి సమస్య రాకుండా జాగ్రత్తలు వహించాలి

ఇల్లందు, మార్చి 14, ప్రజాజ్యోతి:
వేసవి కాలంలో పట్టణ ప్రజలకు నీటి సమస్య రాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు సూచించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు




మంచి నీటిని వృధా కానివ్వవద్దని కోరారు. నీటి సమస్య ఎక్కడ వచ్చినట్లయితే 9505987252 హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. పట్టణంలో నీటి సమస్య రాకుండా చూడాలని ఎమ్మెల్యే సైతం నిరంతరం పరిస్థితిలో తెలుసుకుంటున్నట్లు తెలిపారు. వేసవికాలంలో సైతం ప్రతిరోజు నీళ్లు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నీటిని అవసరం మేరకే ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కమిషనర్ యాదగిరి, మున్సిపల్ డిఈ నవీన్, మేనేజర్ అంకుషావలి, ఏఈ కుమార్ స్వామి, కౌన్సిలర్లు వారా రవి, అంకెపాక నవీన్ కుమార్, మొగిలి లక్ష్మి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదొచ్చింది.. ఆదుకున్నారు

అశ్వారావుపేట, మార్చి 14, ప్రజాజ్యోతి:
ఎవరికైనా ఏ ఆపద వచ్చినా ఆదుకునే తొలిచెయ్యి జనసేన పార్టీ ఇన్చార్జ్ డేగల రామచంద్రరావుదే కాయ కష్టం చేసుకుని జీవించే నిరుపేద ఇల్లు అగ్నికి ఆహుతి అవడంతో నిలువు నీడ లేక అల్లాడుతున్న కుటుంబానికి జనసేన ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా డేగల రామచంద్రరావుతో కలిసి జనసేన పార్టీ నాయకులు రూ.15వేలు నగదు ఆర్థిక సహాయం అందించారు. పట్టణంలోని మెరుపుకాలనీలో ఇటీవల అగ్నిప్రమాదానికి పొట్టేళ్ల పోలయ్య ఇల్లు పూర్తిగా కాలిపోగా బాధిత కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో మిగిలారు. స్థానిక



పాత్రికేయుడు నక్క సత్యనారాయణ ద్వారా బాధితుల ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్న జనసేన పార్టీ ఇన్చార్జి డేగల బాధితుల ఇంటికి వెళ్లి పరిస్థితి చూసి చెలించిన జనసేన పార్టీ నాయకులు రూ 15వేలు ఆర్థికసహాయం అందించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా డేగల మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా అవకాశం ఉన్నంత వరకు పేదలకు అండగా ఉంటామన్నారు. నిలువు నీడ లేక నిరుపేద కుటుంబం అల్లాడటం బాధాకరమని తెలంగాణ ప్రభుత్వం స్పందించి ఈ కుటుంబానికి త్వరగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకురాలు ముయ్యబోయిన ఉమాదేవి, శ్రవణ్, మంగదొడ్డి ఆనంద్ కుమార్, సాయి ,బద్దిరెడ్డి రాజేష్ సాయి తేజ ,మల్లం రామకృష్ణ క్రాంతి కుమార్ ,నటరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై ఆనందం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన ఆర్యవైశ్య సోదరులు


అశ్వారావుపేట మార్చి 14, ప్రజాజ్యోతి:
ఆర్యవైశ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం క్యాబినెట్ లో కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలపడంతో మండల కేంద్రంలో ఆర్యవైశ్య ప్రముఖులు పొట్టి శ్రీరాములు విగ్రహంవద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మండల అధ్యక్షులు శీమకుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉందని, ఆర్యవైశ్యుల్లో సుమారు 70 శాతం మంది నిరుపేద కుటుంబాలే ఉన్నాయన్నారు. ఎన్నో దశాబ్దాలుగా కోరుకుంటున్నా ఆర్యవైశ్యుల కలను నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షులు లోకనాథ్ గుప్తా, జిల్లా నాయకులు కొనిజర్ల ఉమామహేశ్వరరావు, గుడివాడ కృష్ణ, శీమకుర్తి వెంకటేశ్వరరావు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా లో ప్రసాద్, ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, వాసవి క్లబ్ అధ్యక్షులు జల్లిపల్లి దేవరాజ్, బోగవల్లి రాంబాబు, శీమకుర్తి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## మండల టీ జి పి ఏ నూతన కమిటీ అధ్యక్షునిగా గుడేటి బాబురావు

ఎర్రుపాలెం, మార్చి14, ప్రజాజ్యోతి:
తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ జనరల్ గురుకులాల విద్యా కమిటీలను



ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్మించడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఎర్రుపాలెం మండల నూతన కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ మండల అధ్యక్షునిగా గుడేటి బాబురావు, ప్రధాన కార్యదర్శిగా ఇనపనూరి రవి కుమార్, మండల కోశాధికారిగా నంద్రు రాజారావు, ఉపాధ్యక్షుడిగా జ్వాలా సురేష్ , ఐ కళ్యాణి, జాయింట్ సెక్రటరీగా సంగెపు అనిల్ కుమార్, వాడపల్లి మౌనిక, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సగుర్తి మోహన్ రావు, అధికార ప్రతినిధిగా సగ్గుర్తి ముత్యాలరావు, సెక్రటరీగా నంద్రు వెంకటరత్నం ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కోట లోకేష్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్ట పింజర చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయా.... నిర్లక్ష్యమేలా

-సమయానికి పాఠశాలకు రాని ఓ ఉపాధ్యాయుడు
-చుట్టపుచూపుగా వస్తున్న వైనం
-అధికారుల పర్యవేక్షణ లోపమా..!
-పాఠశాల సమయానికి ముందే ఇంటి దారి పడుతున్న పంతుళ్లు..?
-ఉన్నతాధికారులు జర దృష్టి సారించరూ...!

టేకులపల్లి, మార్చి 14, ప్రజాజ్యోతి:
విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయుడే సమయానికి పాఠశాలకు రాకపోవడం ఏమిటో అర్థం కానీ పరిస్థితి. పవిత్ర ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ మాయని మచ్చగా మిగిలిపోయాడోక ప్రభుత్వ ఉపాధ్యాయుడు. ఈ ఉపాధ్యాయుని పని తీరుకు తోడుగా అధికారుల పర్యవేక్షణ లోపం కళ్ళకు కనిపిస్తుందనేది వాస్తవం. సాధారణంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడే పాఠశాలకు ముందుగా వచ్చి విద్యార్థులు రాకపోతే వారిపై శ్రద్ద పెట్టి పాఠాలు బోధించాల్సి ఉంటుంది. కానీ మండలంలోని బేతంపూడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఓ ఉపాధ్యాయుడు అసలు పాఠశాలకు సమయానికి వచ్చిన దాఖలాలు లేవని ఆరోపణలు లేకపోలేదు. తనను ఎవరు అడుగుతారు.. నా ఇష్టం వచ్చిన సమయానికి పాఠశాలకు వెళ్తాననే ధోరణిలో వ్యవహరిస్తున్నట్లు సమాచారం. పిల్లలు ఎంతో శ్రద్ధగా పాఠాల కోసం పాఠశాలకు సమయానికే వస్తున్నా కానీ ఆ ఉపాధ్యాయుడు మాత్రం తన ఇష్టం వచ్చినప్పుడే వస్తారు పైగా నిబంధనలు జాన్తానై అంటూ తనకు రావాలని అనిపిస్తేనే రావడం ఆ పంతులు నైజం. ఇలా సమయానికి ఉపాధ్యాయుడు పాఠశాలకు రాకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర




ఇబ్బందులు పడుతున్నారు. ప్రాథమిక పాఠశాల కావడంతో ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వస్తున్నారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పాఠశాల సమయం అయినప్పటికీ ముందుగానే ఉపాధ్యాయులు పాఠశాల నుంచి ఇంటి బాట పడుతున్నట్లు పక్కా సమాచారం. మరి ముఖ్యంగా విధులకు సమయానికి రాకుండా వారి వ్యక్తిగత పనులు పూర్తయితేనే కానీ పాఠశాలకు పోవాలని గుర్తుకు రాధా అనే విమర్శలు ఉన్నాయి. అసలు ఆ ఉపాధ్యాయుడు చుట్టపు చూపుగా పాఠశాలలకు వస్తున్నారని స్పష్టమవుతుంది. ఇలా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సదరు ఉపాధ్యాయునిపై ఉన్నతాధికారులు విచారణ నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనియెడల బంగారు భవిష్యత్తుకు బాటలు పడాల్సిన విద్యార్థుల జీవితాలు అంధకారం అయ్యే పరిస్థితి లేకపోలేదు. ఈ విషయంపై కాంప్లెక్స్ హెచ్చం యం. శ్రీనివాస్ ను వివరణ కోరగా ప్రాథమిక పాఠశాలను గురువారం తనిఖీ చేశానన్నారు.



సమయపాలన పాటించని ఉపాధ్యాయునిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉపాధ్యాయులు ముందుస్తుగా సిఎల్ పెట్టుకున్నచో తమకు ముందుగా సమాచారం ఇవ్వాలన్నారు. బేతంపుడి పాఠశాలలో ఉన్న ఇద్దరు ఉపాధ్యాయులు పాఠశాలకు గైర్హాజరూ అవుతున్నారని సమాచారం రావడంతో పాఠశాల ఉపాధ్యాయుడిని నిబంధన మేరకు హెచ్చరించామని పేర్కొన్నారు.

## రైతాంగాన్ని విస్మరిస్తే పతనం తప్పదు.

వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర ప్రకటించాలి :

ఖమ్మం 14 మార్చి ప్రజా జ్యోతి.
రైతాంగాన్ని విస్మరిస్తే పతనం తప్పదని గతంలో ఈ విషయం పలుమార్లు రుజువైందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రస్తుత పరిస్థితులలో రైతాంగ పోరాటాలు మరింత ఉధృతమవుతాయని హేమంతరావు తెలిపారు.సి.పి.ఎం. రాష్ట్ర నాయకులుపొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులను




అధ్యక్షులు బాగం హేమంతరావు తెలిపారు. కార్పోరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం జేబుసంస్థగా మారిందన్నారు. సంయుక్త కిసాన్మోర్చా ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం పాతబస్టాండ్ సెంటర్లో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఆందోళనలు నిర్వహించారు. ఆందోళననుద్దేశించి హేమంతరావు మాట్లాడుతూ గత మూడేళ్ళగా మద్దతు ధర కోసం రైతాంగం పోరాడుతుంటే మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోక పోగా రైతులపై తూటాలను గురిపెడుతుందన్నారు. అనేక మంది రైతులు పోరాటంలో ప్రాణాలను కోల్పయారని ఆయన ప్రభుత్వం రైతులపట్ల కక్ష్యపూరిత వైకరి ప్రదర్శిస్తుంది తప్ప సానుకూల ఆలోచన చేయడం లేదన్నారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బ తీసే విధంగా మూడు నూతన సాగుచట్టాలను తీసుకొచ్చిందని రైతాంగ పోరడం వలన తాత్కాలికంగా నిలుపుదల చేసిన మరోసారి అములుకు కేంద్రప్రభుత్వం సిద్దమవుతుందన్నారు. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా, ఆరెస్టులు చేసినా, తూటాలను పేల్చినా సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం ఆపేది లేదని హేమంతరావు స్పష్టంచేశారు. వ్యవసాయ రంగం ప్రభుత్వం ప్రోత్సాహం లేక మరింత సంక్షోభవం లోకి కూరక పోతుందన్నారు. కార్పోరేట్ సంస్థలకు వేలకోట్ల రూపాయల రాయతీలిచ్చే బీజేపీ ప్రభుత్వం రైతులు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించమంటే మీనమేషాలెకిస్తుందన్నారు. ఇప్పటికే లక్షలాది కుటుంబాలు వ్యవసాయం నుంచి వెనుదిరిగాయని, చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయ రంగాన్ని వదిలి పట్టణాలలో దినసరి కార్మికులుగా జీవిస్తున్నారని హేమంతరావు తెలిపారు. వ్యవసాయం రంగంపై ఇప్పటికీ 65 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న కేంద్రప్రభుత్వం దోషులుగా పరిగణిస్తున్నదని ఆరోపించారు. దేశానికి వెన్నెముకైన రైతులు ఇబ్బందులు పెడుతున్న బీజేపీ సర్కార్క రానున్న ఎన్నికల్లో పతనం తప్పదని ఆయన హెచ్చరించారు. కార్పోరేట్ సంస్థలకు, బడా వ్యవార వేత్తలకు కోట్ల రూపాయల అప్పులను రద్దుచేసిన బీజేపీ రైతుల విషయంలో మాత్రం శత్రుదోరణి అవలంభిస్తున్నదన్నారు. ఉద్యమాన్ని విస్తరించి బహుముఖ పోరాటాలద్వారా ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఆయన పిలుపు నిచ్చారు.
సి.పి.ఎంఎల్. మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోడీ కార్పోరేట్ల చుట్టంగా రైతు వ్యతిరేకిగా పనిచేస్తున్నారన్నారు. వేలాది మంది రైతులు మూడు సంవత్సరాలుగా ఆందోళన చేస్తుంటే సమస్య పరిష్కారానికి కనీస ఆలోచన చేయక పోవడం శోచనీయమన్నారు. గిట్టుబాటు ధరలేక రైతులు అప్పులపాలవుతున్నారని మద్దతు ధరప్రకటిస్తే రైతులకు కొంత స్వాంతన చేకూరుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇదే రీతిన వ్యవహరిస్తే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.
ఈకార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్, అడసా రామకోటయ్య, మిడికంటి వెంకటరెడ్డి, తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్, రైతుకూలీ సంఘం నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, మాస్ లైన్ నాయకులు ఆవుల అశోక్, సిపీ.ఐ నాయకులు జమ్ముల జితేందర్రెడ్డి, శింగునర్సింహారావు, ఏపూరి లతాదేవి, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సి.హెచ్. సీతామహాలక్ష్మి, మేకల శ్రీనినవాసరావు, రావి శివరామకృష్ణ, రాజేందర్,ప్రకాష్, వివిధపార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ గతిని మార్చిన మార్క్స్ ఆలోచనలు

మార్క్స్ సిద్దాంతాలే ప్రత్యామ్నాయాలూ:పోటు ప్రసాద్

ఖమ్మం14 మార్చి ప్రజా జ్యోతి . ప్రపంచగతిని మార్క్స్ ఆలోచనలు మార్చివేశాయని సంక్లిష్ట స్థితిలో మార్క్స్ ఆలోచనలు దారి చూపుతున్నాయని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. శ్రమ దోపిడి పోవాలంటే నవీన సమాజ నిర్మాణం జరగాలన్న మార్క్స్ ఆలోచనల వైపు పరిష్కారం చూపుతుందని ప్రసిద్ధిచెందిన వామపక్ష వ్యతిరేక భావం జాలం కలిగిన మేధావివర్గం దాస్ క్యాపిటల్ చదివి పరిష్కారాలు చూపారన్నారు. ప్రజా స్వామ్యదేశంలో అవినీతి దాని పతనాన్ని సైతం మార్క్స్ ముందే తెలిపారని, భారతదేశంలో ప్రస్తుతం నెలకొన్న సమస్యలకు మార్క్స్




ప్రపంచం మరలకతప్పదన్నారు. మార్క్స్ 141వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ, ఆర్థిక సామాజిక పరిణామాలను 150 ఏళ్ళకు పూర్వమే ఊహించి వాటి పరిష్కారానికి అక్షర రూపమిచ్చిన మార్క్స్ ప్రపంచంలో దోపిడికి గురిఅవుతన్న వర్గం, దోపిడి వర్గాలకుమధ్య నిరంతర ఘర్షణ చోటు చేసుకుంటుందని ఆఘర్షణ నుంచే ప్రజా ఉద్యమాలు ఉద్భవిస్తాయని విశ్లేశించాయని ప్రసాద్ తెలిపారు. తన స్నేహితుడు ఎంగిల్స్తో కలిసి మార్క్స్ రచించిన కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక ప్రపంచంలోఅనేక ప్రజా పోరాటాలకు మార్గదర్శిగా నిలవడంతో పాటు సమాజ పరిణామక్రమాన్ని తెలిపిందన్నారు. 21వ శతాబ్దంలో శాస్త్రీయ పరిజ్ఞానం పెరిగిన తరువాత ప్రపంచంలో ఆర్థిక సంక్షోభవం ఏర్పడినప్పుడు మార్క్స్ రచించిన దాస్ కాపిటల్ మాత్రమే ప్రతిపాధిత సిద్ధాంతాలే సరైన ప్రత్నాయ్నాలు చూపగలవని ప్రసాద్ తెలిపారు. పార్టీ నిర్మాణం పోరాటం సైద్ధాంతికత తదితర విషయాలను సైతం మార్క్స్ అత్యుత్తమ సమాచారాన్ని కమ్యూనిస్టు శ్రేణులకు అందించడమే కాక ఆచరణలో చూపిన మహనీయుడున్నారు. ఆయన సిద్ధాంతాన్ని ముందుకు తీసుక పోవడమే కమ్యూనిస్టుల కర్తవ్యంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యవర్గసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్.కె. జానిమియా, శింగునర్సింహారావు, పోటు కళావతి, సి.హెచ్.సతామహాలక్ష్మి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, మిడికంటి వెంకటరెడ్డి, జిల్లా నాయకులు దొండపాటి రమేష్, పుచ్చకాయల సుధాకర్, తాటినిర్మల, పగిళ్ళ ఏసు, పావులూరి మల్లిఖార్జున్, యానాలి సాంబశివరెడ్డి, గాదె లక్ష్మినారాయణ, నూనె శశిధర్, యోబు, ఎస్.కె.సైదా, బి.రామకోటి, బి.శ్రావణ్, మేకల రవి, అచ్చన శ్రీను తదతరులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధికి ఎస్ఎఫ్ఐ ఎనలేని కృషి

ఇల్లందు, మార్చి 14, ప్రజాజ్యోతి:
విద్యారంగ అభివృద్ధికి ఎస్ఎఫ్ఐ తన వంతు ఎనలేని కృషి చేస్తుందని మార్గదర్శని, మాంటిస్సోరి పాఠశాలల ప్రిన్సిపాల్స్ అర్వపల్లి రాధాకృష్ణ, బిజ్జు లు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గురువారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో మాంటిస్సోరి హై స్కూల్ కు చెందిన జి. శ్రీజ ప్రథమ స్థానం, మార్గదర్శిని పాఠశాలకు చెందిన ఏ. అభిజ్ఞ ద్వితీయ స్థానం, మాంటిస్సోరి హై స్కూల్ కు చెందిన స్నేహ తివారి తృతీయ స్థానంలో నిలవడం సంతోషకరమన్నారు. విద్యార్థులు చదువుల్లో రాణించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. రానున్న 10వ తరగతి పరీక్షలు



విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు అన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భయ్యా అభిమన్యు మాట్లాడుతూ మాంటిస్సోరి, మార్గదర్శిని పాఠశాలల విద్యార్థులు జి. శ్రీజ 85/100, ఏ. అభిజ్ఞ 83/100, స్నేహ తివారి 82/100 మార్కులు సాధించారన్నారు. గత 25 సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ టాలెంట్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు, పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు, విద్యార్థులను మానసికంగా దృఢంగా తయారు చేసేందుకు, వివిధ రకాల టీఎస్ ఆర్జేసీ, పాలీసెట్ వంటి అనేక రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా పరీక్ష నిర్వహించామని తెలిపారు. మండల వ్యాప్తంగా 20 పాఠశాలల నుండి 700 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ కు సహకరించిన ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు, ఉపాద్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఇల్లందు మండల కమిటీ సభ్యులు కిషన్, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ లో సీటు సాధించిన జోష్నిక

అభినందనలు తెలిపిన గాయత్రి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వరరావు

కల్లూరు మార్చి 14 (ప్రజా జ్యోతి):
28 జనవరి 2024న సైనిక్ స్కూల్ లో 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలను ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ మార్చి 14 న విడుదల చేసింది. ఈ పరీక్ష ఫలితాల్లో సీనియర్ అధ్యాపకులు మాథ్స్ (గునుకుల) ఈశ్వరరావు సారధ్యంలో నిర్వహిస్తున్న శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ విద్యార్థిని కటికి జోష్నిక దేవి 271/300 మార్కులతో,ఆల్ ఇండియా ర్యాంక్ 714 సాధించి సైనిక్ స్కూల్ కోరుకొండ,ఆంధ్ర ప్రదేశ్ నందు అర్హత సాధించింది. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సైనిక్ స్కూల్ ఫలితాల్లో అరుదైన ర్యాంకు సాధించటంతో కోచింగ్ సెంటర్ నిర్వాహకులు,కుటుంబ సభ్యులు,మండలంలోని ప్రముఖులు అభినందనలతో పాటు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన కటిక నరసింహారావు మౌనిక దంపతుల కుమార్తె జోష్నిక దేవి మండలంలోని శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ నందు విద్యను అభ్యసించడంతో సీటు సాధించిందని తెలిపారు.మండలంలోని ప్రముఖ జర్నలిస్ట్ కాకిత రామారావు మనమరాలు



జోష్నిక కి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వరరావు మాట్లాడుతూ తమ కోచింగ్ సెంటర్ నుండి 25 మంది విద్యార్థులు సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్ష రాశారని అందులో 17 మంది అర్హత సాధించారని తెలిపారు.1:3 నిష్పత్తిలో ఐదుగురుకి సీట్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ధర్మసోత్ గోవర్ధన్ (207),కేలోత్ భవనీత్(198), ఖమ్మంపాటి ప్రణయ్ తేజ(193),కంచర్ల ఫిలిప్ వర్మ (188) ,భూక్య విగ్నేష్ (163)లకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు.గాయత్రి కోచింగ్ సెంటర్ పై నమ్మకంతో పిల్లలను పంపిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఉజ్వల భవిష్యత్తుకు పని చేస్తామని తెలియజేశారు.

## అంగన్వాడీ కేంద్రాలకు బరువుల మిషన్లు పంపిణీ

ఖమ్మం కార్పొరేషన్ మార్చి 14 ప్రజా జ్యోతి
సారధి నగర్ జూబ్లీపుర 48వ డివిజన్లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శ్రీ రామ మందిరం దగ్గర అంగన్వాడి కేంద్రాలకు డిజిటల్ మిషన్ పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ అధ్యక్షులు బోజడ్ల సత్యనారాయణ , డివిజన్ ఇంచార్జ్ తవిడ బోయిన రవీంద్ర , మహిళా అధ్యక్షులు సింగారం యకలక్ష్మి , మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య తదితరుల ఆధ్వర్యంలో డిజిటల్ వేయింగ్ మిషన్ పంపిణీ జరిగినది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిడిఓ హరిత , సూపర్వైజర్ , హెడ్ మాస్టర్ నీరజ పాల్గొన్నారు . ఈ వేయింగ్ మిషన్ లకు సహకరించిన దాతలు పండ్ల ఉదయభాస్కర్ పద్మా మరియు 48వ డివిజన్ బూతు బాధ్యులు పాల్గొని జయప్రదం చేసినారు.



## మోదీని ప్రధాని చేసేందుకు మనందరం కృషి చేద్దాం

మహబూబ్ నగర్ మార్చి 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )

మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ టికెట్ ఈసారి ఖచ్చితంగా తనకే కేటాయిస్తారని ఆశించానని, గత రెండు పర్యాయాలు నాకు టికెట్ కేటాయించినప్పటికీ చివరి నిమిషంలో కొత్త అభ్యర్థులకు ఇచ్చిన నేపథ్యంలో



ఈసారి పార్టీ తప్పకుండా నాకే ఇస్తుందని ఊహించానని బిజేపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. తాను ఊహించని నిర్ణయం వచ్చింది. అనుకూల నిర్ణయం కానందుకు నిరాశపడనవసరం లేదని, పెద్ద లక్ష్యాలు ఒక్కసారికే నెరవేరక పోవచ్చు కానీ ఈ పోరాటంలో అంతిమ విజయం మనదే ఇది ఒక మలుపు మాత్రమే ముగింపు కాదని మన పోరాట ప్రయత్నము విఫలం కాలేదన్నారు. ఒక పెద్ద విజయానికి సమీపం వరకు వచ్చాం. ఈ పోరాటంలో భుజం భుజం కలిపి ముందుకు అడుగులు వేసిన అందరికీ నా సైనిక వందనములు. మీకందరికీ ఎప్పటిలాగే ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. బీసీల కొరకు అంకిత భావంతో కృషి చేస్తున్న దేవుడు మోదీ నేతృత్వం వహిస్తున్న బిజెపియే మనకి మెరుగైన మార్గం చూపిస్తుందని, ఆ దేవుడిని మళ్ళీ ప్రధానిని చేయడానికి మనం అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## పుట్టుక లోపాలను గుర్తించి తగిన చికిత్సలు చేయించుకోవాలి

– జాతీయ జనన (పుట్టుక) లోపాల పై నెల రోజుల అవగాహన కార్యక్రమం

మహబూబ్ నగర్ మార్చి 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )

మార్చి 3 వ తేదిన కేంద్ర బాలల విభాగం ద్వారా "రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం " క్రింద జాతీయ జనన లోపాల పై దేశ వ్యాప్తంగా మార్చి నెలలో నెల పాటు క్షేత్ర స్థాయి లో ప్రజలకుఅవగాహన కలిగించేందుకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వసాధారణ ఆసుపత్రి



సూపరింటెండెంట్ డా.జీవన్ తెలిపారు. గురువారం డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ నిర్వహించిన జాతీయ జనన (పుట్టుక) లోపాల అవగాహన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జీవన్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో కారక్రమాలు నిర్వహించి పుట్టుక లోపాల గురించి అవగాహన కల్గించ నున్నట్లు, పుట్టుక తో వచ్చిన లోపాలను గుర్తించి డి ఈ ఐ సీ కి పంపించి తగిన శస్త్ర చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య ప్రోగ్రాం అధికారి డా. శంకర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో డాక్టర్ లు, ఎ ఎన్ ఎం లు, అంగన్ వాడి, ఆశా కార్యకర్తలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఏవైనా పుట్టుక లోపాలు ఉన్న పిల్లలను గుర్తిస్తే డి ఈ ఐ ఐ కి రిఫరల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీధర్ రెడ్డి, పీడియాట్రిక్ విభాగాధిపతి డా. సరేష్, గైనకాలజి విభాగాధిపతి డా. రాధ, డా. విద్య, మేనేజర్ దేవిదాస్, డా. విజయ్. స్టాఫ్ నర్స్ లు, గైనకాలజి స్టాఫ్ నర్స్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అభయమివ్వు.. ఆంజనేయ

**- మహబూబ్ నగర్ అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న డికే అరుణ**

**- వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించేలా ఆశీర్వదించాలని ప్రత్యేక పూజలు**

మహబూబ్ నగర్ మార్చి 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )

తమ ఇష్ట దైవం అప్పన్నపల్లి అభయాంజనేయ స్వామిని గురు వారం



మహబూబ్ నగర్ బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ ఆదినాయకత్వం తనకు టికెట్ కేటాయించిన సందర్భంగా స్వామి వారిని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించేలా ఆశీర్వదించాలని వేడుకున్నారు.

## టెన్త్‌లో నిముషం నిబంధన ఎత్తివేత

మొదటిపేజీ తరువాయి..

ఉండేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి ప్రారంభంకానున్నాయి. ప్రకటించిన గ్రేస్‌టైమ్ కారణంగా విద్యార్థులను ఉదయం 9.35 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. కాగా మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి.



ఈ మేరకు ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేశారు. ఎగ్జామ్ సెంటర్ల వద్ద సెల్‌ఫోన్‌లను నిషేధించారు. అలాగే జిరాక్స్ సెంటర్లను మూసేస్తారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. గతంలో లీకేజ్ అనుభవాల దృష్ట్యా పకడ్బందీ చర్యలకు ప్రభుత్వం ఆదేశించింది.

## డికె శివకుమార్‌తో మల్లారెడ్డి భేటీ

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎంపీలతో పాటు మాజీలుగా మారిన పలువురు కీలక నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తాజాగా మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ తో కలిసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కర్నాటక కాంగ్రెస్ నేత డికె శివ కుమార్‌తో మల్లారెడ్డి, భద్రారెడ్డి భేటీ ఆసక్తిగా మారింది. బెంగళూరులో డికెను మల్లారెడ్డి, ఆయన కుమారుడు భద్రారెడ్డి కలిశారు. ఇటీవల ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మల్లారెడ్డి కలిసిన విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా మల్లారెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారం జరుగుతోంది. మల్లారెడ్డి కాంగ్రెస్‌లో చేరితే మల్కాజ్‌గిరి పార్లమెంట్ టికెట్ తన కుమారుడికి ఇవ్వాల్సిందిగా కోరుతున్నట్టు సమాచారం. బిఆర్ఎస్ నుంచి పోటీ చేసేందుకు మల్లారెడ్డి కుమారుడికి ఆ పార్టీ అధినేత కెసిఆర్ ఆఫర్ ఇచ్చినట్టు సమాచారం. ఐనా తండ్రీ కుమారులు కాంగ్రెస్ అగ్రనేత డికె శివ కుమార్‌ను కలవడం రాజకీయంగా కలకలం సృష్టిస్తోంది. దీంతో పార్టీకి ఎంతో నమ్మిన బంటుగా ఉండే మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత మల్లారెడ్డి త్వరలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు స్పష్టం అయ్యింది. ఇప్పటికే కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ని మల్లారెడ్డి, మరో నేత మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం కలిసినట్లు తెలుస్తోంది. బెంగళూరులోని ఓ హోటల్లో డీకే శివకుమార్‌తో మంతనాలు జరిపారు. కాంగ్రెస్‌లో చేరేందుకు ఇరువురు దాదాపు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో మల్లారెడ్డి కుటుంబ సభ్యులు శుక్రవారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అపాయింట్మెంట్ కోరారు. దీన్ని బట్టి అతి త్వరలోనే మల్లారెడ్డి కాంగ్రెస్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ నేతలు వరుసగా కాంగ్రెస్, బీజేపీలోకి జంప్ అవుతున్నారు. దీంతో రానున్న లోక్ సభ ఎన్నికలనాటికి బీఆర్ఎస్ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతోంది. మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి కీలక ప్రకటనచేశారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయనని తెలిపారు. ఇదిలా ఉంటే.. తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని పేర్కొన్నారు. ఐదేళ్లు బీఆర్ఎస్ ను



వదిలేది లేదని తేల్చి చెప్పారు. ప్రస్తుతం తన వయసు 71 సంవత్సరాలని.. ఈ సమయంలో పార్టీ మారే అవకాశం లేదన్నారు. ఈ ఐదేళ్లు ప్రజా సేవ చేసి, రాజకీయాల నుంచి వైదొలుగుతానని మల్లారెడ్డి తెలిపారు.

## ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లపై భారీ సబ్సిడీ!

మొదటిపేజీ తరువాయి..

స్థాయికి తగ్గట్టుగా ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. అయితే ప్రస్తుతం వీటి ధరలు కూడా అమాంతంగా పెరిగిపోయాయి. దాదాపు రూ.1 లక్ష పెడితే గాని మంచి ఫీచర్లు కలిగిన ఎలక్ట్రిక్ స్కూటర్ రావడంలేదు. అందువల్ల వీటిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం రకరకాల స్కీములను తీసుకువస్తుంది. తాజాగా కేంద్రం మరో అద్భుతమైన స్కీమ్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలును ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త స్కీమ్‌కు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో విద్యుత్ వాహనాలకు సబ్సిడీ అందించేందుకు ఈ-మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ ను ప్రకటించింది. ఈ విషయాన్ని తాజాగా కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే తెలిపారు. ఈ మేరకు ఏప్రిల్ నుంచి 4 నెలల కోసం ఈ స్కీమ్ కింద రూ.500 కోట్ల మేర కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. భారత్‌లో %వ%-మొబిలిటీని ప్రోత్సహించేందుకు ప్రధాని మోదీ సర్కార్ ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే ఇప్పుడు ఈ కొత్త స్కీమ్‌ను తీసుకొచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ స్కీమ్ కింద ఎలక్ట్రిక్ టూవీలర్స్, త్రీ వీలర్స్ వాహనాలపై సబ్సిడీ ఇవ్వనున్నారు. కాగా ఈ పథకం ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. అంతేకుకుండా ముఖ్యంగా గుర్తుంచుకోవాలని విషయం ఏంటంటే ఈ పథకం 4 నెలల పాటు అమల్లో ఉండనుంది. దీని ప్రకారం చూస్తే ఈ ఏడాది జులై వరకు మాత్రమే ఈ స్కీమ్ అందుబాటులో ఉంటుంది. ఈ కొత్త స్కీమ్ కింద.. 3.3 లక్షల ఎలక్ట్రిక్ టూ వీలర్స్‌పై గరిష్టంగా రూ.10 వేల వరకు సబ్సిడీ ఇవ్వనున్నారు. అలాగే 31వేల ఇ-రిక్షాల(చిన్న త్రిచక్ర వాహనాలు)పై రూ.25 వేల సబ్సిడీ అందించనున్నారు. అంతేకాకుండా పెద్ద త్రీ వీలర్స్ వాహనాలకు రూ.50 వేల మేర రాయితీ కల్పించనున్నారు.కాగా కేంద్ర ప్రభుత్వం గతంలో తీసుకొచ్చిన ఫాస్టర్ అడాప్షన్ అండ్ మానుఫ్యాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ సెకండ్ ఫేజ్(%ఖీూవీజు-××%) స్కీమ్ ఈ నెల అంటే మార్చి 31తో ముగియనుంది. ఇందులో భాగంగానే టూవీలర్స్ సహా ఇతర విద్యుత్ వాహనాలకు మోదీ ప్రభుత్వం సబ్సిడీ ఇస్తూ వచ్చింది. ఇది కాకుండా మరోవైపు ఐఐటీ రూర్కీతో.. భారీపరిశ్రమల మంత్రిత్వశాఖ ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. విద్యుత్ వాహనాలు సహా రవాణారంగం కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇండస్ట్రీ యాక్సిలరేటర్‌ను %××ు% రూర్కీలో ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం %వీఎ×% రూ.19.87 కోట్ల గ్రాంట్ విడుదల చేయనుంది. అందులో ఇండస్ట్రీ పార్ట్‌నర్స్ రూ.4.78 కోట్లు సమకూర్చనున్నారు.

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు మృతి

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యే హరీశ్ రావు నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో ఉన్న పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. గత కొన్నాళ్లుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న ఆయన బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలు మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం వద్దే కొత్తపల్లిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, ఎండోక్రైనాలజిస్ట్‌గా అంతర్జాతీయ గుర్తింపు పొందిన డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు స్వస్థలం మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని



వద్దేకొత్తపల్లి. 1974 లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన ఆయన 1984లో డీఎం పట్టా అందుకున్నారు. ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఉద్యోగం ప్రారంభించి, గాంధీ మెడికల్ కాలేజీలో ఎండోక్రైనాలజీ విభాగం అధిపతిగా 1999లో రిటైర్ అయ్యారు. ఆ తర్వాత పలు ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో వివిధ హోదాల్లో కొనసాగి వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని 8 పరిశోధన పత్రాలను ప్రచురించారు. జాతీయ, అంతర్జాతీయ వైద్యుల సొసైటీల్లో సభ్యుడిగా ఉన్న ఆయనకు 2014లో ఎండోక్రైనాలజీ విభాగంలో లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు, 2016లో డయాబెటిక్ విభాగంలో లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డులు వరించాయి.

సుధాకర్‌రావు తండ్రి యతిరాజారావు ఉమ్మడి ఏపీలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా పని చేశారు. యతిరాజారావు మంత్రిగా కూడా పనిచేశారు. 1999 నుంచి 2003 వరకు ఎమ్మెల్యేగా ఉన్న సుధాకర్ రావు అంచనాల కమిటీ సభ్యుడిగా, ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్‌గా వ్యవహరించారు. గత ఆగస్టు 14న ఆయనను ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్‌గా నాటి సీఎం కేసీఆర్ నియమించారు.

## రాష్ట్ర బిజెపికి మరో షాక్

మొదటిపేజీ తరువాయి..

నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. చర్చలు జరిపిన అనంతరం కాంగ్రెస్‌లోకి రావడానికి ఆయన సుముఖత వ్యక్తం చేశారు. బీజేపీ నుంచి మహబూబ్ నగర్ ఎంపీ టికెట్ ఆశించిన జితేందర్ రెడ్డికి షాకిస్తూ ఆ టికెట్‌ని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు కేటాయించారు. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన జితేందర్ కాంగ్రెస్‌లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. గురువారం కుటుంబ సభ్యులతో కలిసి సీఎం నివాసానికి వెళ్లిన రేవంత్ రెడ్డిని కలిశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డిలు ఆయను సీఎం నివాసానికి తీసుకెళ్లారు. మహబూబ్ నగర్ ఎంపీ సీటును బీజేపీ హైకమండ్.. డీకే అరుణకు కేటాయించడంతో జితేందర్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయన త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణలో రాజకీయ నాయకులు ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి జంప్ అవుతున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు.. కేసీఆర్ కు షాకిస్తూ ఇతర పార్టీల్లోకి జంప్ అవుతున్నారు. మరోవైపు, బీజేపీ.. రాష్ట్రంలో మెజార్టీ ఎంపీలు గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా పలువురు బలమైన బీఆర్ఎస్ అభ్యర్థులను పార్టీలో చేర్చుకుని ఎంపీ టికెట్లను కేటాయించింది.ఈ క్రమంలో మాజీ ఎంపీ , సీనియర్ బీజేపీ నేత జితేందర్ రెడ్డికి టిక్కెట్ నిరాకరించారు. మహబూబ్ నగర్ టిక్కెట్‌ను జితేందర్ రెడ్డి ఆశించారు. అయితే ఆ స్థానాన్ని డీకే అరుణకు ఇచ్చారు. అసంతృప్తికి గురైన జితేందర్ రెడ్డితో కాంగ్రెస్ నేతలతో చర్చలు జరిపింది. ప్రస్తుతం మల్కాజిగిరి కోసం బలమైన అభ్యర్థి కోసం కాంగ్రెస్ వెదుకుతోంది. జితేందర్ రెడ్డికి అక్కడ అవకాశం కల్పిస్తామని ఆఫర్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. 2019 ఎన్నికల సందర్భంగా జితేందర్ రెడ్డికి కేసీఆర్ టిక్కెట్ నిరాకరించారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న ఆయనకు టిక్కెట్ ఇవ్వకపోవడంతో బీజేపీలో చేరారు. అప్పటికి డీకే అరుణక బీజేపీ టిక్కెట్ ఖరారు చేసింది. దీంతో ఆయన ఎన్నికల్లో పోటీ చేయకుండా డీకే అరుణ కోసం ప్రచారం చేశారు. స్వల్ప తేడాతో డీకే అరుణ పరాజయం పాలయ్యారు. అయితే ఆ తర్వాత ఎంపీ టిక్కెట్ కోసం ఇద్దరు నేతలు గట్టిగా ప్రయత్నించారు. ఒకరిని అసెంబ్లీకి పోటీ చేయించేందుకు హైకమాండ్ ప్రయత్నించింది. కానీ ఇద్దరూ పోటీ చేయలేదు. మహబూబ్ నగర్ అసెంబ్లీ స్థానం నుంచి జితేందర్ రెడ్డి కుమారుడికి చాన్సిచ్చారు. కానీ ఆయన ఘోరంగా ఓడిపోయారు. ఈ క్రమంలో ఎంపీ టిక్కెట్ కోసం కూడా జితేందర్ రెడ్డి ప్రయత్నించారు. కానీ డీకే అరుణ గత ఎన్నికల్లో స్వల్ప తేడాతోనే పరాజయం పాలు కావడంతో ఆమెకే చాన్సివ్వాలని నిర్ణయించు కున్నారు. వరుసగా రెండోసారి ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉంటే రాజకీయ భవిష్యత్ గందరగోళంలో పడుతుందన్న ఉద్దేశంతో జితేందర్ రెడ్డి పోటీకి సిద్ధమయ్యారు.

## దంచికొడుతున్న ఎండలు

మొదటిపేజీ తరువాయి..

పండ్ల రసాలు ఇంట్లోనే తయారు చేసుకోవడం ఆరోగ్యానికి మేలు అని సూచించారు.

–శీతలపానీయాల వైపు పరుగులు..

పేదోడి ఫ్రీజ్ కు గిరాకీ పెరిగింది. చల్లనీ నీళ్లు తాగి ఎండలనుంచి కొంతైనా ఉపశమనం పొందుదామని తాగునీటి కుండలను కొనుగోలు చేస్తున్నారు. దీంతోపాటు ఎండల తీవ్రతకు జనాలు సేదతీరేందుకు వివిధ మార్గాలను వెతుక్కుంటున్నారు. ముఖ్యంగా శీతల పానీయాలు తాగేందుకు జ్యూస్ సెంటర్లు, చల్లదనం కోసం పార్కులను ఆశ్రయిస్తున్నారు. వీటితోపాటు ఐస్ క్రీం పార్లర్లు, చెరుకు రసం, మజ్జిక, నిమ్మరసం దుకాణాలకు గిరాకీ బాగా పెరిగింది. దాదాపు రాష్ట్రమంతా ఇదే పరిస్థితి నెలకొనే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఎకదారిపొడవునా రహదారుల వెంట నిమ్మరసం బండ్లు, చెరుకురసం బండ్లు వెలిశాయి.

## ప్రజల మధ్యనే ఉండి సేవ చేస్తా

– ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేసి చూపిస్తా : పాలమూరు పార్లమెంటు బిజెపి అభ్యర్థి డీకే అరుణ

మహబూబ్ నగర్ మార్చి 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )

ప్రజల మధ్యనే ఉండి సేవ చేస్తా ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి, పాలమూరు పార్లమెంటు బిజెపి అభ్యర్థి డీకే అరుణ



అన్నారు. గురు వారం జిల్లా పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకం తో మహబూబ్ నగర్ ఎంపీ టికెట్ ఇచ్చిన బీజేపీ అధిష్టానానికి, ప్రధాని మోదీ, హెూమ్ మంత్రి అమితాషా, పార్టీ అధ్యక్షులు నడ్డా లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పోయిన ఎన్నికల్లో స్వల్ప మెజారిటీ తో ఓటమి పాలు అయ్యాను. ఈసారి తప్పకుండా గెలుస్తానన్న నమ్మకం ఉందన్నారు.

ఆనాడు బీ ఆర్ ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికి ప్రజల్లో నాకు ఆదరణ ఉందన్నారు.గత ఎన్నికల్లో బిఆరెస్ 7 అసెంబ్లీ స్థానాల్లో అధికారం లో ఉన్నప్పటికీ ఆనాడు 3 లక్షలకు పైగా మెజారిటీ తో రెండో స్థానం లో నిలిచానన్నారు. దేశంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు మరిసారి ప్రధాని మోదీ మీనియా మొదలైందన్నారు. ఈ ప్రాంత బిడ్డగా నన్ను నమ్మి గెలిపించండి అభివృద్ధి ఏంటో చేసి చుపిస్తానన్నారు. దేశంలో కాంగ్రెస్ వచ్చేది లేదు దీనావస్థలో ఉంది అధికారంలోకి రాగానే మాట మార్చి 17 సీట్లు గెలిస్తే హామీలు అమలు చేస్తాం, అప్పులున్నాయి కాబట్టి అమలు చేయలేకపోతున్నామని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి పద్మజా రెడ్డి, పడకుల బాలరాజు, జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవర్ధన్ రెడ్డి, పి సత్యం, క్రిష్టియ నాయక్, పార్లమెంట్ కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మిథున్ రెడ్డి, అచ్చు గట్ల అంజయ్య, జయశ్రీ, పద్మ వేణి, లక్ష్మీదేవి, లక్ష్మి, సాహితి రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్, పోతుల రాజేందర్ రెడ్డి, గోవింద్ నాయక్, నారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్

మహబూబ్ నగర్ మార్చి 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )

కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కు అండగా ఉంటుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురు వారం జరిగిన కార్యక్రమంలో హన్వాడ మండలం వేపూరు గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు హన్వాడ మండల





అధ్యక్షుడు మహేందర్, వేపూర్ గ్రామ అధ్యక్షులు యాదవ రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డిలు బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీకు భరోసా ఇస్తుంది అని, మీకు రాబోయే రోజుల్లో మంచి అవకాశాలను పార్టీ కల్పిస్తుంది అని ఆయన చెప్పారు. పార్టీ ని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి , స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎన్ పి వెంకటేష్, డిసిసి సోషల్ మీడియా ఇంచార్జి సిజె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్ బాగ్ వెంకన్న స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

మల్కాజిగిరి, మార్చి 14, (ప్రజాజ్యోతి):

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆనంద్ బాగ్ చౌరస్తా సమీపంలో గల శ్రీ లక్ష్మివేంకటేశ్వర స్వామి దేవాలయం హుండీని గురువారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి మధుబాబు సమక్షంలో



లెక్కించారు. 50 రోజులకు గాను స్వామి వారికి భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను లెక్కించగా 2,06,984/- (రెండు లక్షల ఆరు వేల తొమ్మిది వందల ఎనభై నాలుగు ) రూపాయల ఆదాయం వచ్చింది.దీంతో పాటుగా 85 గ్రాముల బంగారం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి చెప్పారు. హుండీ లెక్కింపు కార్య క్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణాచార్యు లు,అర్చకులు తులసి వెంకట రమణా చార్యు లు, క్లర్క్ సంద్రా సుధాకర్, ఆలయ మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్, రామదాస్ సంతోష్ ముదిరాజ్,మాజీ ధర్మకర్తలు,గణేష్ (కన్నా), భక్తులు మీనాక్షి, రత్నమా ల, రత్నమాణిక్యం,సూర్య కుమారి,రాధమ్మ, సుబ్బా రావు, విశ్వనాథరావ్,నాగే శ్వర రావు, శేషుకుమార్, ధనలక్ష్మి, మాధవి, మవిజ యశ్రీ, అనిత, వీణా మాధురి, సత్యవాణీ, లక్ష్మి కుమారి, అనురాధ, శారధ, ప్రసన్నలక్ష్మి, రవి కిషోర్, కె.మీనాక్షి, రామా రావ్,కెవి ప్రసాద్ తదిత రులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967